


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**రెన్యువబుల్ ఎనర్జీలో నైపుణ్యాభివృద్ధికి సుజ్లాన్‌తో భాగస్వామ్యం**
- గ్రీన్ స్కిల్లింగ్‌పై స్వనీతి ఇనిషియేటివ్‌తో ఒప్పందం
- మంత్రి లోకేష్ సమక్షంలో ఏపీఎస్ఎస్‌డీసీ ఎంఓయూలు

6,7

**ప్రధాని పర్యటనకు విశాఖ సిద్ధం: పల్లా** 10

# విశాఖకు విశ్వజిత్!

## ప్రధాని మోదీ పర్యటనకు సర్వ సన్నద్ధం




- లక్ష కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం
- విశాఖలో అమల్లోకి భద్రతా ఆంక్షలు..
- ఎస్పీజీ ఆధీనంలో సభా ప్రాంగణం
- సమీప స్థానికులకు ఆధార్ వెరిఫికేషన్ పూర్తి
- కొత్త వ్యక్తులపై పోలీసుల డేగ కన్ను
- సభా ప్రాంగణంలో ఐదువేలమంది పోలీస్ బందోబస్తు
- ‘నో ప్రయివేట్ డ్రోన్ ఫ్లై’గా సభా ప్రాంగణ ప్రాంతం
- మోదీ సహా చంద్రబాబు, పవన్‌ల రోడ్ షో
- ఏయూ ఇంజనీరింగ్ కాలేజ్‌లో భారీ బహిరంగ సభ
- 3 లక్షలమంది హాజరవుతారని అంచనా
- భారీగా ఆహార పాట్లాలు, మంచినీటి సౌకర్యం ఏర్పాటు

5



## వస్తున్నా!

నేడు, రేపు.. రెండు రోజులపాటు నేను ఆంధ్రప్రదేశ్, ఒడిశాలలో ముఖ్యమైన కార్యక్రమాల్లో పాల్గొంటానని చెప్పడానికి సంతూషిస్తున్నా. విశాఖపట్నంలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలతోపాటు.. భువనేశ్వర్‌లో జరిగే ప్రవాసి భారతీయ దివస్ వేడుకలలో పాల్గొంటాను.

## ఎదురు చూస్తున్నా!!

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాకకోసం ఏపీ రాష్ట్రం ఎదురు చూస్తోంది. రాష్ట్ర పర్యటనకు వస్తున్న ప్రధాని మోదీకి స్వాగతం పలుకుతున్నాను. రూ.2లక్షల కోట్లకుపైగా విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరిగే నేటి కార్యక్రమం రాష్ట్రాభివృద్ధిలో కీలక ముందడుగు. మీకు స్వయంగా స్వాగతం పలికేందుకు విశాఖ ప్రజలతో సహా మేమంతా ఎదురుచూస్తున్నాం.






## కుప్పానికి ‘జన నాయకుడు’!

4

- ప్రజా సమస్యల పరిష్కారానికి వినూత్న ప్రయోగం
- సొంత సెగ్మెంట్‌లో శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు
- ప్రతి సమస్య పరిష్కారానికి నిర్ణీత గడువు
- సమస్య పరిష్కరించే వరకూ ఫాలో అప్ టీం
- సీఎం స్వయంగా స్టేటస్ తెలుసుకునేలా డ్యాష్ బోర్డు

# తీర్చుకోలేనంత రుణపడిపోయా!



- ఎనిమిదిసార్లు నన్ను గెలిపించి.. మీరు గెలిచారు
- ప్రజలందరికీ న్యాయం చేయడం సీఎంగా నా బాధ్యత
- కుప్పం అభివృద్ధిపైనా ప్రత్యేక దృష్టి పెడతా..
- మరో పార్టీ సింబల్ తెలియని నియోజకవర్గం కుప్పం
- సుపరిపాలన అందించడానికే “జన నాయకుడు” పోర్టల్
- పార్టీ సేవకులకు నామినేటెడ్ పదవులతో న్యాయం చేస్తా
- కుప్పాన్ని దేశానికే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా
- వ్యవస్థలను నాశనం చేశారంటూ వైసీపీపై విసుర్లు
- 2వ రోజు కుప్పం పర్యటనలో సీఎం చంద్రబాబు హామీ

- వివరాలు 2లో..

## ఆదర్శంగా.. అగ్రగామిగా..

కుప్పం నియోజకవర్గ అభివృద్ధిపై సీఎం చంద్రబాబు



- రూ.92 కోట్లతో కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధి
- మదర్ డైరీ, శ్రీజ మహిళా మిల్క్ సంస్థ ఏర్పాటుతో 8 వేలమందికి ఉద్యోగాలు
- టాటా సంస్థ సహకారంతో మెరుగైన వైద్య సేవలు
- 40 ఏళ్లుగా అభివృద్ధి కార్యక్రమాలకు కుప్పమే ప్రయోగశాల
- కుప్పంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సీఎం

3

## ఎదురుదెబ్బలు తగిలినా పైకి లేవాలి



- అధునాతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం
- ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్లకు ప్రాధాన్యత
- అందుకే రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ ఏర్పాటు
- పాలిటెక్ ఫెస్ట్‌లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్

8

## పుస్తకాల బరువు తగ్గించి.. నాణ్యత పెంచండి!

6

- ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ లక్ష్యంగా సంస్కరణలు
- ఉన్నత విద్యలో క్యూఎస్ ర్యాంకింగ్స్ లక్ష్యంగా మార్పులు
- కేజీ నుంచి పీజీ వరకు పాఠ్యప్రణాళిక ప్రక్షాళనకు కసరత్తు
- స్కూలు, ఇంటర్మీడియట్, ఉన్నత విద్యపై మంత్రి లోకేష్ సమీక్ష



# తీర్చుకోలేనంత రుణపడిపోయా!

- ఎనిమిదిసార్లు నన్ను గెలిపించి.. మీరు గెలిచారు
- ప్రజలందరికీ న్యాయం చేయడం సీఎంగా నా బాధ్యత
- కుప్పం అభివృద్ధిపైనా ప్రత్యేక దృష్టి పెడతా..
- మరో పార్టీ సింబల్ తెలియని నియోజకవర్గం కుప్పం
- సుపరిపాలన అందించడానికే "జన నాయకుడు" పోర్టల్
- పార్టీ సేవకులకు నామినేటెడ్ పదవులతో న్యాయం చేస్తా
- కుప్పాన్ని దేశానికే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా
- వ్యవస్థలను నాశనం చేశారంటూ వైసీపీపై విసుర్లు
- 2వ రోజు కుప్పం పర్యటనలో సీఎం చంద్రబాబు హామీ




కుప్పం (చైతన్య రథం): గత ఐదేళ్లలో ధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెడుతున్నానని, ఓట్లేసి గెలిపించిన ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ప్రజలందరికీ సుపరిపాలన అందించడమే లక్ష్యంగా 'జన నాయకుడు' పోర్టల్ రూపొందించామని, మొదట కుప్పంలో అమలు చేసి.. ఆపై రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోనూ అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.... కుప్పం ప్రజల రుణం తీర్చుకోలేనిది. నన్ను ఎనిమిది సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారు. మారుమూల ప్రాంతమైన కుప్పం నియోజకవర్గంలో మరో పార్టీ జెండా ఎగరలేదు. రాబోయే ఐదేళ్లలో కుప్పాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా 'స్వర్ణ కుప్పం విజన్ – 2029'కి రూపకల్పన చేశాము. ఇప్పుడు కుప్పం ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కరించి న్యాయం చేయడం కోసం జన నాయకుడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు.

## నాపై మూడు బాధ్యతలున్నాయి..

నేను పార్టీ అధ్యక్షుడిని. కుప్పం ఎమ్మెల్యేని. రాష్ట్ర ముఖ్యమంత్రిని. నాపై మూడు రకాల బాధ్యతలున్నాయి. ఎన్నికల సమయంలో టీడీపీ కార్యకర్తలు మేమిచ్చిన హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఓట్లేయించారు. పార్టీ అధ్యక్షుడిగా ఆ హామీలు నెరవేర్చాల్సిన బాధ్యత నాపై ఉంది. అలాగే కుప్పం ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజల బాగోగులు నేను చూసుకోవాలి. స్థానికులు వారి సమస్యలపై వినతి పత్రాలు ఇచ్చేందుకు వీలుగా 'జన నాయకుడు' పోర్టల్‌ను తీసుకొచ్చాం. ఇక్కడ నా పిఏ, కడా అధికారులు ఎప్పుడు సిద్ధంగా ఉంటారు. నేను ఎమ్మెల్యేగా చేయాల్సిన బాధ్యతలను వారు నాకు ఎప్పటికప్పుడు తెలియజేస్తుంటారు. తద్వారా బాధితుల సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తాను. ఇక ప్రభుత్వ సమస్యలన్నీ పీజీఆర్ఎస్‌కు వెళతాయి. గ్రీవెన్స్, భూ సమస్యలు, సీఎంఆర్ఎఫ్ వంటివి ప్రభుత్వం చూస్తుందని చంద్రబాబు వివరించారు.

## టీడీపీ కార్యకర్తలను ఎంటర్‌ప్రెన్యూర్లుగా చేస్తా


'పార్టీని తమ భుజాలపై మోస్తున్న కార్యకర్తలను ఎంటర్‌ప్రెన్యూర్లుగా తయారు చేస్తాం. టీడీపీ సభ్యత్వాలు కోటికి చేరువగా రావడం సంతోషాన్నిస్తోంది. టీడీపీకి కార్యకర్తలే బలం. కష్ట సమయంలో పార్టీకి అండగా నిలబడిన కార్యర్తలను కుటుంబసభ్యుల్లా చూసుకుంటున్నాము. ప్రతి కార్యకర్తకు రూ.5 లక్షల ప్రమాద బీమా అందిస్తున్నాము. వారి పిల్లల చదువులు, ఉద్యోగ, ఉపాధికి ఆర్థిక చేయూత అందిస్తున్నాము. పార్టీకి సేవ చేసిన వారందరికీ న్యాయం చేస్తాము. పార్టీ కార్యకర్తలకు ఆమోదయోగ్యమైన వారికే పదవులిస్తాము' అని చంద్రబాబు స్పష్టం చేశారు .

## వ్యవస్థలను నాశనం చేశారు..

గత పాలకులు రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులకుప్పగా రాష్ట్రాన్ని మార్చేశారని, అరాచక పాలనను ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి వేధించారని, జైలు పాల్జేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరకు మీడియా ప్రతినిధులపైనా కేసులు పెట్టారు. ఒక ఆర్డర్ తెచ్చి మీడియాపై కేసులు ఎత్తివేస్తాము. భూముల దస్త్రాలన్నింటినీ తారుమారు చేసిన ఘనలు వైసీపీ నేతలు. భూములను కబ్జా చేసేశారు. రెవెన్యూ సదస్సుల్లో ఆ దస్త్రాలన్నింటినీ సరిదిద్దుతున్నాం. యువతకు ఉపాధి కల్పించేందుకు పరిశ్రమలు తీసుకొస్తున్నాము. రాష్ట్రంలో కరువును పారదోలి, నీటి భద్రత కల్పించేందుకు గోదావరి పెన్నా నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టాము. గోదావరి జలాలను రాయలసీమకు తీసుకొస్తాను. ఆపై కుప్పానికీ నీరు అందిస్తాను. అలాగే హంద్రినీవా పనులను జూన్‌కల్లా పూర్తి చేసి కృష్ణా జలాలను కుప్పానికి తీసుకొస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గ ప్రజలకు భరోసానిచ్చారు.


















చైతన్యరథం






# ఆదర్శంగా.. అగ్రగామిగా..

- కుప్పం నియోజకవర్గ అభివృద్ధిపై సీఎం చంద్రబాబు
- రూ.92 కోట్లతో కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధి
- మదర్ డైరీ, శ్రీజ మహిళా మిల్క్ సంస్థ ఏర్పాటుతో 8 వేల మందికి ఉద్యోగాలు
- టాటా సంస్థ సహకారంతో మెరుగైన వైద్య సేవలు
- 40 ఏళ్లుగా అభివృద్ధి కార్యక్రమాలకు కుప్పమే ప్రయోగశాల
- కుప్పంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సీఎం

కుప్పం (చైతన్య రథం):'నన్ను గుండెల్లో పెట్టుకుని ఇంతవాణ్ణి చేసిన కుప్పం అభివృద్ధికి కంకణబద్ధుడినై ఉన్నానని, అందుల భాగంగానే 'స్వర్ణకుప్పం విజన్-2029' డాక్యుమెంట్ రూపొందించినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. పేదరిక నిర్మూలన, పరిశ్రమలు, ఉద్యోగ కల్పన, నైపుణ్య శిక్షణ కేంద్రాలు, అందరికీ విద్యవంటి 10 అంశాలకు విజన్ డాక్యుమెంటులో ప్రాధాన్యత ఇచ్చామన్నారు. కుప్పం రెండోరోజు పర్యటనలో మదర్ డెయిరీ, కడా ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ వంటి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతోపాటు



వివిధ కంపెనీల ప్రతినిధులతో చంద్రబాబు సమావేశమయ్యారు.




## కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.92 కోట్లు

'2047నాటికి దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా కుప్పం తయారుకావాలి. మరో మూడు నెలల్లో కుప్పానికి వస్తాను. కడా ఆధ్వర్యంలో కుప్పంలో చేపట్టే అభివృద్ధి పనులను నేను స్వయంగా పర్యవేక్షిస్తా. కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.92.22 కోట్లు మంజూరు చేశా. అందులో రూ.22 కోట్ల వ్యయంతో ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెస్ నిర్మాణం పూర్తి చేస్తాం. గత ఐదేళ్లు ఈ ప్రాంగణాన్ని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చారు. రూ.20 కోట్ల వ్యయంతో కుప్పంలో డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తాం. రూ.10 కోట్ల వ్యయంతో కుప్పంలో 10 జంక్షన్లు ఏర్పాటు చేయడంతోపాటు ప్రధాన రహదారులను సుందరీకరిస్తాం. విద్యుత్ దీపాల ఏర్పాటుకు రూ.3కోట్లు మంజూరు చేశాం. రూ.19 కోట్ల వ్యయంతో పార్కులను అభివృద్ధి చేయబోతున్నాము. కుప్పం నియజకవర్గంలో గుంతల రోడ్లు కనపడకూడదు. రహదారుల అభివృద్ధి, మరమ్మతులకు రూ.34.27 కోట్లు మంజూరు చేశాం. శాంతి పురం పరిధిలో మదర్ డెయిరీకి 41.21 ఎకరాలు ఇచ్చాము. రూ.105 కోట్ల వ్యయంతో రాబోతున్న ఈ డెయిరీవల్ల 4 వేలమందికి ఉద్యోగాలు వస్తాయి. అలాగే శ్రీజ మహిళా మిల్క్ సంస్థ ఏర్పాటుతో మరో 4 వేల ఉద్యోగాలు రాబోతున్నాయి. కుప్పం పరిధిలో రూ.22 కోట్ల వ్యయంతో ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేశాం. డ్వాక్రా ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక స్వావలంబనకు బాటలు వేశాం. ఇప్పుడు కుప్పం నియోజకవర్గంలో అలీప్ సంస్థ సహకారంతో మహిళలకు పలు ఉత్పత్తుల తయారీలో శిక్షణనివ్వడం ద్వారా వారి ఆర్థిక ప్రగతికి దోహదం చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

## టాటా సహకారంతో మెరుగైన వైద్య సేవలు

కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి సమర్థవంతంగా పనిచేస్తున్న కడా అధికారులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. కుప్పాన్ని టూరిజం హబ్‌గా మారుస్తా. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. అందులో భాగంగా గన్నవరం ఎయిర్ పోర్టును కూచిపూడి నృత్యం థీమ్‌తో ఆధునీకరిస్తున్నాము. కుప్పం ప్రజలు కాలుష్యానికి దూరంగా ఆరోగ్యంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నాను. ప్రతి ఇంటిపై సోలార్ వెలుగులు రాబోతున్నాయి. కుప్పంలో కార్గో ఎయిర్ పోర్టు రాబోతోంది. ఇక్కడి ప్రజలకు అత్యాధునిక వైద్యాన్ని అందించేందుకు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి తీసుకొస్తున్నాము. టాటా సంస్థ సహకారంతో మెరుగైన వైద్య సేవలు అందిస్తాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.














చైతన్యరథం

# కుప్పానికి 'జన నాయకుడు'!

- ప్రజా సమస్యల పరిష్కారానికి వినూత్న ప్రయోగం
- సొంత సెగ్మెంట్‌లో శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు
- ప్రతి సమస్య పరిష్కారానికి నిర్ణీత గడువు
- సమస్య పరిష్కరించే వరకూ ఫాలో అప్ టీం
- సీఎం స్వయంగా స్టేటస్ తెలుసుకునేలా డ్యాష్ బోర్డు



కుప్పం (చైతన్య రథం): ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా కుప్పంలో సరికొత్త కార్యక్రమానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారు. దానిపేరే జన నాయకుడు. రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయినా తన నియోజకవర్గానికి ఎమ్మెల్యేనే అని సీఎం వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. అయితే ముఖ్యమంత్రిస్థాయిలో ఉన్న వ్యక్తి సొంత నియోజకవర్గంలో నిత్యం అందుబాటులో ఉండటం అసాధ్యం. అయినప్పటికీ ఇప్పటికే చంద్రబాబు తనకున్న వ్యవస్థను ఉపయోగించి దృష్టికి తీసుకొచ్చిన వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపడం మనం ఇప్పటి వరకూ చూశాం. అయితే ఈసారి మరో వినూత్న కార్యక్రమానికి తెరతీశారు. ప్రజలువచ్చి నేరుగా తమ సమస్యలను చెప్పుకునేందుకు ప్రజానాయకుడు పేరుతో పార్టీ కార్యాలయంలో కొత్త విధానాన్ని తీసుకొచ్చారు. సమస్యలపై ప్రజలిచ్చిన అర్జీల స్టేటస్‌ను తన డ్యాష్ బోర్డులో కూడా చూసుకునేలా ఈ వెబ్‌సైట్‌ను రూపొందించారు. ఇక వివరాల్లోకి వెళ్తే..... ఈ 'జన నాయకుడు' కోసం ప్రత్యేకంగా సిబ్బందిని కార్యాలయంలో నియమించారు. తమ సమస్యలపై అర్జీలతో పార్టీ కార్యాలయానికి వచ్చిన ప్రజలను సాదరంగా సంబంధిత సిబ్బంది రిసీవ్ చేసుకుంటుంది. సమస్యలపై వచ్చారు కదా అని కసురుకోకుండా కూర్చోబెట్టి వారికి తాగడానికి ఓ కాఫీ లేదా టీ ఇచ్చి గౌరవంగా చూస్తారు. వచ్చిన వారిని వారి సమస్యను జననాయకుడు అనే అప్లికేషన్‌లో రాస్తారు. ఇక్కడ ఐదుగురు ఎంగేజ్మెంట్ అధికారులు ఉంటారు. వీరికి ఒక్కొకరికి ఆరు విభాగాలు కేటాయించారు. ఎంగేజ్మెంట్ ఆఫీసర్లు ప్రజల సమస్యను ఓపిగ్గా విని పోర్టల్‌లో పొందుపరుస్తారు. ప్రభుత్వ ఉద్యోగులు పరిష్కరించదగిన సమస్యలైతే వాటిని పీజీఆర్ఎస్ (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సెల్ సిస్టమ్)కు పంపిస్తారు. పార్టీ తరపున చేయవలసిన పనులైతే వెంటనే పార్టీ నాయకత్వం దృష్టిసారించి చర్యలు తీసుకుంటుంది. సమస్యను ఎన్ని రోజుల్లో పరిష్కరిస్తారో కూడా రసీదు కాపీపై బాధితులకు తెలియజేస్తారు. రసీదు ఇచ్చేశాం... మా పని అయిపోయిందన్నట్టు కాకుండా దీనికి మరో ప్రత్యేక టీంకూడా ఉంటుంది. అదే ఫాలోఅప్ టీం. ఈ ఫాలోఅప్ టీం సంబంధిత అధికారులను నిత్యం సంప్రదిస్తూ సమస్యను సకాలంలో పరిష్కరమయ్యేలా చూస్తారు.

### నేరుగా ముఖ్యమంత్రి పరిశీలించేలా..

ప్రతి అర్జీ, పరిష్కారం ఎంతవరకు వచ్చిందనేది నేరుగా సీఎం చూసేలా డాష్‌బోర్డ్ కూడా ఏర్పాటు చేశారు. దీన్ని బట్టి సమస్యలు సత్వరం పరిష్కారమవుతున్నాయా... లేదా అన్న దాన్ని సీఎం ప్రత్యక్షంగా చూడొచ్చు. నేరుగా అక్కడికి రాలేని వాళ్ల సౌకర్యార్థం టోల్ ఫ్రీ నంబర్ కూడా ఏర్పాటు చేయనున్నారు.

అదేవిధంగా జన నాయకుడుకు వచ్చిన సమస్యల పరిష్కారంపై కాల్ సెంటర్ నుంచి అర్జీదారులకు ఫోన్ చేసి వారి అభిప్రాయం కూడా తీసుకుంటారు. సంతృప్తిగా ఉన్నారా... అసంతృప్తిగా ఉన్నారా... అసంతృప్తిగా ఉంటే దానికి గల కారణాలను తెలుసుకుంటారు. మీడియాలో వచ్చే ప్రజాసమస్యలను కూడా గుర్తించి సూమోటోగా జననాయకుడు పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు.

# సుపరిపాలనే లక్ష్యం

- ఆ దిశగా అధికార యంత్రాంగం పనిచేయాలి
- మీ ప్రతిభను సమస్యల పరిష్కారంపై పెట్టండి..
- టెక్నాలజీ సాయంతో సకాలంలో ప్రభుత్వ సేవ
- రెవిన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి
- భూగర్భ జలాలు పెంపునకు చర్యలు చేపట్టండి
- ఏకో టూరిజం అభివృద్ధి దిశగా చర్యలు
- అధికారులకు సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం

కుప్పం (చైతన్య రథం): ప్రజలకు సుపరిపాలనను అందించేందుకు అధికారులు అలసత్వం వీడి అంకితభావం, బాధ్యతతో పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. చిత్తూరు జిల్లా కుప్పం రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం రాత్రి గుడిపల్లి మండలం ద్రావిడ యూనివర్సిటీలోని సెమినార్ హాల్‌లో జిల్లా అధికారులతో జిల్లా ప్రగతిపై సమీక్షించి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలుపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు ప్రజలకు సంతృప్తి స్థాయిలో చేరవేసేందుకు అధికారులు బాధ్యతతో పనిచేయాలని, సుపరిపాలన అందించేందుకు అలసత్వం వీడాలని ఆదేశించారు. ప్రధానంగా రెవిన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రణాళికతో ముందుకువెళ్లి పరిష్కారం చూపాలన్నారు. గతంతో పోలిస్తే ఆర్డీఓలకు మండలాల సంఖ్య తక్కువగా ఉంటుందని, వారి పరిధిలో రెవెన్యూ సమస్యలను పరిష్కారానికి చొరవ చూపి సమర్థవంతంగా పనిచేయాలన్నారు. రాష్ట్రంలో ప్రతి రిజర్వాయర్ నందు నీటి నిల్వలు ఉన్నాయని అంటూ.. జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తే అవకాశం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. భూగర్భ జలాల పెంపునకు చెక్ డ్యామ్‌ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని డ్వామా అధికారులను ఆదేశించారు. చిత్తూరు జిల్లాలో పంట పొలాలపై ఏనుగుల దాడులను అరికట్టేందుకు అటవీశాఖ అధికారులు తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. జిల్లాలో ఏకో టూరిజం అభివృద్ధికి సంబంధిత శాఖలు సమిష్టిగా పని చేయాలన్నారు. సచివాలయాల రేషనలైజేషన్ భాగంగా జనాభా ప్రాతిపదికన చేపట్టాలని, తద్వారా సిబ్బంది కొరతను నివారించవచ్చునని ఈ దిశగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. జిల్లాలో వ్యవసాయానికి ప్రత్యామ్నాయంగా ఉద్యాన పంటలైన కూరగాయలు, పూలు, పండ్లు పెంపకాలను ప్రోత్సహించాలన్నారు. కొత్త పంటల సాగుకు రైతుల ఆసక్తిచూపే విషయంలో అందుకు ఆ ప్రాంతాల్లో ఆ పంట సాగుకు అనుకూలమైన వాతావరణం ఉన్నది లేనిదీ సరి చూసుకోవాలని ఆదేశించారు. అలాగే, ప్రజలలో ప్రివెంటివ్ హెల్త్ కేర్‌ను పెంపొందించాలనన్నారు.

గంజాయి నియంత్రణకు అటవీ, పోలీసు అధికారులు ప్రత్యేక డ్రైవ్‌ను చేపట్టి పగడ్బందీగా జాయింట్ యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. సమావేశంలో భాగంగా జిల్లాలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ, ఆర్‌డబ్ల్యూఎస్, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనుల పురోగతి, వ్యవసాయ, ఉద్యానశాఖల పురోగతి, వైద్య సేవలు సంబంధిత అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ముఖ్యమంత్రికి వివరించారు. సమీక్షా సమావేశంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, సీఎం కార్యదర్శి ప్రద్యుమ్న, ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, జిల్లా ఎస్పీ మణికంఠ ఛందోలు, జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి, కడ పిడి వికాస్ మర్మత్, డీఎఫ్ఓ భరణి, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం తదితరులు పాల్గొన్నారు..



కుప్పం ఆర్ అండ్ బి అతిథి గృహంలో.. శాంతిపురం మండలం తుమ్మిసికి చెందిన శివ, సత్య దంపతుల కుమారుడికి జితేంద్రగా నామకరణం చేసి ముద్దు చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు.



రాష్ట్ర ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం తండ్రి దివంగత పిఆర్ శ్యామన్న విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు.

చైతన్యరథం

# విశాఖకు విశ్వజిత్!

- ప్రధాని మోదీ పర్యటనకు సర్వ సన్నద్ధం
- లక్ష కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం
- విశాఖలో అమల్లోకి భద్రతా ఆంక్షలు..
- ఎస్పీజీ ఆధీనంలో సభా ప్రాంగణం
- సమీప స్థానికులకు ఆధార్ వెరిఫికేషన్ పూర్తి
- కొత్త వ్యక్తులపై పోలీసుల డేగ కన్ను
- సభా ప్రాంగణంలో ఐదువేలమంది పోలీస్ బందోబస్తు
- 'నో ప్రయివేట్ డ్రోన్ ఫ్లై'గా సభా ప్రాంగణ ప్రాంతం
- మోదీ సహా చంద్రబాబు, పవన్‌ల రోడ్ షో
- ఏయూ ఇంజనీరింగ్ కాలేజ్‌లో భారీ బహిరంగ సభ
- 3 లక్షలమంది జనం హాజరవుతారని అంచనా
- భారీగా ఆహార పొట్లాలు, మంచినీటి సౌకర్యం ఏర్పాటు



విశాఖపట్నం (చైతన్య రథం): విశ్వజీత్‌గా గౌరవ మన్ననలు అందుకుంటోన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనకు విశాఖ పట్నం సన్నద్ధమైంది. సభా ప్రాంగంగం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీయే విజయం సాధించి కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత.. తొలిసారి రాష్ట్రానికి వస్తున్న ప్రధాని మోదీ పర్యటనకు పెద్దఎత్తున ఏర్పాట్లు జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం సైతం ప్రధాని పర్యటన విజయవంతం చేయడానికి సకల ఏర్పాట్లూ చేసింది. ఐటీ మంత్రి లోకేష్ సారథ్యంలో రాష్ట్ర మంత్రులు, అధికార యంత్రాంగం.. ప్రధాని పర్యటన దిగ్విజయం చేయడానికి గత మూడు రోజులుగా శక్తివంచన లేకుండా కృషి చేశారు. ఇదిలావుంటే, బుధవారం ప్రధాని పర్యటన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం నుంచే బహిరంగ సభా ప్రాంగణాన్ని ప్రధాని భద్రతా వ్యవస్థ ఎస్పీజీ తన ఆధీనంలోకి తీసుకుంది.. ఏయూ ఇంజనీరింగ్ గ్రౌండ్‌కు 2 కిలోమీటర్ల పరిధిలో స్థానిక ప్రజలకు ఆధార్ వెరిఫికేషన్ పూర్తి చేశారు. బయటినుంచి వచ్చే వ్యక్తులపై పెద్దఎత్తున పోలీస్ నిఘా నడుస్తోంది. మంగళవారం ఉదయం నుంచి బుధవారం సాయంత్రం వరకూ సభా పరిసర ప్రాంతాల్లో 'నో ప్రయివేట్ డ్రోన్ ఫ్లై' విధించారు. సభా ప్రాంగణాన్ని ఐదువేలమంది పోలీసు బలగాలు గస్తీ కాస్తున్నాయి. 35మంది ఐపీఎస్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఇదిలావుంటే, గత రెండు రోజులుగా సొంత నియోజకవర్గం కుప్పం పర్యటనలో బిజీగావున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం ప్రధాని మోదీకంటే ముందుగానే విశాఖ చేరుకోనున్నారు. చంద్రబాబు సహా, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రధాని మోదీకి స్వాగతం పలుకుతారు. అక్కడినుంచి రోడ్ షో ఆరంభమవుతుంది. సాయంత్రం 5 గంటలకు విశాఖపట్నం ఏయూ ఎకనామిక్స్ విభాగం నుంచి ఏయూ ఇంజనీరింగ్ కళాశాల వరకూ (సభా ప్రాంగణం) సుమారు 1.5 కిలోమీటర్ల మేర.. 30 నిముషాలపాటు పెద్దఎత్తున రోడ్ షో సాగనుంది. సభా ప్రాంగణం దగ్గరే కావడంతో.. ప్రధాని నరేంద్రమోదీ ప్రజలను నేరుగా కలుసుకుంటూ రోడ్ షో నెమ్మదిగా సాగేలా ఏర్పాట్లు చేశారు. సాయంత్రం 5.30కు ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తారు.

ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ప్రధాని నరేంద్ర మోదీ తొలి సభ కావడంతో.. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఐదు లక్షల మందిని సమీకరించేందుకు ఏర్పాట్లు చేసింది. ఉత్తరాంధ్ర జిల్లాలు, ఉభయ గోదావరి ప్రాంతాల నుంచే కనీసం మూడు లక్షల మంది జనం ప్రధాని సభకు హాజరుకావొచ్చన్న అంచనాలు వినిపిస్తున్నాయి. అందుకోసం ఏడువేల వాహనాలు సైతం ఏర్పాటు చేశారు. సభకు హాజరయ్యేవారికి ఎలాంటి ఇబ్బందీ తలెత్తకుండా భారీగా ఆహార పోట్లాలు, మంచినీళ్ల సౌకర్యం కల్పించారు. ప్రధాని టూర్ దృష్ట్యా బుధవారం ఉమ్మడి విశాఖలో పలు విద్యా సంస్థలకు సెలవు ప్రకటించే అవకాశం కనిపిస్తుంది.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రూట్, రోప్ పార్టీలు, స్ట్రైకింగ్ ఫోర్స్, డామినేషన్ టీమ్స్, క్విక్ రియాక్షన్ టీమ్స్ ఏర్పాట్లు ట్రైల్ రన్స్ పూర్తి చేశాయి. ప్రధాని అధికారిక సభ కావడంతో -కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాగం మంగళవారం పూర్తిస్థాయి ఏర్పాట్లలో నిమగ్నమైతే, మరోవైపు తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు సైతం ఏర్పాట్లపై వరుస సమీక్షలతో బిజీబిజీగా కనిపించారు.

ఇక, ఏయూ గ్రౌండ్‌లో ప్రధాని మోదీ సభ ఏర్పాట్లను హోంమంత్రి వంగలపూడి అనిత, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు, పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, ఇతర మంత్రులు, పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు పర్యవేక్షించారు. పోలీస్ ఉన్నతాధికారులకు పలు సూచనలు చేశారు.

## రెండు లక్షల కోట్ల అభివృద్ధికి శ్రీకారం

ఎన్డీయే ప్రభుత్వ ఏర్పాటు అనంతరం రాష్ట్ర పర్యటనకు వస్తున్న ప్రధాని మోదీ.. రెండు లక్షల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలతూ శ్రీకారం చుట్టనున్నారు. విశాఖ కేంద్రంగా రూ.149 కోట్ల రూపాయలతో నిర్మంచనున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రధాన కార్యాలయానికి శంకుస్థాపన చేస్తారు. అలాగే పూడిమడక వద్ద రూ.70వేల కోట్లతో నెలకొల్పనున్న గ్రీన్ హైడ్రోజన్ హబ్‌కు శంకుస్థాపన చేస్తారు. రూ.10.5వేల కోట్లతో నిర్మించనున్న కృష్ణపట్నం పారిశ్రామిక పార్క్, రూ.4,917 కోట్లతో పది ప్రాజెక్టులు (రోడ్ల నిర్మాణం -విస్తరణ) పనులకు శంకుస్థాపన చేస్తారు. నక్కపల్లి దగ్గర రూ.1,438 కోట్లతో నిర్మించనున్న బల్క్ డ్రగ్ పార్క్, రూ.6028 కోట్లతో నిర్మించనున్న ఆరు రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. రూ.3,098 కోట్లతో ఏడు ప్రాజెక్టులుగా నిర్మించిన 234.28 కిలోమీటర్ల రోడ్లు, రూ.5718 కోట్లతో 323 కిలోమీటర్లమేర వేసిన మూడు రైల్వే లైన్లను ప్రారంభించి జాతికి అంకితమిస్తారు.

పాయకరావుపేట నియోజకవర్గంలో బల్క్ డ్రగ్ పార్క్ శంకుస్థాపన చేస్తుండటం పట్ల హోంమంత్రి వంగలపూడి అనిత ప్రధాని మోదీకి ప్రత్యేక ధన్యవాలు తెలిపారు. ప్రజలు ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.. 2019 నుండి 2024 వరకు పాయకరావుపేటలో ఒక్క కంపెనీ కూడా రాలేదని, ఇప్పుడు బల్స్ డ్రగ్ పార్క్, స్టీల్ ప్లాంట్ రానుండటం నియోజకవర్గం చేసుకున్న అదృష్టంగా అభివర్ణించారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగావకాశాలు రానున్నాయని, ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సకల జాగ్రత్తలు తీసుకున్నామని మంత్రి అనిత వివరించారు.

## నేనొస్తున్నా.. మోదీ ఎదురు చూస్తున్నాం.. బాబు

విశాఖ పర్యటన నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ 'ఎక్స్'లో ఆసక్తికర పోస్టు పెట్టారు. "రేపు, ఎల్లుండి రెండ్రోజులు ఆంధ్రప్రదేశ్, ఒడిశాలో ముఖ్యమైన కార్యక్రమాల్లో పాల్గొంటా. విశాఖపట్నంలో వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలతోపాటు భువనేశ్వర్ జరిగే ప్రవాసి భారతీయ దివస్ వేడుకల్లో పాల్గొంటా.

హరిత పునరుత్పాదక ఇంధనాలు, మౌలిక సదుపాయాల వంటి అనేక ప్రాజెక్టులతో పాటు మరెన్నో ఇతర కీలక ప్రాజెక్టులను ప్రారంభించేందుకు, విశాఖపట్నం ప్రజల మధ్య సమయం గడిపేందుకు ఎదురుచూస్తున్నా. నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌లో భాగంగా తొలి హబ్ అయిన ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్, అనకాపల్లి జిల్లాలో భారీ ఔషధ పరిశ్రమ, తిరుపతి జిల్లాలోని చెన్నై బెంగళూరు పారిశ్రామిక కారిడార్లో భాగమైన కృష్ణపట్నం పారిశ్రామిక ప్రాంతంల శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటా" అని మోదీ ట్వీట్ చేశారు.

ప్రధాని ట్వీట్‌పై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. 'ఏపీకి వస్తున్న ప్రధాని మోదీకి ప్రజల తరపున స్వాగతం పలుకుతున్నా. రూ.2 లక్షల కోట్లకుపైగా విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరిగే రేపటి కార్యక్రమం రాష్ట్రాభివృద్ధికి కీలక ముందడుగు. మీకు స్వయంగా స్వాగతం పలికేందుకు విశాఖ ప్రజలతో సహా మేమంతా ఎదురుచూస్తున్నాం"అని పేర్కొన్నారు.





## పుస్తకాల బరువు తగ్గించి..

# నాణ్యత పెంచండి!

- ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ లక్ష్యంగా సంస్కరణలు
- ఉన్నత విద్యలో క్యూఎస్ ర్యాంకింగ్స్ లక్ష్యంగా మార్పులు
- కేజీ నుంచి పీజీ వరకు పాఠ్యప్రణాళిక ప్రక్షాళనకు కసరత్తు
- స్కూలు, ఇంటర్మీడియట్, ఉన్నత విద్యపై మంత్రి లోకేష్ సమీక్ష



అమరావతి (చైతన్యరథం): పాఠశాల విద్య స్థాయిలో బాలలకు పుస్తకాల భారం తగ్గించి నాణ్యత పెంచేలా నూతన పాఠ్య ప్రణాళిక రూపొందించాలని అధికారులను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. 2025-26 విద్యాసంవత్సరంలో కేజీ నుంచి పీజీ వరకు పాఠ్యప్రణాళిక సమూల ప్రక్షాళనపై పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, ఉన్నత విద్య శాఖాధికారులతో మంత్రి లోకేష్ ఉండవల్లి నివాసంలో మంగళవారం 4 గంటలకుపైగా సుదీర్ఘంగా సమీక్షించారు. ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ లక్ష్యంగా సంస్కరణలు చేపట్టాలని సూచించారు. యూనివర్సిటీల్లో క్యూఎస్ వరల్డ్ ర్యాంకింగ్స్ లక్ష్యంగా క్రెడిట్ ఫ్రేమ్ వర్క్, ఇంటర్న్ షిప్‌లు ఉండాలని చెప్పారు. యూనివర్సిటీల వీసీల నియామకంలో అకడమిక్ ఎచీవ్ మెంట్స్, కరిక్యులమ్ డెవలప్‌మెంట్, ఫైనాన్షియల్ ప్లానింగ్, ఇంటర్నేషనల్ కొలాబరేషన్ స్ట్రాటజీ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి నేతృత్వంలో ఏర్పాటయ్యే అడ్వయిజరీ కౌన్సిల్ సభ్యుల ఎంపికలో విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు, స్టేక్ హోల్డర్లు, పాలసీ ఎక్స్‌పర్ట్స్, రీసెర్చి నిపుణులకు స్థానం కల్పించాలన్నారు. వీసీలు, అడ్వయిజరీ కౌన్సిల్ నియామకాలను మార్చినాటికి పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కరిక్యులమ్ రీస్ట్రక్చర్ సమయంలో సమర్థ్ ప్లాట్‌ఫాం సూచనలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. వర్సిటీల్లో హాస్టళ్ల పనితీరును మెరుగుపర్చేందుకు వెబ్ బేస్డ్ మెనూ, సజెషన్ బాక్సులను ఏర్పాటు చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఏఐ యూనివర్సిటీ, ఇన్నోవేషన్ యూనివర్సిటీ, ఐఐయుఎల్ఇఆర్ ల ఏర్పాటుపై చర్చ జరిగింది. యూనివర్సిటీల్లో ప్రస్తుతం 36శాతంగా ఉన్న గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియోను 50శాతానికి పెంచేలా చర్యలు చేపట్టాలని, చెలెనింగ్ స్కాలర్ షిప్‌ల కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల నుంచి విద్యార్థులను ఎంపికచేయాలని మంత్రి లోకేష్ ఆదేశించారు.

### అందరి సలహాలతోనే సంస్కరణలు

ఇంటర్మీడియట్‌లో అకడమిక్ రోడ్ మ్యాప్, రివైజ్డ్ సిలబస్ - టెక్స్ట్ బుక్స్, అకడమిక్ క్యాలండర్ రూపకల్పన, న్యూ సబ్జెక్ట్ కాంబినేషన్, మార్కింగ్ ప్యాట్రన్‌పై మంత్రి లోకేష్ సమీక్షించారు. ఇంటర్మీడియట్ విద్యలో గత పదేళ్లుగా ఎటువంటి సంస్కరణలు చేపట్టలేదన్నారు. మ్యాథ్స్‌లో ఒకే పేపర్, బాటనీ, జువాలజీలు కలిపి ఒకే పేపర్ ఉండేలా మార్పులు చేయడంపై చర్చ సాగింది. అదేవిధంగా సీబీఎస్ఇలో మాదిరి ఇంటర్నల్ మార్కుల విధానం అమలుపై చర్చించారు. అదేవిధంగా ప్రీఫైనల్ ఎగ్జామ్స్‌ను జనవరికల్లా పూర్తిచేసేలా క్యాలండర్ రూపొందించాలన్నారు. సంస్కరణలు తెచ్చేటప్పుడు రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటుచేసి విద్యారంగ నిపుణులు, ప్రజాప్రజాప్రతినిధులు, అధ్యాపకులు, తల్లిదండ్రుల సలహాలు, సూచనలు తప్పనిసరిగా తీసుకోవాలని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### డిజిటల్ అసెస్‌మెంట్‌పై చర్చ

స్కూలు ఎడ్యుకేషన్‌లో ఇప్పటి వరకు అమలుచేస్తున్న ఓఎంఆర్ షీట్స్ ద్వారా కాకుండా డిజిటల్ ఎసెస్‌మెంట్ విధానం అమలుకు ఉన్న అవకాశాలపై మంత్రి లోకేష్ సమీక్షించారు. దీనివల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత పెరగడమేగాక ఖర్చు కూడా తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. జిఓ నెం. 117కు ప్రత్యామ్నాయం విషయంలో ఎమ్మెల్యేలు, స్కూలు మేనేజ్‌మెంట్ కమిటీల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి లోకేష్ సూచించారు. ప్లే స్కూలు పాలసీపై కూడా సమావేశంలో చర్చసాగింది. పాఠ్యాంశాల్లో నైతిక విలువల అంశాలను ప్రవేశపెట్టడంతోపాటు సెమిస్టర్ వైజ్‌గా వేర్వేరు టెక్స్ట్ బుక్స్ కాకుండా రెండు సెమిస్టర్ల పాఠ్యాంశాలు ఉండేలా ఒకే పుస్తకాలు రూపొందించే అంశాన్ని పరిశీలించాలన్నారు. దీనివల్ల పాఠశాల విద్యార్థులకు పుస్తకాల భారం తగ్గించవచ్చని సూచించారు. ఎటువంటి విమర్శలకు తావీయకుండా పారదర్శకంగా డీఎస్సీని నిర్వహించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల విషయంలో విధివిధానాలపై సమావేశంలో చర్చించారు. ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర పాఠశాల, ఉన్నత విద్య కార్యదర్శి కోన శశిధర్, కాలేజి ఎడ్యుకేషన్ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృతికా శుక్లా, పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజు, ఉన్నత విద్యామండలి చైర్మన్ కొత్త మధుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

---

## రెన్యువబుల్ ఎనర్జీలో నైపుణ్యాభివృద్ధికి

# సుజ్లాన్‌తో భాగస్వామ్యం

- మంత్రి లోకేష్ సమక్షంలో సుజ్లాన్-ఏపీఎస్ఎస్‌డీసీ ఎంఓయూ
- అంతర్జాతీయస్థాయి అవకాశాలకు దోహదం: మంత్రి లోకేష్



అమరావతి (చైతన్యరథం): ఏపీలో దేశంలోనే అతిపెద్ద విండ్ ఎనర్జీ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి సుజ్లాన్ ఎనర్జీ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్డీసీ) నడుమ ఒప్పందం కుదిరింది. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఉండవల్లి నివాసంలో మంగళవారం ఇరుపక్షాలు ఎంఓయు చేసుకున్నారు. వచ్చే 4 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌ను విండ్ ఎనర్జీ నైపుణ్యాల కేంద్రంగా మార్చడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా సుజ్లాన్ సహకారంతో యాంత్రిక, ఎలక్ట్రికల్, బ్లేడ్ టెక్నాలజీ, సివిల్, లైసనింగ్ వంటి కీలక రంగాల్లో 12వేల మందికి శిక్షణ ఇస్తారు. యువత, మహిళలు, ఎస్‌టీఈఎం గ్రాడ్యుయేట్స్ చురుకైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం ఒప్పందం ముఖ్యోద్దేశం. క్లీన్ ఎనర్జీలో జాతీయ, అంతర్జాతీయ అవకాశాల కోసం గ్లోబల్ నైపుణ్యాలను పెంపొందించడమే ఈ ఎంఓయు ప్రధాన లక్ష్యం. విండ్ ఎనర్జీలో పేరొందిన సుజ్లాన్ సంస్థ ఇప్పటికే భారతదేశం, ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో శిక్షణార్థులకు ప్రత్యక్ష ఉపాధి అవకాశాలను కల్పిస్తోంది. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ విండ్ ఎనర్జీ రంగంలో ఏపీ యువతకు అంతర్జాతీయ స్థాయి అవకాశాలు పొందేందుకు సుజ్లాన్‌తో చేసుకున్న ఒప్పందం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సుజ్లాన్ గ్రూప్ సీఇఓ జేపీ చలసాని, సిహెచ్ ఆర్ఓ రాజేంద్ర మెహతా, టాలెంట్ మేనేజ్మెంట్ లీడ్ కమిలిని సన్యాల్, ఏపీ పాఠశాల విద్య, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యదర్శి కోన శశిధర్, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ గణేష్ కుమార్, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దినేష్ కుమార్ పాల్గొన్నారు.

### శిక్షణ కోసం ఎక్సలెన్స్ సెంటర్లు

ఒప్పందంలో భాగంగా 3 నుంచి 12 నెలల షార్ట్-టర్మ్, 12 నెలలకు పైగా లాంగ్-టర్మ్ శిక్షణ ఇస్తారు. విండ్ ఎనర్జీ రంగ అవసరాలకు అనుగుణంగా ఐటీఐ, డిప్లొమా, ఇంజినీరింగ్ కాలేజీల్లో వృత్తి కోర్సులు, ఎలెక్టివ్ ప్రోగ్రాములు నిర్వహిస్తారు. ఎంపిక చేసిన ఐటీఐ, పాలిటెక్నిక్ కాలేజీల్లో స్కిల్ ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తారు. విండ్ ఎనర్జీ టెక్నాలజీలలో అధునాతన పరిశోధన, ఆవిష్కరణ, అనుభవజ్ఞులైన వారితో శిక్షణ కోసం ఎక్సలెన్స్ సెంటర్లు (జూజుం) స్థాపిస్తారు. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో ఉపాధికి తోడ్పడే గ్లోబల్ సర్టిఫికేట్లు ప్రవేశపెడతారు. శిక్షణా కార్యక్రమాలు, పరిశోధనా ల్యాబ్‌లలో ఆధునిక టెక్నాలజీలను అమలుచేస్తారు. సుజ్లాన్ భాగస్వామ్యం ఆంధ్రప్రదేశ్‌ను విండ్ ఎనర్జీ నైపుణ్యాల కేంద్రంగా అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది, గ్లోబల్ స్థాయిలో ప్రతిభావంతులను తయారు చేసి, భారతదేశ క్లీన్ ఎనర్జీ రంగ ఆవిష్కరణలలో ఏపీని ముందు వరుసలో నిలబెడుతుంది.

సుజ్లాన్ ఎనర్జీ స్కిల్ డెవలప్‌మెంట్ ఎండ్-టు-ఎండ్ డెవలప్‌మెంటల్, ఆపరేషన్ ఫ్రేమ్‌వర్క్‌ను సమీకృతం చేసి విండ్ ఎనర్జీ సెగ్మెంట్ లో నైపుణ్యం, సామర్థ్యాలను మెరుగుపరస్తుంది. స్కిల్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయడం, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ (జూజుం) ఏర్పాటుకు ఏపీలోని ఐటీఐలు, పాలిటెక్నిక్‌ల్లో తగిన మౌలిక సదుపాయాల కల్పనకు సుజ్లాన్ సహకారాన్ని అందిస్తుంది. పరికరాలను సేకరించడం, ఇన్‌స్టాల్ చేయడం, పరిశ్రమకు సమకాలీనమైన పాఠ్యాంశాలను అభివృద్ధి చేయడం, గుర్తింపు పొందిన శిక్షకులను సమీకరించడం. శిక్షకుల కోసం సామర్థ్య-నిర్మాణాన్ని అమలు చేయడం వంటి కార్యక్రమాలను సుజ్లాన్ చేపడుతుంది. పరిశ్రమ ప్రమాణాలకు అనుగుణంగా వరల్డ్ క్లాస్ సర్టిఫికేషన్ అందజేస్తుంది. పవన విద్యుత్ రంగంలో నైపుణ్యం కలిగిన ప్రతిభావంతులకు మార్గం సుగమం చేస్తుంది.

### ఏపీఎస్ఎస్‌డీసీ కీలక సహకారం

ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ).. సుజ్లాన్ ఎనర్జీ లిమిటెడ్‌కు సహకారం అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. రాష్ట్రంలోని విండ్ పాకెట్ జిల్లాలు, చుట్టుపక్కల ఉన్న ఐటీఐలు, పాలిటెక్నిక్‌ల నుండి సరైన ఇన్‌స్టిట్యూట్‌లను గుర్తించి స్కిల్ ల్యాబ్‌ల ఏర్పాటును సులభతరం చేస్తుంది. అవసరమైన కోర్సు కంటెంట్, ఇతర సంబంధిత అనుమతులపై రాష్ట్ర, కేంద్ర అధికారుల నుండి అవసరమైన అనుమతుల కోసం సహకారం అందిస్తుంది. జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాల కోసం విద్యార్థుల సమీకరణలో సుజ్లాన్‌కు మద్దతు ఇస్తుంది. ప్రతిపాదిత సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌ల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి పర్యావరణ వ్యవస్థలను ప్రోత్సహిస్తుంది, అప్రెంటిస్‌షిప్, ఉద్యోగ అవకాశాలను అందించడానికి విద్యార్థులను స్థానిక పరిశ్రమలతో అనుసంధానిస్తుంది.

చైతన్యరథం

## గ్రీన్ ఎనర్జీ రంగంలో..

# యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం

- **గ్రీన్ స్కిల్లింగ్‌పై స్వనీతి ఇనిషియేటివ్‌తో ఒప్పందం**
- **మంత్రి లోకేష్ సమక్షంలో స్వనీతి, ఏపీఎస్ఎస్‌డీసీ ఎంఓయూ**



అమరావతి (చైతన్యరథం): గ్రీన్ ఎనర్జీ రంగంలో యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా రాష్ట్రంలో గ్రీన్ స్కిల్లింగ్ అభివృద్ధి కోసం స్వనీతి ఇనిషియేటివ్ సంస్థతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ) కీలక ఒప్పందం చేసుకుంది. ఉండవల్లి నివాసంలో రాష్ట్ర మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో మంగళవారం ఈ మేరకు ఎంఓయూ కుదిరింది. ప్రముఖ సామాజిక సంస్థ అయిన స్వనీతి ఇనిషియేటివ్ రాష్ట్రంలో పౌరసేవలను మెరుగుపర్చి, అట్టడుగువర్గాల అభివృద్ధికి అవసరమైన విధానాల రూపకల్పన చేస్తుంది. పరిశోధన, డేటా, పబ్లిక్ సర్వీస్ డెలివరీలో అనుభవం కలిగిన స్వనీతి ఇనియేటివ్ సంస్థ సమాజంలో వెనుకబాటుకు గురైన వారి జీవితాల్లో మార్పు కోసం కృషిచేస్తుంది. స్కిల్లింగ్‌కు సంబంధించి స్కిల్ డెవలప్‌మెంట్ వర్క్‌కు పూర్తిస్థాయి మద్దతు ఇస్తుంది. కీలకమైన రంగాలు, పరిశ్రమలను గుర్తించి, స్థిరమైన జాబ్ మార్కెట్‌ను ప్రోత్సహించడంపై దృష్టి సారిస్తుంది. ఈ కార్యక్రమంలో స్వనీతి ఇనిషియేటివ్ ట్రస్టీ ఉమా భట్టాచార్య, స్టేట్ కన్సల్టెంట్ శివ ప్రసాద్, అసోసియేట్ తేజ సరియం, పాఠశాల విద్య, స్కిల్ డెవెలప్‌మెంట్ కార్యదర్శి కోన శశిధర్, స్కిల్ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ గణేష్ కుమార్, స్కిల్ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దినేష్ కుమార్ పాల్గొన్నారు.

### నాలుగు నెలల్లో నైపుణ్యాభివృద్ధి వ్యూహం ముసాయిదా

గ్రీన్ స్కిల్లింగ్ కోసం ఆర్థికేతర సాంకేతిక సహకారం, సేవలను అందించేందుకు కుదిరిన ఒప్పందం ప్రకారం స్వనీతి ఇనిషియేటివ్ సంస్థ వచ్చే 4నెలల్లో పునరుత్పాదక ఇంధన రంగానికి సంబంధించి నైపుణ్యాభివృద్ధి వ్యూహం ముసాయిదాను రూపొందించి, వ్యూహం అమలుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను ఖరారు చేస్తుంది. ఇందుకోసం రెన్యువబుల్ ఎనర్జీ సెక్టార్ కోసం స్కిల్ ల్యాండ్ స్కేప్ అసెస్‌మెంట్ చేస్తుంది. కీలకమైన వాటాదారులతో (పరిశ్రమ, పరిశ్రమ సంఘాలు, క్లస్టర్ సంఘాలు, శిక్షణా సంస్థలు – ఐటీఐలు, వీటీసీ, నైపుణ్య విశ్వవిద్యాలయాలు, ఇంజనీరింగ్ కళాశాలలు మొదలైనవి) సంప్రదింపులు జరిపి నివేదిక రూపొందిస్తుంది. జర్మనీ, అమెరికా బృందాలు, సెక్టార్ నిపుణులు, విజయవంతమైన కేసులపై అవగాహనకు సమావేశాలు నిర్వహిస్తుంది. గ్రీన్ ఎనర్జీ రంగ నిపుణుల ఆలోచనలను పంచుకునేందుకు కీలకమైన భాగస్వాములతో వర్క్‌షాప్‌లు నిర్వహిస్తుంది. కీలక వాటాదారులతో భాగస్వామ్యంతో వ్యూహాన్ని ఖరారు చేస్తుంది.

### నైపుణ్యాభివృద్ధి సంస్థ చేసేది..

ఏపీఎస్ఎస్‌డీసీ సంస్థ తమ ప్రధాన కార్యాలయం నుండి పని చేసే స్వనిధి బృందానికి ప్రత్యేకంగా నైపుణ్య గణన, ఇన్ సైట్ ఇన్ఫర్మేషన్, గ్రీన్ స్కిల్లింగ్ అభివృద్ధికి సంబంధించిన ఇతర సమాచారం అందిస్తుంది. టెక్నికల్ కన్సల్టెంట్లు ఏపీఎస్ఎస్‌డీసీ తాడేపల్లి కార్యాలయంలో పని చేయడానికి అవసరమైన స్థలాన్ని అందిస్తుంది. అనంతపురం, చిత్తూరు, వైఎస్ఆర్ కడప, కర్నూలు, నెల్లూరు జిల్లాల్లోని గ్రీన్ ఎనర్జీకి సంబంధించిన ప్రభుత్వ శాఖల విశ్లేషణలు, వారితో సంప్రదింపుల కోసం సంబంధిత ప్రభుత్వ శాఖల యాక్సెస్ ఇచ్చి, సంబంధిత సమాచారాన్ని అందిస్తుంది.

### స్వనీతి ఇనిషియేటివ్ చేపట్టే కార్యక్రమాలు

1. అనంతపురం, చిత్తూరు, కడప, కర్నూలు, నెల్లూరులలో గ్రీన్ ఉద్యోగాల కల్పనకు గల అవకాశాలను అంచనా వేయడానికి బేస్‌లైన్ సర్వే నిర్వహిస్తుంది, అలాగే కాకినాడ, గోదావరి, వైజాగ్‌లలో గ్రీన్ ఎనర్జీ పరిశ్రమ, సంబంధిత నైపుణ్య అవకాశాలను కూడా అంచనా వేస్తుంది.
2. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రభుత్వ బాధ్యతలను వివరిస్తూ భవిష్యత్తు అభివృద్ధి అంచనాలను రూపొందిస్తుంది.
3. గ్రీన్ స్కిల్లింగ్ రంగంలో అభివృద్ధికి అనుగుణంగా ఏ మేరకు మానవ వనరులు అవసరమో గుర్తిస్తుంది.
4. గ్రీన్ ఎనర్జీ నైపుణ్య అవసరాలపై ప్రత్యేకంగా దృష్టి సారించి, ఏపీఎస్ఎస్‌డీసీ నుండి అవసరమైన డేటా లేదా సమాచారాన్ని సేకరించి విశ్లేషిస్తుంది.
5. ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో అమలుచేస్తున్న గ్రీన్ స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లను సమీక్షిస్తుంది, నైపుణ్యం కలిగిన మానవ వనరులకు అవసరమైన విద్యా కార్యక్రమాలను అన్వేషిస్తుంది.
6. ఐటీఐలు, పాలిటెక్నిక్‌లు, స్కిల్ హబ్‌లు, స్కిల్ స్పోక్స్ మొదలైన వాటిలో పరిశ్రమల అలైన్డ్ ట్రైనింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి చేయడానికి ప్రోగ్రామ్ రూపకల్పనలో మద్దతునిస్తుంది.
7. నైపుణ్య శిక్షణ, ఉపాధికి సంబంధించి సహకారం పొందేందుకు రాష్ట్రాన్ని జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక సంస్థలతో అనుసంధానం చేయడంలో ఏపీఎస్ఎస్‌డీసీకి మద్దతు నిస్తుంది.
8. కేంద్ర ప్రభుత్వ పథకాలను సమీక్షించి పబ్లిక్, నిరుద్యోగ యువత, నైపుణ్యం కలిగిన అభ్యర్థుల ఉపాధి కోసం పరిశ్రమతో పాటు లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్‌తో అనుసంధానానికి ప్రణాళిక తయారీలో కీలకమైన ఇన్‌పుట్‌లను అందిస్తుంది.
9. సూచికల ప్రస్తుత స్థితి, పురోగతిని సమీక్షించడానికి సమగ్ర ప్రభావ అంచనాలను రూపొందిస్తుంది.
10. స్కిల్ అసెస్‌మెంట్, మ్యాపింగ్‌లో పేరొందిన ప్రీమియర్ అకడమిక్ ఇన్‌స్టిట్యూట్‌ల భాగ స్వామ్యంతో అనుభవజ్ఞులైన సాంకేతిక కన్సల్టెంట్‌లను నియమిస్తుంది.

# రాష్ట్ర ప్రజలందరికీ వెంకటేశ్వరుని ఆశీస్సులు ఉండాలి

## - ధనుర్మాస వ్రత మహోత్సవంలో మంత్రి నారా లోకేష్





అమరావతి (చైతన్యరథం): శ్రీ వెంకటేశ్వర స్వామికి ఇష్టమైన ధనుర్మాసంలో స్వామి వారిని పూజించుకున్నా, దర్శించుకున్నా అందరికీ మంచి జరుగుతుందని రాష్ట్ర విద్య,ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. మంగళగిరి శ్రీశైలనగర్ లోని బాపూజీ విద్యాలయంలో త్రిదండి చినజీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ధనుర్మాస వ్రత మహోత్సవంలో మంగళవారం మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఇలాంటి నెలలో ధనుర్మాస వ్రతాలు చేసుకోవడం వలన అందరికీ మంచి జరుగుతుందన్నారు. ధనుర్మాసంలో దీక్షలు చేయడంవలన పుణ్యం వస్తుంది. ఇలాంటి గొప్ప కార్యక్రమానికి రావడం నా అదృష్టం.ఈ రూపంలో స్వామివారి ఆశీస్సులునాకు కూడా దక్కాయి. ఇటువంటి దైవ కార్యక్రమాలు నిర్వహించడం వల్ల యువతకు కూడా ఏ నెలలో ఎటువంటి



కార్యక్రమాలు నిర్వహించుకోవాలో అవగాహన పెరుగుతుంది, అందరూ సుఖసంతోషాలతో ఉంటాం. మంగళగిరిలో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం, కొండపైన ఉన్న పానకాల నరసింహ స్వామి, విజయకీలాద్రి క్షేత్రం, ఇటువంటి ఆలయాలను ధనుర్మాసంలో దర్శించుకోవడం చాలా మంచిది. ఇటువంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన త్రిదండి చిన్న జీయర్ స్వామికి ధన్యవాదాలు. కలియుగ దైవం అయిన వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికీ ఉండాలని కోరుకుంటున్నానని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.





చైతన్యరథం

# ఎదురుదెబ్బలు తగిలినా పైకి లేవాలి

- అధునాతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం
- ఇన్నొవేషన్, ఇంక్యుబేషన్లకు ప్రాధాన్యత
- అందుకే రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ ఏర్పాటు
- పాలిటెక్ ఫెస్ట్‌లో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్




అమరావతి (చైతన్యరథం): జీవన ప్రయాణంలో అనేక ఇబ్బందులు వస్తాయి.. ఎదురుదెబ్బలు తగలొచ్చు.. కిందపడ్డాక ఎంత త్వరగా పైకి లేస్తామనేది ముఖ్యం.. అనుకున్నది సాధించేవరకు పట్టువదలొద్దని విద్యార్థులకు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపు ఇచ్చారు. విజయవాడ లబ్బీపేట ఎస్ఎస్ కన్వెన్షన్ సెంటర్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన పాలిటెక్ ఫెస్ట్‌కు మంత్రి లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు అధునాతన ఆవిష్కరణలను ఆసక్తిగా తిలకించి వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... నేను విద్యాశాఖ మంత్రి అయినపుడు.. మన ఐటిఐ, పాలిటెక్నిక్‌లు ఒకస్థాయికి వచ్చాయి, ఇక్కడితో ఆగకూడదు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా తయారుకావాలి, మార్కెట్ లింకేజి అవసరమని హెచ్ఆర్‌డీ కార్యదర్శితో చెప్పానన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇంత అద్భుతమైన పిల్లలు, ఐడియాలు ఉన్నాయని ఈ రోజే తెలుసుకున్నాను. 2018లో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనల నుంచి పుట్టిందే ఈ పాలిటెక్ ఫెస్ట్. పిల్లలకు వారి ఐడియాలను పంచుకునే అవకాశాలు కల్పించాలి, వారు చేపడుతున్న ప్రాజెక్టులు అందరికీ చూపించాలనే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇది ఇక్కడితో ఆగకూడదు. నేను ఈరోజు చూసిన ఐడియాలు చాలా అద్భుతంగా ఉన్నాయి. ఈశ్వర్, లక్ష్మీశరణ్య తయారుచేసిన అటమిక్ సర్వీసెస్ ఫైర్ డిటెక్షన్ చూశాను. తొలుత చేయలేకపోయి బాధపడ్డారు. తర్వాతి ప్రయత్నంలో డిమానిస్ట్రేషన్ చేశారు. వారిని నేను అభినందిస్తున్నా. దాదాపు 1256 ప్రాజెక్టులు చూపించారు, 249 టాప్ ప్రాజెక్టులు స్టేట్ లెవల్‌కు తెచ్చారు. అందరినీ హృదయపూర్వకంగా అభినందిస్తున్నా. నేను కూడా స్కూలింగ్ సమయంలో కారు తయారు చేశా. మీ ప్రాజెక్టులు చూశాక నేను తయారు చేసింది చాలా చిన్నదని తేలిపోయింది. ఒక పక్క కేంద్రం సహకారం, రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో అద్భుతమైన ఐడియాలను ఆవిష్కరించారని మంత్రి లోకేష్ ప్రశంసించారు.

## ఇదొక ఈవెంట్ కాదు.... మూమెంట్

ఈ సందర్భంగా కొన్ని విజయగాథలను మీ దృష్టికి తెస్తున్నా. యాపిల్ ఫౌండర్ స్టీవ్ జాబ్స్ ఆలోచనలను అమలుచేసేందుకు బోర్డు ఒప్పుకోకపోతే కంపెనీని వదిలి వెళ్లారు. ఆ తర్వాత బోర్డు ఆహ్వానం మేరకు మళ్లీ వచ్చి ప్రపంచంలో మోస్ట్ వాల్యుబుల్ కంపెనీగా తయారు చేశారు. తనకు ఎదురైన చేదు అనుభవంతో ఆయన అధైర్య పడలేదు. 2007లో ఐఫోన్ ప్రవేశపెట్టినపుడు 600 డాలర్ల ఫోన్ ఎవరు కొంటారని అనుకున్నా. ఆ తర్వాత అది సమాజంలో ఎంత ప్రభావం చూపిందో మీకు తెలుసు. మరొక ప్రముఖ వ్యక్తిని కూడా ప్రసావిస్తున్నా. అతని పేరు శ్రీధర్ వెంబు. జోహొ కంపెనీని భారత ప్రీమియర్ ప్రోడక్ట్ డెవలప్‌మెంట్ కంపెనీగా తయారుచేశారు. గ్రామాల్లో కూడా అద్భుతమైన పిల్లలు ఉన్నారు. ప్రోడక్ట్ డెవలప్‌మెంట్ సెంటర్ తిరుపతి సమీపంలోని నా గ్రామంలో ఏర్పాటు చేస్తానని చెప్పారు. ఇప్పుడు అది మోస్ట్ సక్సెస్‌ఫుల్ ప్రోడక్ట్ కంపెనీ. ఎంతోమంది స్ఫూర్తివంతమైన పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో ఉన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని మన కోసం, సమాజం కోసం అధునాతన ఆవిష్కరణలు చేయాల్సిన బాధ్యత మనందరిపైన ఉంది. ఈ రోజు భారతదేశంలో అతిపెద్ద విండ్ మిల్ కంపెనీ అయిన సుజ్లాన్ అనే సంస్థతోతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు కోసమే కాకుండా కరిక్యులమ్‌తో పాటు ఇన్నొవేషన్ ప్రాజెక్టు ఇంక్యుబేషన్ చేసే ఆలోచనతో ఒప్పందం కుదుర్చుకున్నాం. భారతదేశంలో ఉన్న మేకిన్ ఇండియా సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుని ఇన్నొవేటివ్ ఐడియాలను ఇంక్యుబేట్ చేయడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ఫెస్ట్ ఒక ఈవెంట్ కాదు... ఇదొక మూమెంట్. ప్రధాని మోదీ మేక్ ఇండియా అని పదేపదే చెబుతున్నారు. సెల్‌ఫోన్‌లు, టీవీలు అన్ని కూడా చైనా, తైవాన్‌లో తయారుచేస్తారు. దానికి మనం ఫుల్ స్టాప్ పెట్టాలి. మనమే వాటిని తయారుచేసే స్థాయికి ఎదగాలని మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు.

## ఇంక్యుబేషన్, ఇన్నొవేషన్‌కు ప్రోత్సాహం

ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలన్నది మా విధానం. ఇందుకు అవసరమైన ఎకో సిస్టమ్ అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. వెనుకబడిన జిల్లా అనంతపురానికి కియా కంపెనీ తెచ్చాం. అక్కడ ఉన్న పాలిటెక్నిక్, ఐటిఐల్లో ఆటోమోటివ్ మొబిలిటీ ఎలా ముందుకు తీసుకెళ్లాలనే విషయమై ఆలోచిస్తున్నాం. కర్నూలును డ్రోన్స్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ఇటీవల కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. డ్రోన్స్ ఇన్నొవేషన్‌కి కావాల్సిన మెంటారింగ్‌ను అక్కడ ఏర్పాటు చేయాల్సి ఉంది. కడప, చిత్తూరుల్లో ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. టీవీలు, సెల్ ఫోన్‌లు, కెమెరా మాడ్యూల్‌లు తయారుచేసే సంస్థలు అక్కడ వచ్చాయి. ప్రకాశం జిల్లాలో బయో ఫ్యూయల్ పరిశ్రమల ఏర్పాటుకు రిలయన్స్‌తో ఒప్పందం చేసుకున్నాం. ఒక్కొక జిల్లాకు ఒక్కొక ప్రాధాన్యతతో ఎకో సిస్టమ్ ఏర్పాటుచేస్తున్నాం. అందుకు అవసరమైన ఇంక్యుబేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేస్తున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.


## అందుకే రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్

రతన్ టాటా గురించి నేను ఏం చెప్పినా తక్కువే. ఒకరోజు క్రితమే ఉండి నియోజకవర్గంలో రతన్ టాటా విగ్రహం ఆవిష్కరించా. రతన్ టాటా పేరుతో ఒక ఇన్నొవేషన్ హబ్ ఏర్పాటుచేసి, అందుకు అనుబంధంగా నోడ్‌లు ఏర్పాటుచేయాలని నిర్ణయించాం. మీలాంటి సృజనాత్మక ఐడియాలు ఉన్నవారిని ప్రోత్సహించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇస్తున్నా. సృజనాత్మకమైన ఐడియాలతో ముందుకు వచ్చేవారిని ప్రోత్సహించాలని జీఏడీకి ఆదేశాలు ఇచ్చాం. అందుకు అవసరమైన ఎకనమిక్ యాక్టివిటీ ఎలా క్రియేట్ చేయాలనే విషయాన్ని కూడా ఆలోచిస్తాం. ఈరోజు ఇక్కడ ప్రతిభ కనబర్చిన వారికి క్యాష్ అవార్డులను ప్రభుత్వం అందిస్తుంది. విద్యార్థుల వద్ద ఉన్న ఐడియాలకు కార్యరూపమిచ్చే వరకు వదిలిపెట్టొద్దని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

## అపజయం విజయానికి తొలిమెట్టు

అపజయం విజయానికి తొలిమెట్టు లాంటిది. అందుకు నేనే ఉదాహరణ. 2019లో నేను పోటీచేయాలని ఆసక్తి చూపిస్తే ఎక్కడ నుంచి పోటీచేస్తావని చంద్రబాబు అడిగారు. ఎప్పుడూ గెలవని నియోజకవర్గం మంగళగిరి అడిగాను. అక్కడ 1985 తర్వాత టీడీపీ గెలవలేదు. 2019లో తొలి ప్రయత్నంలో 5300 ఓట్ల తేడాతో ఓడిపోయా. తొలుత బాధపడినా నియోజకవర్గాన్ని వదిలిపెట్టలేదు. అయిదేళ్లు కష్టపడి పనిచేశా. ఇటీవల ఎన్నికల్లో ఏపీ చరిత్రలో టాప్ -3 మెజారిటీ 91వేల మెజారిటీతో గెలిచా. ఎన్నికలయ్యాక ముఖ్యమంత్రి.. మీరు ఏ శాఖ ఆశిస్తున్నారని అడిగితే విద్యాశాఖ కావాలని అడిగా. కష్టమైన, సమస్యాత్మక శాఖ అన్నారు. అందుకే ఆ శాఖ కావాలని అడిగా. ఆ శాఖలో సంస్కరణలు అమలుచేయడం చాలా కష్టమని చెప్పారు. అందుకే నేను ఛాలెంజ్ గా తీసుకొని పనిచేస్తున్నా. సవాళ్లను స్వీకరించినపుడే మీలోని ప్రతిభ బయటకు వస్తుంది. కష్టపడి పనిచేయడానికి ప్రత్యామ్నాయం లేదు. మీరు చేసే ప్రయాణంలో పది దెబ్బలైనా తగలొచ్చు. పట్టువదలకుండా పోరాడి అనుకున్నది సాధించాలి. అద్భుతమైన ఐడియాలను ఆవిష్కరించిన పాలిటెక్నిక్ విద్యార్థులను అభినందిస్తున్నా. అధునాతన ఆవిష్కరణలకు మద్దతు ఇస్తాం. రాష్ట్రంలో 8వేల కోట్ల విలువైన స్టార్టప్ కంపెనీ రాబోయే అయిదేళ్లలో రాష్ట్రంలో రావాలని నేను కోరుకుంటున్నా. 1995 - 2004 నడుమ చంద్రబాబు సీఎంగా పనిచేసినపుడు డేర్ టు డ్రీమ్.. స్ట్రైవ్ టు ఎచీవ్ అని చెప్పారు. ఆయన మాటలను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని విద్యార్థులకు మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, కలెక్టర్ లక్ష్మీషా, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దే రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.








చైతన్యరథం

























# ప్రధాని పర్యటనకు సర్వ సన్నద్ధం: పల్లా

విశాఖపట్నం: ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటైన తరువాత తొలిసారి రాష్ట్రానికి వస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన విజయవంతానికి ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ పిలుపునిచ్చారు. అంతా మిషన్ మోడ్‌తో పనిచేసి బుధవారంనాటి ప్రధాని పర్యటనా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటైన తరువాత తొలిసారి ఏపీలో ప్రధాని మోదీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. విశాఖపట్నం కేంద్రంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో నరేంద్ర మోదీ పాల్గొంటున్న నేపథ్యంలో కూటమి నేతలు పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ప్రధాని పర్యటన విజయవంతానికి ప్రతి ఒక్కరూ సింగిల్ అజెండాతో పని చేయాలని, గతంలో మోదీ పర్యటనలకు మించి విజయవంతం చేయడానికి కృషి చేయాలని సూచించారు. ప్రధాని పర్యటన రాష్ట్రానికి కీలకమని అంటూనే.. ఆంధ్ర రాష్ట్ర ప్రగతికి ప్రధానిగా మోదీ పూర్తి మద్దతిస్తున్నారని పల్లా అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ఇప్పుడిప్పుడే రాష్ట్రం గాడిన పడుతోందని, ఈ సమయంలో కేంద్ర సహకారంతో



రాష్ట్రం త్వరితగతిన అభివృద్ధి సాధించ గలదన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

**రోడ్ షోకు భారీ ఏర్పాట్లు**

ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో భారీ ఎత్తున నిర్వహిస్తోన్న రోడ్ షో విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా ఇప్పటికే ప్రత్యేక బారకేడ్ల ఏర్పాట్లు జరిగాయన్నారు. రోడ్ షో కోసం విభాగాలవారీ బాధ్యతలు స్వీకరించిన ప్రజాప్రతినిధులు, అధికార్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పల్లా సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ రోడ్ షో, బహిరంగ సభలకు సంబంధించి పర్యవేక్షణ బాధ్యతలను మూడు పార్టీలనుంచి ఒక్కొక్క ప్రజాప్రతినిధి చొప్పన సమన్వయ బాధ్యతలు అప్పగించారు. వీరితో సమావేశమైన పల్లా.. చివరి క్షణాల్లో వాస్తవ పరిస్థితిని సమీక్షించారు. సభకు హాజరైన ప్రజలు సురక్షితంగా ఇళ్లకు చేరేలా చేసిన పటిష్ట ఏర్పాట్లనూ సమన్వయ ప్రతినిధులు, అధికారులతో కలిసి పరిశీలించారు. బహిరంగ సభలో నియోజకవర్గాల వారీగా బ్లాక్‌లు ఏర్పాటు అంశంపైనా చర్చించారు.

బహిరంగ సభకు 3 లక్షలమంది హాజరయ్యే అవకాశం ఉందన్న అంచనాలు వినిపిస్తున్న నేపథ్యంలో.. ప్రజలను బహిరంగ సభకు తరలించే అంశంపైనా సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానమంత్రి బహిరంగ సభకు ఉత్తరాంధ్ర జిల్లాలతోపాటు ఉభయ గోదావరి, పొరుగు జిల్లాలనుంచి సుమారు 3 లక్షల మంది వరకు హాజరయ్యే అవకాశం లేకపోలేదు. ఇందుకు తగ్గట్లుగా వసతులు, భోజన సదుపాయం తదితర అంశాలపై పల్లా సహా మంత్రుల బృందం చర్చించింది. జనసమీకరణ, పార్కింగ్, పాస్‌ల పంపిణీపైనా సమావేశంలో చర్చించారు. ద్విచక్ర వాహనాలపై వచ్చేవారికీ పార్కింగ్ ఏర్పాట్లు చేసే అంశాన్ని పరిశీలించారు. ప్రధాని నరేంద్రమోదీ చారిత్రక సభకు సర్వసన్నద్ధంగా ఉన్నట్టు ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# ఎమ్మెల్సీ చంద్రశేఖరరెడ్డి పిచ్చి ప్రేలాపనలు

- **మంత్రి నారాయణపై నిరాధార ఆరోపణలు**
- **టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి మండిపాటు**



నెల్లూరు (చైతన్యరథం): మంత్రి నారాయణపై వైసీపీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి చేసిన ఆరోపణలకు టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి దిమ్మతిరిగేలా సమాధానం చెప్పారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రశేఖర్‌రెడ్డి రెడ్‌క్రాస్ చైర్మన్ పదవికి రాజీనామా చేస్తూ మంత్రి నారాయణపై నిరాధార ఆరోపణలు చేశారన్నారు. తనను రాజీనామా చేయ లంటూ మంత్రి నారాయణ తుపాకీతో బెదిరించారని చంద్రశేఖర్‌రెడ్డి ఆరోపించ డంపై వెంకట రమణారెడ్డి మండిపడ్డారు. 2019 వరకూ చంద్రశేఖర్‌రెడ్డి అసలు రెడ్‌క్రాస్ మెంబరే కాదన్నారు. 2019లో మొదటిసారి మెంబర్ అయినప్పటి నుంచి ఇప్పటివరకూ ఒక్క చుక్క బ్లడ్ కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. రెడ్ క్రాస్ చైర్మన్‌గా ఏదో ఉద్ధరించినట్లు చెబుతున్న చంద్రశేఖర్‌రెడ్డి గతం మర్చిపోయి మాట్లాడుతున్నాడన్నారు. చంద్రశేఖర్ రెడ్డికి, ఆయన నాయకుడికి మైండ్ పోయిందన్నారు. నెల్లూరులో మొదటిసారి రెడ్ క్రాస్‌ను స్థాపించింది రామచంద్ర నాయుడు, సీవీ సుబ్రహ్మణ్యం అని గుర్తు చేశారు. రెడ్‌క్రాస్‌లో ఎప్పుడూ రాజకీయా లు లేవన్నారు. చంద్రశేఖర్‌రెడ్డి రెడ్ క్రాస్ చైర్మన్ ఎలా అయ్యాడని ప్రశ్నించుకుంటే దొడ్డి దారిలో అని సమాధానం వస్తుంద న్నారు. మనోహర్‌రెడ్డి ప్యానల్ గెలిస్తే వెన్నుపోటు పొడిచి చంద్రశేఖర్‌రెడ్డి ప్రెసిడెంట్ అయ్యాడన్నారు. రెడ్ క్రాస్ ఎన్నికల్లో చంద్రశేఖర్ రెడ్డి ప్యానల్ గెలవలేదని తెలిపారు. మంత్రి నారాయణ గురించి చంద్రశేఖర్‌రెడ్డి లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడన్నారు. నెల్లూరు కోసం మంత్రి నారాయణ చేసిన మంచి కూడా ప్రజలకు చెప్పాలన్నారు. నారాయణ హాస్పిటల్ ద్వారా ప్రజలకు చేస్తున్న సేవ కూడా చెప్పాలన్నారు. చంద్రశేఖర్‌రెడ్డి రాజీనామాకు మంత్రి నారాయణకు సంబంధం ఏమిటని ప్రశ్నించారు. రెడ్ క్రాస్ ఎంప్లాయీ అడిగితే తప్పేంటని నిలదీశారు. మంత్రి నారాయణ నిజంగా బెదిరించాలనుకుంటే ఒక్క స్కూల్ కూడా నడపలేవని హెచ్చరించారు. మంత్రి నారాయణ ఎప్పుడూ మిమ్మల్ని ఇబ్బంది పెట్టలేదన్నారు. నారాయణను మీరు, మీ నాయకుడు జగన్ ఎలా ఇబ్బంది పెట్టారో అందరికీ తెలుసన్నారు. చంద్రశేఖర్ లాంటి బచ్చాగాళ్ళకు స్పాట్ పెట్టాల్సిన అవసరం తమకు లేదన్నారు. నెల్లూరు ప్రజలే చంద్రశేఖర్‌రెడ్డికి స్పాట్ పెడతారని హెచ్చరించారు.

# విశాఖ, తిరుపతిలో పర్యాటక పెట్టుబడిదారుల సదస్సులు

- **ఏర్పాట్లు చేయాలని మంత్రి కందుల దుర్గేష్ ఆదేశం**
- **పర్యాటక శాఖ ఉన్నతాధికారులతో సమావేశం**
- **ఇటీవల సమ్మిట్‌లో వచ్చిన ప్రతిపాదనలపై చర్చ**
- **సాధ్యాసాధ్యాలు పరిశీలించి పట్టాలెక్కించాలని సూచనలు**
- **8 బీచ్ ప్రాంతాల్లో క్లీనింగ్, వసతులకు చర్యలు చేపట్టాలి**
- **పర్యాటక ప్రాంతాల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశం**
- **అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులపై దిశానిర్దేశం**
- **సినిమాటోగ్రఫీ, నూతన ఫిల్మ్ పాలసీపై విస్తృత చర్చ**





అమరావతి (చైతన్యరథం): త్వరలోనే విశాఖపట్టణం, తిరుపతిలలో పర్యాటక పెట్టుబ డిదారుల సదస్సులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని పర్యాటక శాఖ అధికారులకు పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. మంగళవారం వెలగపూడి సచివాలయం రెండో బ్లాక్‌లోని తన చాంబర్‌లో పర్యాటక శాఖ ఉన్న తాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యాటక ప్రాంతాల్లో పనుల ప్రగతి, డిసెంబర్‌లో విజయవాడ వివంత హోటల్‌లో నిర్వహించిన ఇన్వెస్టర్ల సమ్మిట్‌లో వచ్చిన ప్రతిపాదనలపై సుదీర్ఘంగా చర్చించారు. పర్యాటక రంగ అభివృద్ధి విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం మెండుగా ఉందని, ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యాటక రంగంపై ప్రత్యేక శ్రద్ధ వహించారని తెలిపిన మంత్రి ఈ క్రమంలో త్వరితగతిన పనులు పూర్తి చేసి శాఖ సమర్థతను నిరూపించుకోవాలని ఆదేశించారు. త్వరలోనే పర్యాటక ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి పనుల తీరును స్వయంగా పర్యవే క్షిస్తానని, ఈ నేపథ్యంలో పనులపై మరింత దృష్టిసారించాలని సూచించారు. పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన ఒబెరాయ్, మేఫేర్, తాజ్ గ్రూప్, హయత్, మహీంద్ర, స్టెర్లింగ్ తదితర సంస్థల ప్రతిపాదనలపై చర్చించారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల ప్రతిపాదనలు పరిశీలించారు. కొత్త టూరి జం పాలసీలో భాగంగా వారికి కల్పించాల్సిన రాయితీలపై చర్చించారు. త్వరలోనే వారందరితో మరోసారి భేటీ అయి ప్రాజెక్టులను పట్టాలెక్కించేందుకు కృషిచేయాలని సూచించారు. ఈ క్రమంలో రాష్ట్రంలో 8 బీచ్‌లను తొలుత అభివృద్ధి చేయాలని భావిస్తు న్నామని అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. బీచ్‌ల్లో సుందరీకరణ, పరిశుభ్రత, తాగునీటి సరఫరా, బాత్ రూమ్‌ల ఏర్పాటు తదితర మౌలికవసతుల అంశంపై చర్చ రాగా స్వచ్ఛభారత్‌లో భాగంగా బీచ్ ప్రాంతాల్లో క్లీనింగ్ చేసే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. స్థానికంగా ఉండే పెద్ద పారిశ్రామిక సంస్థలతో చర్చించి ఈ ప్రక్రియలో భాగ స్వామ్యం కోరాలని అధికారులకు తెలిపారు. ఈ నెలాఖరు నాటికి ఆధునికీకరణ పూర్తి చేసుకుంటున్న టూరిజం హోట ళ్లను పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

తమ తమ నియోజక వర్గాల్లో పర్యాటకంగా అభివృద్ధి చేయాల్సిన ప్రాంతాల వివరాలను ఎమ్మెల్యేలు తీసు కొస్తే అధికారులు వాటిని పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలకు విశేష ప్రాచుర్యం కల్పించే విషయంలో సినిమా రం గంలోని సెలబ్రిటీల సహాయ సహకారాలను తీసుకోవాల్సిన అంశాన్ని మంత్రి ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వ పథకం సాస్కి నిధులతో చేపట్టే అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టుల అమలు తీరుపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా పర్యాటక శాఖ ఉత్సవాలపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ అధికారులు మంత్రి దుర్గేష్‌కు నూతన సంవత్సర శు భా కాంక్షలు తెలిపారు. అనంతరం హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్‌తో భేటీ అయి సినిమాటోగ్రఫీ శాఖపై విస్తృతంగా చర్చించారు. నూతన ఫిల్మ్ పాలసీ అంశంపై మాట్లాడారు. ఏపీ కేడర్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి విశ్వజిత్ ఇటీవల అదనపు డీజీపీ నుంచి డీజీపీ ర్యాంక్ పదోన్నతి పొందిన సందర్భంగా మంత్రి దుర్గేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమీక్షలో టూరిజం శాఖ సెక్రటరీ వినయ్‌చంద్, టూరిజం ఎండీ ఆమ్రపాలి, టూరిజం శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు పద్మావతి, శేషగిరి, చీఫ్ ఇంజినీర్ నర్సింహారావు, సూపరింటెండెంట్ ఇంజినీర్ ఈశ్వరయ్య, కన్సల్టెంట్ సత్యప్రభ తదితరు లు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల పేరుతో రూ.3.50 కోట్ల దోపిడీ

- జాగర్లమూడిలో ఆలయ భూమి లాక్కున్నారు
- గత ప్రభుత్వ నిర్వాకంపై ప్రజావినతుల్లో ఫిర్యాదు
- అధికారులు, వైసీపీ నేతలపై చర్యలకు వినతిపత్రం
- అర్జీలు స్వీకరించిన మంత్రి నిమ్మల, పట్టాభిరామ్



మంగళగిరి(చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వంలో నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పేరుతో తెనాలి మండలం సంగం జాగర్లమూడిలో దేవస్థానం భూములను నిబంధన లకు విరుద్ధంగా తీసుకుని దేవస్థానానికి చెందాల్సిన రూ.3.50 కోట్లు కొట్టేశారని బీజేపీ నాయకుడు వై.కామేశ్వరరావు టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ప్రజావినతు ల కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. దీని వెనుక ఉన్న దోపిడీదారులు, వారికి కొమ్ము కాస్తున్న అధికారులపై చర్యలు తీసుకుని దేవాలయ భూములను కాపాడాలని వినతి పత్రం ఇచ్చారు. మంత్రి నిమ్మల రామానాయుడు, ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అర్జీలు స్వీకరించారు.

– తమ గ్రామంలోని చెరువు ఆనకట్ట, తూములు పూర్తిగా పాడయ్యాయని, ప్రధాన కాలువ పూడిపోవడంతో చెరువులోకి రావాల్సిన నీరు రావడం లేదని ప్రకాశం జిల్లా సీఎస్‌పల్లె మండలం కమ్మవారిపల్లె గ్రామానికి చెందిన వేమూరి సుబ్బారావు సమస్యను వివరించాడు. ఇరిగేషన్ అధికారులు తమ చెరువుపై దృష్టి పెట్టి బాగు చేయాలని విజ్ఞప్తి చేశారు.

– తన భూమికి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వకుండా అధికారులు ఇబ్బంది పెడుతున్నారని పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరం మండలానికి చెందిన డి.సూర్యప్రకాశ్ ఫిర్యాదు చేశాడు. దయచేసి తన భూ సమస్యను పరిష్కరించాలని వేడుకున్నాడు.

– 92 ఏళ్ల తన తల్లికి గత ప్రభుత్వంలో కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందని పింఛన్ కట్ చేశారని, పింఛన్ తిరిగి మంజూరు చేసి ఆదుకోవాలని విజయవా పాయకాపురానికి చెందిన ఎన్.సుబ్బలక్ష్మి విజ్ఞప్తి చేశారు.

– ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో తాము సీఎల్ఆర్‌పీలుగా పనిచేస్తూ తమ ఉద్యోగాలు రెన్యువల్ కోసం ఇటీవల టీడీపీ కేంద్ర కార్యాలయంలో అర్జీ పెట్టుకోగా తమ సమస్య పరిషారం అయిందని పద్మతో పాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు. తమ అర్జీకి స్పందించి మేలు చేసిన ప్రభుత్వానికి రుణపడి ఉంటామని కృతజ్ఞత లు తెలిపారు. అలాగే వెంటనే స్పందించి తమ పనిని వేగంగా పూర్తి చేసిన అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

– నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం రామాపురం గ్రామానికి చెందిన గొడు గులూరి మాలకొండరాముడు సమస్యను వివరిస్తూ మండలంలో మెట్ట ప్రాంత ప్రజలకు సాగు, తాగునీటికి ఆధారంగా ఉన్న నక్కలగండి రిజర్వాయర్‌కు నీరు వచ్చేలా కాలువ పూడిక తీత, లైనింగ్ పనులకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

– రాష్ట్రవ్యాప్తంగా ఎన్‌ఎచ్‌ఎంలో 4వ తరగతి కాంట్రాక్టు ఉద్యోగులుగా వివిధ రకాల క్యాడర్లలో అనేక సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న తమను రెగ్యులర్ చేస్తామ ని గత ప్రభుత్వం మోసం చేసిందని కాంట్రాక్టు ఉద్యోగులు తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం తమకు సమాన పనికి సమాన వేతనం ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించి రెగ్యులర్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

– కృష్ణా జిల్లా కానూరుకు చెందిన బల్దా చెన్నకేశవరావు సమస్యను వివరిస్తూ తిరువూరు మండలం లక్ష్మీపురం గ్రామంలో తన తాత... తల్లికి రాసి ఇచ్చిన భూమిని అక్రమంగా తన పిన్ని కూతురు, తన మేనమామ కొట్టేయాలని చూస్తున్నారని ఫిర్యాదు చేశారు. దీనిపై కోర్టులో తనకు అనుకూలంగా తీర్పు ఇచ్చినా అధికారులు తనకు సహకరించడం లేదని వాపోయాడు.







## ఇరిగేషన్ శాఖలో పదోన్నతులు కల్పించండి

- మంత్రి నిమ్మలను కలిసిన ఇంజనీర్స్ సంఘం
- సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ

అమరావతి(చైతన్యరథం): ఇరిగేషన్ శాఖలో డీఈ నుంచి సీఈ స్థాయి వరకు అడహాక్ పదోన్నతులు కల్పించేందుకు ఉన్న అడ్డంకులను తొలగించేందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీర్స్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడును కోరారు. విజయవాడ క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి ఈ మేరకు విజ్ఞప్తి




చేశారు. పదోన్నతుల వల్ల వందల సంఖ్యలో ఉద్యోగులు లబ్ధిపొందుతారని, గత ఐదేళ్ల నుంచి పదోన్నతులు లేకపోవడం వల్ల ఎంతో నష్టపోయామని వివరించారు. జగన్‌రెడ్డి తుగ్లక్ పాలన ఫలితంగా అన్ని శాఖల ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారని వివరించారు. స్పందించిన మంత్రి అడహాక్ పదోన్నతులకు ఉన్న అడ్డంకులను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దీంతో సభ్యులు, ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు.

## రవాణా అభివృద్ధిపై కేంద్రమంత్రి సమీక్ష




- పాల్గొన్న రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి
- తెలంగాణ మంత్రి పొన్నంతో కలిసి రోడ్ల పరిశీలన

న్యూఢిల్లీ(చైతన్యరథం): ఏపీ రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్‌రెడ్డి మంగళవారం ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అధ్యక్ష తన జరుగుతున్న 42వ ట్రాన్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ఢిల్లీలో కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన విధి విధానాలు, రవాణా వ్యవస్థపై క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. రోడ్డు రవాణా భద్రతపై తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి కేంద్రం అనుసరిస్తున్న సాంకేతికతను అడిగి తెలుసు కున్నారు. అనంతరం రోడ్లను పరిశీలించారు. ఈ సమావేశంలో దేశంలోని అన్ని రాష్ట్రా లు, కేంద్రపాలిత ప్రాంతాల రవాణా మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## పోలీసుల అదుపులో అవినాష్‌రెడ్డి పీఏ రాఘవరెడ్డి



పులివెందుల: కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డిని పులివెందులలోని ఆయన నివాసంలో మంగళవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైకోర్టు ముందస్తు బెయిల్ తిరస్కరించడంతో పులివెందు లలోని ఆయన ఇంటికి వెళ్లిన పోలీ సులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీందర్ రెడ్డితో అసభ్యకర పోస్టులు పెట్టించా రని రాఘవరెడ్డిపై అభియోగాలు ఉన్నాయి. గత నవంబర్ 8న నమో దైన ఎస్సీ, ఎస్టీ కేసులోనూ రాఘవ రెడ్డి నిందితుడిగా ఉన్నాడు. ఈ కేసు దర్యాప్తు అధికారిగా పులివెందుల డీఎస్పీ మురళి నాయక్ వ్యవహరిస్తున్నారు.

చైతన్యరథం

# తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనానికి ఏర్పాట్లు

- జనవరి 10 నుంచి 19 వరకు వైభవంగా నిర్వహణ
- పోలీసులు, విజిలెన్స్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు
- 12 వేల వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ పాయింట్లు
- ఇతర భక్తులకు ఇబ్బంది కలగకుండా చర్యలు
- టోకెన్లు, టికెట్లు ఉన్న భక్తులు మాత్రమే క్యూలైన్‌కు..
- పదిరోజులు ఇతర దర్శనాలు, సిఫార్సు లేఖలు రద్దు
- మీడియా సమావేశంలో టీటీడీ ఈవో జె.శ్యామలరావు



తిరుమల(చైతన్యరథం): తిరుమల శ్రీవారి ఆలయంలో జనవరి 10 నుంచి 19 వరకు నిర్వహించనున్న పది రోజుల వైకుంఠద్వార దర్శనాలకు అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ ఈవో జె.శ్యామలరావు తెలిపారు. తిరుమల అన్నమయ్య భవన్‌లో మంగళవారం ఆయన వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. 10వ తేదీ నుంచి 19వ తేదీ వరకు 10 రోజుల పాటు శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వారాలు తెరిచి ఉంటాయని వివరించారు. జనవరి 10న ఉదయం 4.30 గంటలకు ప్రోటోకాల్ దర్శనాలు ప్రారంభమవుతాయి. 8 గంటలకు సర్వదర్శనాలు ప్రారంభమవుతాయని తెలిపారు. జనవరి 10న వైకుంఠ ఏకాదశి నాడు ఉదయం 9 నుంచి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామి స్వర్ణరథంపై ఆలయ నాలుగుమాడ వీధులలో భక్తులకు దర్శనమిస్తారని తెలి పారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి 4 గంటల వరకు మలయప్ప స్వామి వాహన మండపంలో భక్తులకు దర్శనమిస్తారని చెప్పారు. 11న వైకుంఠ ద్వాదశి సంద ర్భంగా ఉదయం 5.30 నుంచి 6.30 గంటల వరకు చక్రస్నానం నిర్వహించనున్నట్లు తెలిపారు.

**రేపటి నుంచి సర్వదర్శన టోకెన్ల జారీ**

తిరుపతిలోని 8 కేంద్రాల్లో ఏర్పాటు చేసిన 90 కౌంటర్లు, తిరుమలలో ఏర్పాటు చేసిన ఒక కేంద్రంలోని 4 కౌంటర్లలో ఎస్ఎస్‌డీ టోకెన్లు జారీ చేస్తారు. జనవరి 9న ఉదయం 5 గంటలకు 10, 11, 12 తేదీలకు సంబంధించి 1.20 లక్షల టోకెన్లను భక్తు లకు కేటాయించారు. 13 నుంచి 19వ తేదీ వరకు ఏరోజుకారోజు టోకెన్లు జారీ జారీ చేస్తారు. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ పదిరోజులకు 4.32 లక్షల ఎస్ఎస్‌డీ టోకె న్లు జారీ చేస్తారు. తిరుపతిలోని ఇందిరా మైదానం, రామచంద్ర పుష్కరిణి, శ్రీనివాసం కాంప్లెక్స్, విష్ణు నివాసం కాంప్లెక్స్, భూదేవి కాంప్లెక్స్, బైరాగిపట్టెడలోని రామా నాయు డు ఉన్నత పాఠశాల, ఎంఆర్ పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జీవకోనలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తిరుమల వాసులకు బాలాజీ నగర్ కమ్యూనిటీ హాలులో ఎస్ఎస్‌డీ టోకెన్లు జారీ చేస్తారు. ఇప్పటికే పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి 1.40 లక్షల ఎస్ఈడీ టికెట్లను, 19500 శ్రీవాణి టికెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేసినట్లు తెలిపారు.

**ఇతర దర్శనాలు, మెట్ల మార్గం టోకెన్లు, సిఫార్సు లేఖలు రద్దు**

ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్, వృద్ధులు, చంటిపిల్లలు, దివ్యాం గులు, ఎన్ఆర్ఐ, ఇతర దర్శనాలు పది రోజుల పాటు రద్దు చేస్తున్నట్లు వివరించారు. తిరుమలలో వసతి గదులు తక్కువగా ఉన్న కారణంగా దర్శన టోకెన్లు కలిగిన భక్తులను మాత్రమే క్యూలైన్లలోకి అనుమతిస్తారు. భక్తులు క్యూ లైన్లలో వేచి ఉండే సమయాన్ని నివారించేందుకు తమకు కేటాయించిన తేదీ, సమయానికే దర్శ నానికి రావాలని ఈవో విజ్ఞప్తి చేశారు. దాదాపు 7 లక్షల మందికి పైగా వైకుంఠ ద్వార దర్శనాలు చేసుకు నేందుకు ఏర్పాట్లు చేశారు. జనవరి 9న అదేరోజు శ్రీవారి దర్శనానికి సంబంధించి తిరుపతిలో ఇచ్చే ఎస్ఎస్‌డీ టోకెన్లు జారీ నిలిపివేస్తున్నట్లు ఈవో చెప్పా రు. శ్రీవారి మెట్ల మార్గంలోని టోకెన్ జారీ కౌంటర్లు జనవరి 19 వరకు మూసి ఉం టాయని, ఎక్కువమంది సామాన్య భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు ఈ పదిరో జులు సిఫార్సు లేఖలు స్వీకరించబడవని వెల్లడించారు.

**10 రోజుల పాటు వసతిగదుల ఆన్‌లైన్ బుకింగ్ రద్దు**

పదిరోజుల పాటు తిరుమలలో వసతిగదుల ఆన్‌లైన్ బుకింగ్ రద్దు చేశారు. సామాన్య భక్తులకు సీఆర్వోలో వసతి గదుల కేటాయింపు జరుగుతుంది. 8వ తేదీ బుధవారం నుంచి 11వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు తిరుమలలోని ఎంబీసీ, ఏఆర్‌పీ, టీబీసీ, కాటేజ్ డోనార్ స్కీమ్ అలాట్‌మెంట్ కౌంటర్లు మూసివేసి ఉంచు తారు. తిరుమలలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా దాదాపు 12 వేల వాహనా లకు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు. ఎంబీసీ, ఔటర్ రింగ్ రోడ్, రామ్ భగీచా ఏరియా, పరకామణి భవనం, అర్చక నిలయం సమీపంలో పార్కింగ్ స్థలాలు ఏర్పా టు చేశారు. టికెట్లపై ఎంట్రీ పాయింట్, అలైటింగ్ పాయింట్, పార్కింగ్ పాయింట్, పికప్ పాయింట్ వివరాలు ముద్రించి ఉంటాయి. ఆ వివరాల మేరకు తమకు కేటా యించిన సమయానికే వాహనాల్లో రావాలని భక్తులకు ఈవో విజ్ఞప్తి చేశారు.

**పోలీసులు, విజిలెన్స్ సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు**

తిరుపతిలో సర్వ దర్శన టోకెన్ల జారీ కేంద్రాల్లో, తిరుమలలో భక్తులకు ఇబ్బంది లేకుండా దాదాపు 3 వేల మంది పోలీసులు, 1550 మంది టీటీడీ విజిలెన్స్ సిబ్బంది తో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. తిరుమలలో 2770 సీసీ కెమెరాలు, తిరుమల తిరుపతి ఎస్ఎస్‌డీ కౌంటర్లలో అదనంగా 50 కెమెరాలతో భద్రతను పర్యవేక్షించ నున్నట్లు చెప్పారు. భక్తులకు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు నిరంతరాయంగా తాగునీరు, అన్న ప్రసాదాలు పంపిణీకి ఏర్పాట్లు చేశారు. అన్న ప్రసాద కేంద్రాలు, ఫుడ్ కౌంటర్ల ద్వారా అన్న ప్రసాదాలు పంపిణీ చేస్తారు. సాంబా రన్నం, పాలు, టీ, స్నాక్స్, తాగునీటి పంపిణీకి ఏర్పాట్లు చేశారు.

**విద్యుద్దీపాలు, పుష్పాలంకరణ ఇతర ఏర్పాట్లు**

విద్యుత్, పుష్పాలంకరణపై ప్రత్యేక దృష్టి సారించారు. మైసూర్ దసరా ఉత్స వాల్లో విద్యుత్ అలంకరణ చేపట్టే నిపుణులతో ఈ ఏడాది ప్రత్యేక విద్యుత్ అలం కరణ, పౌరాణిక పాత్రలతో పుష్పాలంకరణ చేయనున్నట్లు ఈవో చెప్పారు. క్యూలైన్ల నిర్వహణకు దాదాపు 3 వేల మంది యువ శ్రీవారి సేవకులు, ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవల వినియోగించుకోనున్నారు. ఈ పదిరోజులకు 2082 మందికి అదనంగా 150 మంది పారిశుద్ధ్య సిబ్బంది ఏర్పాటు చేశారు. ముఖ్యమైన ప్రాంతాల్లో ఎప్పటి కప్పుడు చెత్త తొలగింపు, తిరుమల రోడ్లు పరిశు భ్రంగా ఉండేలా చర్యలు తీసుకున్నా రు. ద్వార దర్శనానికి సంబంధించి టీటీడీ సమాచార కేంద్రాలు, ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్, ఎస్వీబీసీ నాలుగు చానళ్లు, ఎస్వీబీసీ రేడియో, ఆల్ ఇండియా రేడియో, టీటీడీ వెబ్‌సైట్స్, టీటీడీ సోషల్ మీడియా, టీటీడీ బ్రాడ్ కాస్టింగ్ విభాగం ద్వారా విస్తృత ప్రచారం చేయనున్నారు. భక్తులకు సమాచారం తెలిపేందుకు వీలుగా విరివిగా సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యార్థం తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించిన ఎస్ఎస్‌డీ టోకెన్లు జారీ చేసే కౌంటర్ల వద్ద గూగుల్ లొకేషన్ మ్యాప్స్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, తిరుపతి ఎస్పీ సుబ్బరా యుడు, సీవీఎస్‌వో శ్రీధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఈ నెలలో రూ.500 కోట్లు చెల్లిస్తాం

## - నెట్‌వర్క్ ఆసుపత్రులకు ప్రభుత్వం హామీ

అమరావతి (చైతన్యరథం): డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా నెట్‌వర్క్ హాస్పటళ్లకు బకాయిల కింద ఈ నెలలోనే వీలయినంత త్వరగా రూ.500 కోట్లు విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలియజేశారు. మంగళవారం సచివాలయంలో బకాయిల విషయమై ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు, నెట్‌వర్క్ హాస్పిటల్ అసోసియేషన్ ప్రతినిధుల మధ్య 2 గంటలపాటు ఫలవంతమైన సమావేశం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఇరువర్గాల ఇబ్బందుల గురించి సానుకూల వాతావరణంలో చర్చ జరిగిందన్నారు. ప్రజలకు నగదు రహిత ఆరోగ్య సంరక్షణ సేవలను అందించేందుకు ఇరు పక్షాలూ కట్టుబడి ఉన్న విషయం ఈ సమావేశం ద్వారా స్పష్టమయిందన్నారు. నెట్‌వర్క్ ఆసుపత్రులకు ఈ నెలలోనే వీలయినంత త్వరగా రూ.500 కోట్లు విడుదల చేస్తామని ఆశా (ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్) ప్రతినిధి బృందానికి ఈ



సమావేశంలో ఆరోగ్యశాఖ స్పెషల్ సీఎస్ కృష్ణబాబు హామీ ఇచ్చారన్నారు. నెట్‌వర్క్ ఆసుపత్రులకు ఒకే విడత ఇంత పెద్దమొత్తంలో నిధులు విడుదల చేయటం ఇదే తొలిసారి అవుతుందన్నారు. గత ప్రభుత్వం నెట్‌వర్క్ ఆసుపత్రులకు రూ.2,221.60 కోట్లకు పైగా బకాయిలను చెల్లించకుండా వదిలేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రస్తుత ఆర్థిక సమయంలో నెట్‌వర్క్ ఆసుపత్రులకు రూ.1,548 కోట్లు విడుదలయ్యాయి. అందరికీ ఆరోగ్యం అందించడమే సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వ ప్రాధాన్యత. ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ, నెట్‌వర్క్ ఆసుపత్రులకు పేరుకుపోయిన బకాయిలను క్లియర్ చేయడానికి వీలయిన అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. రాష్ట్రంలో అందరికీ రూ.25 లక్షల ఆరోగ్య బీమా కల్పించడం కోసం హైబ్రిడ్ విధానానికి మారే అంశంపైనా ఈ సమావేశంలో చర్చించారు. ఈ విషయమై నెట్ వర్క్ ఆసుపత్రుల ప్రతినిధులు కూడా కొన్ని సూచనలు చేశారు. వాటిని కూడా ప్రభుత్వం పరిశీలిస్తుంది. ఆరోగ్య రంగంలో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించేలా ఆసుపత్రులకు పరిశ్రమ హోదా కల్పించాలని ఈ సందర్భంగా నెట్‌వర్క్ ఆసుపత్రుల ప్రతినిధులు ఒక ప్రతిపాదన ప్రభుత్వం ముందు ఉంచారు. ఈ సమావేశం ఫలవంతంగా జరిగిందని మంత్రి సత్యకుమార్ సంతోషం వ్యక్తం చేశారు.

## మాజీ ఎంపీ నందిగం సురేష్ బెయిల్ పిటిషన్ కొట్టేసిన సుప్రీంకోర్టు



ఢిల్లీ: వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేష్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురయింది. మహిళ హత్య కేసులో నందిగం బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. వైసీపీ హయాంలో తుళ్లూరు మండలం వెలగపూడికి చెందిన దళిత మహిళ మరియమ్మ హత్య కేసులో నందిగం సురేష్ అరెస్టయి ప్రస్తుతం జైలులో ఉన్నాడు. ఈ కేసులో బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేయటంతో సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. సుప్రీంకోర్టులో మంగళవారం జరిగిన విచారణలో రాష్ట్ర ప్రభుత్వం తరపున సిద్ధార్థ లూథ్రా, నందగం సురేష్ తరపున కపిల్ సిబల్ వాదనలు వినిపించారు.

# ప్రధాని విశాఖ సభను విజయవంతం చేద్దాం : ప్రత్తిపాటి

## •సభాస్థలిని పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేసిన మాజీమంత్రి



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖలో జరగనున్న ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభ, రోడ్ షో నిర్వహణా ఏర్పాట్లను మంగళవారం మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కూటమి నాయకులతో కలిసి పరిశీలించారు. ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో బుధవారం సాయంత్రం ప్రధాని బహిరంగసభ జరగనుంది. సభానిర్వహణ, రోడ్ షోలో భాగంగా మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావుకి ప్రభుత్వం జీ.వీ.ఎం.సీ పరిధిలోని కొన్ని వార్డులతో పాటు, పెందుర్తి నియోజకవర్గ భాధ్యతలు అప్పగించిన నేపథ్యంలో ఆయన సభాస్థలిలో జరుగుతున్న ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. భారీ స్థాయిలో ప్రజలు తరలిరానున్న నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా, ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతుల కల్పనపై ఆయన కూటమినేతలతో చర్చించారు. ఈ సందర్భంగా పరవాడ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పుల్లారావు మాట్లాడుతూ... మంత్రి లోకేశ్ ఇప్పటికే సభా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి, విలువైన సూచనలు చేశారన్నారు. గతంలో తన ఆధ్వర్యంలో చిలకలూరిపేటలో జరిగిన ప్రధాని మోదీ సభ భారీస్థాయిలో విజయవంతమైందని, దాన్ని మించి విశాఖ సభ విజయవంతమయ్యేలా, లోకేశ్ ఆదేశాల ప్రకారం అందరం సమన్వయంతో కలిసి పనిచేద్దామన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభ, రోడ్ షో చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతం కావాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ల ఆకాంక్ష అని మాజీ మంత్రి చెప్పారు. ప్రధానంగా ఉత్తరాంధ్ర ప్రాంత కూటమి నాయకులు ప్రధాని పర్యటనను దిగ్విజయం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. గత ప్రభుత్వ అవినీతి, ఆర్థిక విధ్వంసంతో దెబ్బతిన్న రాష్ట్రాన్ని, అస్తవ్యస్తమైన పాలనను గాడిన పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం, సమర్థత, ముందుచూపు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, వాటికి ప్రధాని మోదీ ఉదారత, కేంద్ర సహకారం తోడైతే మన రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తుందని మాజీ మంత్రి తెలిపారు. ఇప్పటికే ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, సామాజిక పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, రోడ్ల నిర్మాణం - మరమ్మతులు సహా పలు కీలక నిర్ణయాలతో ముఖ్యమంత్రి ప్రజల్లో ప్రభుత్వ ప్రతిష్టను పెంచారని పుల్లారావు అభిప్రాయపడ్డారు. అప్పుల సుడిగుండంలో చిక్కుకున్న రాష్ట్రానికి మోదీ పర్యటన కొత్త ఊపిరి పోస్తుందనే నమ్మకంతో రాష్ట్ర ప్రజలు ఉన్నారని, ఈ నేపథ్యంలో మనందరం పట్టుదలతో ప్రధాని కార్యక్రమాలను విజయవంతం చేయాలని పుల్లారావు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారి జరుగుతున్న ప్రధాని పర్యటన కాబట్టి, కూటమి ప్రభుత్వం బలంగా ఉందనే సంకేతాలు దేశమంతా తెలిసేలా కార్యక్రమం జరగనుందన్నారు.

# ప్రధాని మోడీ విశాఖ పర్యటనను జయప్రదం చేయండి




విశాఖపట్నం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్య ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ కృషి ఫలితంగా అనకాపల్లి జిల్లాలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు శంకుస్థాపనకు విచ్చేస్తున్న నరేంద్ర మోడీ బహిరంగ సభకు విజయవంతం చేయవలసిన బాధ్యత కూటమి శ్రేణులపై ఉందని మాజీ శాసనమండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు వ్యాఖ్యానించారు. మంగళవారం విశాఖ పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అనకాపల్లి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ కృషి ఫలితంగా అచ్యుతాపురం సేజ్‌లో ఈఎస్ఐ హాస్పిటల్ మూడు కేంద్రీయ విద్యాలయాలు మంజూరుకి కేంద్రంతో పోరాడి సాధించారని నాగ జగదీష్ అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో నక్కపల్లి మండలం రాజయ్యపేట వద్ద 2685 ఎకరాలలో ఆర్సిలర్ జపాన్ సంస్థ నిప్పన్ సహకారంతో ఉక్కు కర్మాగారం 1,65,000 లక్షల కోట్ల రూపాయలతో ఉక్కు కర్మాగారం రాబోతుందని దీని మూలంగా 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు పరోక్షంగా ఉపాధి అవకాశాలు వస్తాయని, ముఖ్యంగా పూడిమడక వద్ద 1,85,000 ఎన్టిపిసి సహకారంతో గ్రీన్ హైడ్రోజన్ హబ్ ప్రభుత్వ రంగంలో రాబోతుందని, విభజన చట్టంలో విశాఖ రైల్వే జోన్ ఇచ్చిన హామీ ప్రకారం 54 ఎకరాల భూముల రైల్వే జోన్‌కి జనవరి 8వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సమక్షంలో శంకుస్థాపన కార్యక్రమం చేయబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అనకాపల్లి పార్లమెంట్ నుండి 300 బస్సులలో కూటమి పార్టీ శ్రేణులు తరలి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని, సభను విజయవంతం చేయవలసిందిగా నాగ జగదీష్ పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కుప్పిలి జగన్ వేదుల సూర్యప్రభ, బోడి వెంకటరావు వేగి వెంకటరావు పాల్గొన్నారు.

# పాలనా అనుభవంతో అభివృద్ధి దిశగా రాష్ట్రం : ఎమ్మెల్యే విజయ్ చంద్ర

విశాఖ (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గొప్ప విజన్ ఉన్న నాయకులని తన అనుభవాన్ని రంగరించి రాష్ట్రని అభివృద్ధి దిశాగా తీసుకు వెళుతున్నారని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. విశాఖలో బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా విశాఖ చేరుకున్న ఆయన పలువురు నాయకులతో కలిసి ఏర్పాట్లలలో పాలుపంచుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం ఖజానా పూర్తిగా ఖాళీ అయిందిని అప్పుల ఊబిలో రాష్ట్రం కూ రుకు పోయిందిని ఆరోపించారు అటువంటి తరుణంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన అనుభవాన్ని రంగరించి ఒకవైపు సంక్షేమం మరో ఒకవైపు అభివృద్ధి రెండు కళ్ళుగా పాలను సాగిస్తున్నారని అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి అవసరం మేరకు అత్యధికంగా నిధులు వచ్చేలా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అందుకు కేంద్ర ప్రభుత్వం తన పూర్తి సహకారం అందిస్తుందిని అన్నారు అనేక పరిశ్రమలు రాష్ట్రానికి వస్తున్నాయని ఇదంతా ఆయన అనుభవం మేదా తనంతో సాధ్యమవుతుందిన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహాసభను విజయవంతం చేసేందుకు తన వంతు కృషి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంద్రు మురళీ, అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు.



# ప్రధాని మోడీ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలి



విజయనగరం (చైతన్యరథం): పాచిపెంట, మెంటాడ మండలాల్లో కొత్తగా నిర్మించిన రోడ్లను మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సాలూరు నియోజకవర్గంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలు నిర్వహించి 100 రోజుల్లో 100 సీసీ రోడ్లను ప్రారంభించామని చెప్పారు. ఎన్నికల్లో విజయం అందించిన ప్రజలకు నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి అంకితం ఇస్తానని ఆమె ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్ని చూసి ఓర్వలేని వైకాపా నాయకులు ఉద్దేశపూర్వకంగానే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మంత్రి ఆరోపించారు.

# ప్రధాని మోడీ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలి

## • పిలుపునిచ్చిన ఎమ్మెల్యేలు కోళ్లలలిత, సొంగా రోషన్



శృంగవరపుకోట (చైతన్యరథం): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రోడ్ షో, సభ విజయవంతానికి గ్రామ, మండల స్థాయి నుంచి పెద్ద ఎత్తున జనసమీకరణ చేపట్టాలని నియోజకవర్గ పరిశీలికులు మరియు చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఆదేశించారు. మంగళవారం ఎల్.కోట మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో స్థానిక శాసనసభ్యురాలు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారితో కలిసి ప్రధాని సభ విజయవంతానికి చేపట్టాల్సిన చర్యలపై విస్తృత కసరత్తు చేపట్టారు. ఇందులో భాగంగా గ్రామ లెవెల్లో క్యాడర్‌ను సమాయత్తం చేసుకొని పెద్ద ఎత్తున జనాన్ని ప్రధాని సభకు తరలించాలని పరిశీలకులు సొంగరోషన్ కుమార్‌తో కలిసి నిర్ణయించారు. ఇందు కోసం ఎస్.కోట నియోజకవర్గంలోని ఐదు మండలాలకి83 బస్సులు కేటాయించడం జరిగిందని తెలిపారు. 10,000 వేల మందికి పైగా జనసమీకరణ చేసేందుకు వీలుగా ఇప్పటి నుంచే కూటమి పార్టీల నేతలు కార్యకర్తలు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. అలాగే కార్యకర్తలు, నాయకులందరు ద్విచక్ర వాహకనాలు, కార్లలో తరలి వచ్చి ప్రధాని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ, రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పలరాం ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు జీ.ఎస్ నాయుడు, ఎల్.కోట మండల పార్టీ అధ్యక్షులు చొక్కాకుల మల్లునాయుడు, మాజీ జీడ్పిటీసీ కరెడ్ల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ల సాయంతో గంజాయి నిర్మూలన



విశాఖపట్నం (చైతన్యరథం): తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ గంజాయి దొరికినా దాని మూలాలు విశాఖ జిల్లాతో ముడిపడి ఉంటున్నాయి. దీంతో అక్కడ మూడో నేత్రం తెరుచుకుంది. డ్రోన్ల సాయంతో గంజాయి నిర్మూలన కోసం పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రానికి పట్టిన మత్తుని వదిలించేందుకు ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈగల్ టీమ్.. అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీలో ఆపరేషన్ చేపట్టింది. డ్రోన్ల సహాయంతో పెదబయలు మండలం పాతపాడులో గంజాయి సాగు గుర్తించారు అధికారులు. ఫారెస్ట్ రెవెన్యూ సిబ్బందితో కలిసి ఎనిమిది ఎకరాల్లో సాగు అవుతున్న గంజాయి తోటను ధ్వంసం చేశారు. గంజాయిని ఎక్కడ సాగు చేసినా అత్యాధునిక టెక్నాలజీ సాయంతో గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు అధికారులు. గిరిజనులు గంజాయి జోలికి వెళ్లొద్దని ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపిస్తుందన్నారు. ఐజి రవికృష్ణ, ఎస్పీ నగేష్ బాబు ఆధ్వర్యంలో ఈ ఆపరేషన్ నిర్వహించారు. మొత్తంగా గంజాయి సాగు, వాడకంపై ముమ్మందు వణుకుపుట్టించేలా యాక్షన్ ఉంటుందంటున్నారు పోలీసులు. గంజాయి చూస్తేనే గజగజ వణికే పరిస్థిలొస్తాయని హెచ్చరిస్తున్నారు.

## ఇక ప్రజలకు... వ్యాపారులకు ఎలాంటి భయం లేదు

**●రాజమహేంద్రవరం ప్రజలకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ భరోసా**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): మెయిన్ రోడ్డులోని నల్ల మందు వద్ద ప్రజలు, వ్యాపారులు ఎలాంటి భయం లేకుండా రాకపోకలు, వ్యాపారాలు సాగించవచ్చని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఏళ్ల తరబడి నల్ల మందు సందు (రోజ్ మిల్క్ సమీపంలో) వద్ద రోడ్డుకు సగభాగం వరకూ హై పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉండేవి. వాటి వల్ల కలుగుతున్న ఇబ్బందులను స్థానిక వ్యాపారులు ఛాంబర్ ద్వారా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వారి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఏపీఈపీడీసీఎల్ అధికారులతో మాట్లాడి కిందకు ఉన్న ఆ ట్రాన్స్‌ఫార్మర్లను ఎవరికీ ఇబ్బంది లేకుండా సుమారు 10 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేయించారు. వాటిని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూప్రజా క్షేమాన్ని కోరుకునే తాము సాధించిన ఘనతల్లో ఇదొకటన్నారు. ఏళ్ల తరబడి ఈ సమస్య ఉన్నా... తాము అధికారంలోకి వచ్చిన తరువాత పరిష్కరించడం జరిగిందన్నారు. ఇక స్థానిక వ్యాపారులు హాయిగా తమ వ్యాపారులు చేసుకోవచ్చని, ఎలాంటి భయం లేకుండా ప్రజలు ఆ మార్గంలో రాకపోకలు సాగించవచ్చన్నారు. ట్రాఫిక్‌నకు కూడా ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి ఛాంబర్ పాలకవర్గం సభ్యులు, వ్యాపారులు, ఏపీఈపీడీసీఎల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అచంట రైతుకు రాష్ట్రపతి ఆహ్వానం

ఆచంట (చైతన్యరథం): ఆచంటకు చెందిన ఆదర్శ రైతు నెక్కంటి సుబ్బారావు రైతుకు మంగళవారం రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ నుంచి ఆహ్వానం అందింది. సుబ్బారావు 60 ఏళ్లగా వ్యవసాయం చేస్తూ జాతీయ, అంతర్జాతీయ అవార్డులు అందుకున్నారు. ఈ నెల 26న దిల్లీ లో నిర్వహించే రిపబ్లిక్ వేడుకల్లో పాల్గొని, రాష్ట్రపతి ఇచ్చే విందు స్వీకరించ వలసినదిగా పోస్టల్ శాఖ ద్వారా ఆహ్వానం పంపించారు. ఈ మేరకు పాలకొల్లు పోస్టల్ ఏఎస్పీ ఏవీ నరసింహారావు స్వయంగా ఆచంట వచ్చి, తమ సిబ్బందితో ఆహ్వాన పత్రిక అందించారు.



# యువకుడి ప్రాణం తీసిన పరుగు



భవిష్యత్తుపై కోటి ఆశలతో, కలల కొలువు సాధించాలన్న తపనతో తీసిన పరుగు గమ్యం చేరకముందే అర్ధాంతరంగా ఆగిపోయింది. రాష్ట్రంలో కానిస్టేబుల్ పోస్టుల ఎంపిక కోసం నిర్వహించిన దేహదారుఢ్య పరీక్షకు హాజరైన ఓ యువకుడు 1600 మీటర్ల పరుగులో మృత్యువాత పడ్డాడు. మరికొన్ని క్షణాల్లో పరుగు ముగుస్తుందనగా.. ట్రాక్‌పైనే కుప్పకూలిపోయాడు. ఏపీఎస్ఎల్‌పీఆర్బీ ఆధ్వర్యంలో సోమవారం కృష్ణా జిల్లా మచిలీపట్నం పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన దేహదారుఢ్య పరీక్షలో ఈ విషాద సంఘటన చోటు చేసుకుంది. ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు మండలం జీలగొండి గ్రామానికి చెందిన దరావతు చంద్రశేఖరరావు (21) డిగ్రీ, డీఈడీ పూర్తి చేశాడు. తండ్రి దేవ చనిపోవడంతో తల్లి మణి రెక్కలు ముక్కలు చేసుకుని కొడుకును పెంచి పెద్దవాడిని చేసింది. కుమార్తెకు కూడా వివాహం జరిపించింది. కొడుకు ప్రయోజకుడై ఆదుకుంటాడని తల్లి మణి ఆశపడింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కానిస్టేబుల్ నియామకాల్లో జిల్లా నుంచి 7,098 మంది మహిళా, పురుష అభ్యర్థులు దేహదారుఢ్య పరీక్షకు ఎంపికయ్యారు. నిబంధనల మేరకు సుమారు 600 మంది చొప్పన అభ్యర్థులను అనుమతిస్తున్నారు. సోమవారం నుంచి ఈ పరీక్షలు ప్రారంభమవగా చంద్రశేఖరరావు గురువారం హాజరయ్యారు. ఉదయం 1600 మీటర్ల రన్నింగ్‌లో పాల్గొన్న చంద్రశేఖరరావు.. చివరిదైన నాలుగో రౌండ్ ముగించేందుకు కొద్ది దూరంలో ఉండగా రన్నింగ్ ట్రాక్‌పై ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. వెంటనే మైదానంలో ఉన్న వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స అందించి, సమీపంలోని సర్వజనాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మధ్యాహ్నం మృతి చెందాడు. కార్డియాక్ అరెస్ట్‌తో చంద్రశేఖరరావు మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు.

# మాజీ ఎంపీ భరత్ స్వార్ధానికి కార్మికులు బలి



రాజమహేంద్రవరం(చైతన్యరథం): అధికారంలో ఉండగా మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ తన స్వార్ధానికి పేపర్ మిల్లు కార్మికులను బలి చేశారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు అన్నారు. తిలక్ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో ఈ మేరకు వారు మీడియా సమావేశంలో మాట్లాడారు. కాశి నవీన్ కుమార్ మాట్లాడుతూ గత ఐదేళ్లు వైకాపా వారు పేపరు మిల్లు అగ్రిమెంట్ చేయలేదన్నారు. కేవలం మార్గాని భరత్ రామ్‌తన స్వార్ధం కోసం అగ్రిమెంట్ జరగకుండా మేనేజ్‌మెంట్‌తో లాలూచీ అయ్యిపోయాడని ఆరోపించారు. యాజమాన్యం ఇచ్చే సూట్ కేసులకు అలవాటు పడి కార్మికుల శ్రేయస్సును నిర్లక్ష్యం చేశాడన్నారు. అధికారంలో ఉండగా అప్పుడు తప్పులు చేశారు కాబట్టే ఇప్పుడు పేపరు మిల్లు దగ్గరకు వచ్చి మోహం చూపించుకోలేకపోతున్నాడని ఎద్దేవా చేశారు. కార్మికులకు అన్యాయం చేశాడు కాబట్టే ఇటీవల జరిగిన ఎన్నికల్లో భరత్ రామ్‌ను కార్మికులు ఓడిరచారని అన్నారు. ఈ రోజున తమ శాసన సభ్యుడు ఆదిరెడ్డి శ్రీనివాస్, మిగిలిన శాసన సభ్యులు, ఎంపీ పురంధేశ్వరి అధ్యక్షతన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దగ్గరకు వెల్లి... పేపరు మిల్లు కార్మికుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్ళారని, దీంతో హై పవర్ కమిటీ వేశారని తెలిపారు. అతి దగ్గరలోనే అగ్రిమెంట్లు అవుతాయని వెల్లడిరచారు. తమ కూటమి నాయకులు కార్మికులతో మాట్లాడి వారు చేస్తున్న సమ్మెను విరమింపచేశారని, కూటమి నాయకులు చేసిన చర్చలతో పేపరు మిల్లు యాజమాన్యం కూడా లాక్ అవుట్‌ను వెనక్కి తీసుకుందన్నారు. ఎన్టీయే కూటమి నాయకులు ఈ వ్యవహారంలో ముందుండి నడిపించి కార్మికుల సమస్యకు పరిష్కారం చూపించారన్నారు. రెడ్డి మణేశ్వరరావు మాట్లాడుతూ భరత్ రామ్ పేపరు మిల్లు వద్ద కార్మికులు ఆందోళన చేస్తుంటే నువ్వు ఎందుకు రాలేదని భరత్ రామ్‌ను ప్రశ్నించారు. అధికారంలో ఉండగా నిత్యం పేపరు మిల్లు వద్ద సమావేశాలు పెట్టి మీకు అది చేస్తాం... ఇది చేస్తాం అంటూ తెగ వాగ్ధానాలు చేసి బాధల్లో ఉన్న కార్మికుల వద్దకు రాకుండా ఇప్పుడు ఎందుకు మోహం చాటేస్తున్నావ్ భరత్ రామ్ అంటూ ప్రశ్నించారు. అతను చేసిన అవినీతి అంతా ఇంతా కాదని చాలా స్కామ్‌లు చేశారని ఆరోపించారు. టీడీపీ అధికారంలో ఉండగానే టిఎన్‌టియూసీ ద్వారా పేపరు మిల్లు కార్మికులకు మంచి అగ్రిమెంట్ చేయించామని గుర్తు చేశారు. క్రమేనా ప్రవీణ్ చౌదరి అనే వ్యక్తి తన స్వార్ధానికి టిఎన్‌టియూసీని నిర్వీర్యం చేసేశాడని, యూనియన్ల మధ్య కూడా చిచ్చుపెట్టాడని ఆరోపించారు. రాబోయే రోజుల్లో టిఎన్‌టియూసీని బలపరుస్తామని, కూటమిని ముందుకు తీసుకువెళతామన్నారు. అతి దగ్గరలో మంచి అగ్రిమెంట్ చేయించి, కార్మిక సంఘాల ఎన్నికలు కూడా త్వరలోనే నిర్వహిస్తామన్నారు. మంచి కార్యాచరణతో ముందుకు వెళతామన్నారు. ఇక నుంచి ప్రతి రోజూ కూడా పేపరు మిల్లులో ఏం జరుగుతుందో నగర అధ్యక్షుడిగా తాను పర్యవేక్షించనున్నట్టు తెలిపారు. ఏవీపీ జయకృష్ణ ఇచ్చిన సూట్ కేసులకు కక్కుర్తిపడే భరత్ రామ్ నోరు మెదపడం లేదని, తమ పార్టీ వారికి సూట్ కేసులు తీసుకునే సంస్కృతి లేదని, తప్పు చేస్తే ఎవర్నీ వదులుపెట్టమని హెచ్చరించారు. మీడియా సమావేశంలో టీడీపీ నాయకులు మళ్ల వెంకటరాజు, దినేష్, కవులూరి వెంకటరావు, మదీనా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు సంతోషంగా జీవించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం



గుడివాడ (చైతన్యరథం): సమస్యల తోరణాలతో రాష్ట్రాన్ని అందుకున్న కూటమి ప్రభుత్వం.. ప్రజల మంచి కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం మొక్కవోని ధైర్యంతో పని చేస్తుందని, మంచి నాయకత్వానికి పట్టభద్రులందరూ మద్దతుగా నిలవాలని కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టబద్రుల కూటమి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజ్ఞప్తి చేశారు. గుడివాడ పట్టణం రాజేంద్రనగర్లోని జి.వి.పూర్ణ చంద్రరావు కమ్యూనిటీ హాల్లో గుడివాడ నియోజకవర్గ పట్టభద్రుల ఆత్మీయ సమావేశాన్ని మంగళవారం సాయంత్రం నిర్వహించారు. సమావేశంలో మాజీ మంత్రి, కూటమి పార్టీలు బలపరచిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఏపీ వేర్‌హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కూటమి పార్టీల ఉమ్మడి గ్రాడ్యుయేట్ అభ్యర్థి ఆలపాటి రాజా మాట్లాడుతూ... గత ప్రభుత్వం సమస్యల తోరణాన్ని కూటమి ప్రభుత్వానికి అందించిందన్నారు. కురుక్షేత్రాన్ని తలపించేలా జరిగిన ఎన్నికల్లో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో మోడీ ఆశీస్సులతో కథనరంగంలోకి దిగిన కూటమి పార్టీలకు ప్రజలు అపూర్వ విజయం అందించారన్నారు. గాడి తప్పి, నిర్వీర్యమైన ఆంధ్రప్రదేశ్ కు పూర్వ వైభవం తేవడం కోసం, ప్రజలు ఇచ్చిన తీర్పుకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని వమ్ము చేయకుండా, నిరంతరం కూటమి నాయకత్వం కష్టపడుతుందన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలతో ఏమీ లేకపోయినా మ్యానిఫెస్టో అమలు.. సమ్మిళిత అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి నాయకత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. మొక్కవోని ధైర్యంతో ప్రజల కోసం నిరంతరం పని చేస్తున్న నాయకత్వం రాష్ట్రంలో ఉందని... ప్రజలు సంతోషంగా జీవించాలి....రాష్ట్రం అభివృద్ధి చెందాలనుకునే కూటమి నాయకత్వానికి పట్టభద్రులందరూ బాధ్యతతో ఆలోచించి మద్దతు తెలపాలని ఆలపాటి రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ మంచి ప్రభుత్వానికి మద్దతుగా పట్టభద్రులు విజయాన్ని ఇవాలని విజ్ఞప్తి చేశారు. గుడివాడలో ఏవిధంగా రికార్డు మెజార్టీతో విజయం సాదించామో... ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్ అంతకుమించిన రికార్డు మెజార్టీ ఓట్లు గుడివాడ నుంచి వచ్చేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ ఆత్మీయ సమావేశంలో కూటమి నేతలు పాల్గొన్నారు.

# బొబ్బిలి వేణుగోపాలస్వామి ఆలయంలో టీడీపీ నేతల పూజలు



విజయనగరం (చైతన్యరథం): బొబ్బిలి వేణుగోపాల స్వామి ఆలయంలో మంగళవారం ఆలయ అనువంశిక ధర్మకర్త, మాజీమంత్రి సుజయ్ కృష్ణ రంగారావు, ఎమ్మెల్యే బేబీ నాయనా ఆధ్వర్యంలో పుష్ప యాగం నిర్వహించారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హాజరై వేణుగోపాల స్వామికి పూజలు నిర్వహించారు. రెండు రోజులు పాటు జరిగిన వేణుగోపాల్ స్వామి పూలంగి సేవ, పుష్పయాగంలో బెంగళూరు ఊటీ, చెన్నై, మైసూర్, కడియం ప్రాంతాల నుంచి తీసుకొచ్చిన సుమారు వివిధ రకాల 11 టన్నుల పువ్వులను ఉపయోగించారు. రాష్ట్రం సుభిక్షింగా ఉండాలనే తాము ఈ పూజలు చేపట్టినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

# వరద నివారణకు పటిష్ట చర్యలు : గద్దె రామమోహన్

- కృష్ణానదికి వరదలు వచ్చినా కృష్ణలంక వాసుల ఇళ్లల్లోకి చుక్క నీరు రానివ్వం
- రిటైనింగ్ వాల్ పక్కన 5 పంపింగ్ స్టేషన్ల నిర్మాణం చేస్తాం
- 17,18 డివిజన్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



విజయవాడ (చైతన్యరథం): కృష్ణానదికి ఎంత పెద్ద స్థాయిలో వరదలు వచ్చినా కృష్ణలంక పరిసర ప్రాంతాల్లో నివాసం ఉండే వారి ఇళ్లల్లోకి చుక్క వరద నీరు కూడా రానివ్వకుండా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. మంగళవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 17,18 డివిజన్లలోని రాణిగారి తోట దగ్గర సిద్ధం కృష్ణారెడ్డి కమ్యూనిటీ హాల్ మరియు తారకరామ నగర్ కరకట్ట వద్ద రూ.22.00 లక్షలతో కిచెన్ షెడ్డు, ఫ్లోరింగ్, మెట్లు, రైయిలింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ... కృష్ణలంకలో నిర్మాణం చేసిన రిటైనింగ్ వాల్ పరిపూర్ణం కావాలంటే రిటైనింగ్ వాల్ పక్కనే 70 అడుగుల విస్తీర్ణంలో రోడ్డు, 5 పంపింగ్ స్టేషన్లను నిర్మాణం చేయాలన్నారు. ఈ ఈవిషయాన్ని గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకువెళ్లానని, రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి అయిన తర్వాత ప్రభుత్వం మారడంతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పంపింగ్ స్టేషన్ల నిర్మాణం ప్రణాళికలను అమలు చేయలేదన్నారు. గత ఏడాది వరదలు వచ్చి కృష్ణలంక పరిసర ప్రాంతాల్లో ఇళ్లల్లోకి నీరు రావడంతో పంపింగ్ స్టేషన్లో నిర్మాణ అవసరాన్ని గుర్తు చేసినట్లు అయిందన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి అవ్వడంతో పంపింగ్ స్టేషన్ నిర్మాణం పనులను తమ ప్రభుత్వం ఇప్పుడు చేపట్టిందన్నారు. యనమలకుదురు కొండ దగ్గర నుంచి కృష్ణలంక మెట్లబజార్ వరకు మొత్తం ఐదు పంపింగ్ స్టేషన్లను నిర్మాణం చేయాలని అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారని చెప్పారు. అందులో ముందుగా భూపేష్ గుప్తా నగర్, రామలింగేశ్వర నగర్ దగ్గర ముందుగా పంపింగ్ స్టేషన్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తారని, ఆ తర్వాత మిగిలిన మూడు ప్రాంతాల్లో పంపింగ్ స్టేషన్ల నిర్మాణం చేస్తారని తెలిపారు. వరదలు వచ్చిన సమయంలో కేవలం ఐదు నిమిషాల వ్యవధిలోనే ఈ పంపింగ్ స్టేషన్లోని విద్యుత్ మోటార్లు వరద నీటిని తోడేస్తాయని చెప్పారు. ఈ పంపింగ్ స్టేషన్ల దగ్గర జనరేటర్ కూడా ఏర్పాటు చేస్తారని, వరదలు వచ్చిన సమయంలో చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ సరఫరా నిలిచిపోయినప్పుడు కూడా ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలని పూర్తిస్థాయిలో పంపిణీ స్టేషన్లను నిర్మాణం చేస్తున్నామని వెల్లడించారు. సాధ్యమైనంత త్వరగా వీటి నిర్మాణ పనులను పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకువస్తామన్నారు. వైసీపీ అనుసరించిన విధానాల వల్లే కృష్ణలంక ప్రాంతానికి వరదల సమయంలో ఇళ్లల్లోకి వరద నీరు వచ్చాయన్నారు. కృష్ణలంక ప్రాంతంలో వరదలు వచ్చిన సమయంలో చుక్క నీరు కూడా ఇంటిలోకి రాకుండా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రిటైనింగ్ వాల్ నిర్మాణం చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదేనని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ వెల్లడించారు. ఈ కార్యక్రమములో పార్టీ నాయకులు పోలిపల్లి ముని, గోగుల రమేష్, మొకర ఆదిబాబు, పగడాల వెంకటేశ్వర రెడ్డి, కొప్పోలు శ్రీనివాస్, మొకర వెంకట రమణ, వేముల వెంకటేష్, రాయవరపు అశోక్, పల్లా సాగర్, కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# బతికుండగానే రికార్డుల్లో చనిపోయినట్లుగా నమోదు

- చీఫ్ విప్ జీవీ ఆంజనేయులును కలిసి న్యాయం చేయాలని కోరిన బాధితురాలు



వినుకొండ (చైతన్యరథం): పల్నాడు జిల్లా వినుకొండలో దారుణం వెలుగు చూసింది. నిక్షేపంగా బతికి ఉన్న మహిళను చనిపోయినట్లుగా చూపించడం, బీమా డబ్బులు చెల్లించడం, అనంతరం పింఛను నిలిపివేయడం ముక్కున వేలేసుకునేలా చేసింది. తాను జీవించే ఉన్న నెలలుగా పింఛను రాక, అవస్థలు భరించలేక బాధిత మహిళ ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులను ఆశ్రయించడంతో వైసీపీ ప్రభుత్వంలో జరిగిన విషయం బయటకు వచ్చింది. వివరాల్లోకి వెళితే వినుకొండ పట్టణం, సీతయ్య నగర్, వల్లపు శేషమ్మ 15 ఏళ్లుగా వితంతు పింఛను తీసుకుంటున్నారు. పింఛను డబ్బే ఆధారంగా జీవనం సాగిస్తున్నారు. కానీ 2023 అక్టోబర్ నుంచి ఆమెకు కష్టాలు మొదలయ్యాయి. అదే నెలలో బతికున్న శేషమ్మను చనిపోయినట్లుగా రికార్డుల్లో నమోదైంది. ప్రమాద బీమా పేరిట నామినీ ఖాతాలో డబ్బులు కూడా జమ చేశారు. తర్వాతి నెల నుంచి ఆమె పింఛను ఆగిపోయింది. అప్పట్నుంచి బాధిత మహిళ కన్నీటి పర్యంతం అవుతూ ఎంతమందితో కష్టం చెప్పుకున్నా పట్టించుకున్నవారు లేకపోయారు. చివరకు ఇటీవలే బాధిత మహిళ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయుల్ని ఆశ్రయించడంతో వినుకొండ మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఆమె చనిపోయినట్లుగా నమోదు కావడం, ప్రమాద బీమా జమ అన్నింటిపై విచారణ జరిపించాలని ఆదేశించారు. శేషమ్మకు న్యాయం చేయాలని, పింఛను పునరుద్ధరించాలని సూచించారు.

# సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా సంక్రాంతి సంబరాలు

గుంటూరు (చైతన్యరథం): తెలుగువారికి పెద్ద పండుగైన సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా పండుగను నిర్వహిస్తామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గుంటూరు ఎన్టీఆర్ స్టేడియంలో జరగబోయే సంక్రాంతి సంబరాల బ్రోచర్‌ను కమిషనర్ పులి శ్రీనివాసులతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... సంక్రాంతి పండుగ ప్రతి తెలుగువారికి అత్యంత ముఖ్యమైనదని, ఈ పండుగకు దేశ, విదేశాల నుంచి తెలుగువారు తమ స్వగ్రామానికి వస్తుంటారని, పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేసుకొని, ప్రజలకు సౌకర్యాలు కల్పించనున్నామని తెలిపారు. ఇందులో మున్సిపల్ కార్యాలయం నుండి ఒక అధికారి ఈ కమిటీలో ఉంటారని, దీంతో నిర్వహణకు అయ్యే ఖర్చు, ఇతర నిర్వహణ వ్యవహారాలు ప్రజలకు పారదర్శకంగా తెలిసేందుకు వీలుంటుందన్నారు. మీడియా మిత్రులు సైతం ఈ కార్యక్రమాల్లో భాగస్వాములు చేసేలా క్రీడా పోటీలను నిర్వహించబోతున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శారీరక దృఢత్వం కోసం యువత ఆటలు ఆడాలి

- క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



జగ్గయ్యపేట (చైతన్యరథం): నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంటును ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మంగళవారం ప్రారంభించారు. జగ్గయ్యపేట పట్టణంలో ఆర్టీసీ డిపో గ్రౌండ్ నందు నూకల రవి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంటును కమిటీ సభ్యులు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య రిబ్బన్ కటింగ్ చేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం టాస్ వేసి మొదటి మ్యాచ్‌ను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకుని కాసేపు సరదాగా క్రికెట్ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువకులు శారీరక దృఢత్వం కోసం ఆటలు ఆడాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర పారా బ్యాట్మెంటన్ సీఎం కప్ టోర్నమెంట్లో సుమారు 70 మంది పాల్గొనగా పట్టణానికి చెందిన నందిగామ జీవన్ ప్రథమ స్థానం గోల్డ్ మెడలను కైవసం చేసుకున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య జీవన్‌ను శాలువతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మైనేని రాధాకృష్ణ, కళ్యాణం కృష్ణారావు, కన్నెబోయిన రామలక్ష్మి, గింజుపల్లి వెంకటరావు, పేరం సైదేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్‌లు అందజేసిన బొండా ఉమా



విజయవాడ (చైతన్యరథం): సీఎంఆర్ఎఫ్ పేదల పాలిట వరం లాంటిందని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. మంగళవారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వచ్చిన చెక్‌లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ... అత్యవసర పరిస్థితుల్లో ఉండి వైద్యం చేయించుకోలేని వారికి చేయూతనిస్తూ వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో సతమవుతమవుతున్న అభాగ్యుల జీవితాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి వెలుగులు నింపుతుందని, అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద ప్రజలకు మేలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి మన చంద్రన్న అడిగిన వెంటనే అపన్న హస్తం అందేలా చర్యలు తీసుకుంటున్నారని, ఆర్థిక స్తోమత లేని అనేక మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. లబ్ధిదారులందరూ కూటమి ప్రభుత్వం చేసిన సహాయాన్ని గుర్తించాలని, కష్టాలలో మనకి తోడుగా ఉన్న వారిని మర్చిపోకూడదని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతోమందికి సహాయం అందుతుందన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తుందన్నారు. అడిగి వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నిధులు మంజూరు చేసిన సీఎం చంద్రబాబుకు బొండా ఉమా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

**సీఎం సహాయ నిధి చెక్‌లు అందుకున్న లబ్ధిదారుల వివరాలు :**

57వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరి పేటకు చెందిన గొడవర్తి శ్రీనివాస్‌రావు రూ.5,00,000, 59వ డివిజన్ న్యూ అజిత్ సింగ్‌నగర్‌కు చెందిన పరస ఈశ్వర్‌బాబు రూ.95,800, నాగలక్ష్మికి రూ.1,02,551 చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎరుబోతు రమణారావు, పరుచూరి ప్రసాద్, ఘంటా కృష్ణమోహన్, బంగారునాయుడు, మరక శ్రీనివాస్, జాన్ వలి, మచ్చ ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.

# నందిగామలో 120 కేజీల గంజాయి స్వాధీనం

నందిగామ: ఎన్టీఆర్ జిల్లా నందిగామ శివారులో కారులో అక్రమంగా తరలిస్తున్న 120 కేజీల గంజాయిని నందిగామ పోలీసులు పట్టుకున్నారు. పోలీసులకు వచ్చినా విశ్వసనీయ సమాచారం మేరకు కీసర టోల్ ప్లాజా వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. టోల్ ప్లాజా వద్ద కారు ఆపకుండా వేగంగా నందిగామ వైపు వచ్చింది. నందిగామ శివారులో పొలాల వైపు రోడ్లోకి కార్ తీసుకెల్లి అక్కడ పెట్టి నిందితులు పరారయ్యారు. పోలీసులు మధ్యాహ్నం నుంచి డ్రోన్ సహాయంతో కారు కోసం ప్రయత్నాలు చేశారు. డ్రోన్ విజువల్స్ తో గంజాయి ఉన్న కారును పట్టుకున్నారు. కారులో 60 సంవత్సరాలులో ఉన్న 120 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. నందిగామ ఏసీపీ తిలక్, సీఐ లచ్చునాయుడు, తహసీల్దార్ సురేశ్ పాల్గొన్నారు.

జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం

## ప్రశాంతంగా శ్రీవారి దర్శనం

- వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలపై పకడ్బందీ ఏర్పాట్లు
- భక్తులకు మెరుగైన సౌకర్యాలు
- టీటీడీ పాలకమండలి సభ్యురాలు, కేంద్ర మాజీమంత్రి పనబాక లక్ష్మి వెల్లడి




తిరుమల, (చైతన్యరథం): తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలతో పాటు భక్తులకు సంతృప్తికరమైన దర్శనం కల్పించడమే తమ లక్ష్యమని టీటీడీ పాలక మండలి సభ్యురాలు, కేంద్ర మాజీమంత్రి పనబాక లక్ష్మి పేర్కొన్నారు. తిరుమల పవిత్రతను కాపాడుతూ భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో విశేషంగా కృషి చేస్తున్నామన్నారు. వైకుంఠ ఏకాదశి నేపథ్యంలో తిరుమల శ్రీవారి ఆలయంలో మంగళవారం ఉదయం కోయిల్ అళ్వార్ తిరుమంజనం కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ వేదపండితులు, ఛైర్మన్ బీఆర్ నాయుడు, అధికారులతో కలిసి పనబాక లక్ష్మి పాల్గొన్నారు. అనంతరం క్యూ లైన్లు, పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించారు. శ్రీవారి దర్శనం కోసం క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులతో స్వయంగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. క్యూలైన్లో భక్తులకు స్వయంగా పాలు, ఫలహారాలు అందించారు. శ్రీవారి సేవకు వచ్చిన మహిళలతో ముచ్చటించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు. టీటీడీ ఏర్పాట్లపై పలువురు భక్తులు సంతృప్తి వ్యక్తం చేయడం హర్షణీయమన్నారు. లడ్డూ, అన్నప్రసాదాలు శుచిగా, రుచికరంగా ఉన్నాయని, పరిశుభ్రత పెరిగిందని భక్తులు చెప్పడంపై పనబాక హర్షం వ్యక్తం చేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. ఈనెల 10వ తేదీ నుంచి 19వ తేదీ వరకు వైకుంఠ ఏకాదశి, ఉత్తర ద్వార దర్శనం నేపథ్యంలో భక్తుల రద్దీ పెరిగే అవకాశముందని అందుకు తగిన ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైకుంఠ ద్వార దర్శనం కల్పించే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులంతా సమన్వయంతో పని చేయాలని సూచించారు. భక్తులు కూడా సంయమనం పాటించి, స్వామి వారిని భక్తి శ్రద్ధలతో దర్శనం చేసుకోవాలని పనబాక లక్ష్మి కోరారు.

## భూ కబ్జాదారుల పాపం పండే రోజొచ్చింది

- వైసీపీ ప్రభుత్వంలో కొత్త చట్టాలు తీసుకొచ్చి అస్తవ్యస్తం చేశారు
- మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి



మార్కాపురం, చైతన్యరథం: భూ కబ్జాదారుల పాపం పండే రోజు వచ్చిందని ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి ధ్వజమెత్తారు. నియోజకవర్గం లోని కొనకనమిట్ల మండలంలోని నాగంపల్లి గ్రామ రెవిన్యూ సదస్సు లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో భూ రక్షణ అంటూ భక్షణ చట్టాన్ని జగన్మోహన్ రెడ్డి అమలు చేశాడు. తుగ్లక్ నిర్ణయాలతో భూ వ్యవస్థను, రెవిన్యూ శాఖను అస్తవ్యస్తం చేశారని ఎమ్మెల్యే ఆరోపించారు. ఆ దురచారాలన్నింటిని చక్కదిద్దేందుకు అసలైన ద్వారా లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూసేందుకు కూటమి ప్రభుత్వం రెవిన్యూ సదస్సులను అన్నిచోట్ల 30 రోజులు పాటు నిర్వహించేందుకు ఆలోచన చేయడం జరిగిందన్నారు. ఇది మంచి ప్రభుత్వం అని ముందే చెప్పాం దాని ప్రకారం ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా చూస్తామని అన్నారు. ఇకనుంచి కబ్జాదారులకు బ్యాండ్ బాజా తప్పదని హెచ్చరించారు.

### సీఎం సూచనలకు అనుగుణంగా

## రాష్ట్ర పండుగలా ఫ్లెమింగో ఫెస్టివల్

- సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్

సూళ్లూరుపేట నియోజకవర్గంలో 18,19,20 తేదీ మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్‌ను ముఖ్యమంత్రి ఆశయం మేరకు రాష్ట్ర పండుగల నిర్వహించాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం దొరవారిసత్రం మండల పరిధిలోని నేలపట్టు పక్షుల కేంద్రాన్ని పరిశీలించారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశయం మేరకు ఫ్లెమింగో ఫెస్టివల్ రాష్ట్ర పండుగలా నిర్వహించాలన్నారు. సమష్టిగా పనిచేసి ఫెస్టివల్ మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరగాలన్నారు. పక్షుల కేంద్రంలో మ్యూజియం, చెట్లపై విడిది చేసి పొదిగి ఉన్న సంతానోత్పత్తి పక్షుల వివరాలను తెలుసుకున్నారు. పక్షుల కేంద్రంతో పాటు, సందర్శనార్థం విచ్చేసే పర్యాటకులకు అసౌకర్యాలు కలగకుండా, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మహిళలకు ప్రత్యేకించి మరుగుదొడ్లు, పసిపిల్లలకు అవసరమైన పాల సదుపాయం,



విశ్రాంతి కోసం టూరిజం శాఖ వారు ఉన్న కాటేజీలను మరమ్మతులు చేసి సంసిద్ధం చేయాలని ఆదేశించారు. అధికారులందరూ సమన్వయంతో,సఖ్యత కలిగి ఫ్లెమింగో ఫెస్టివల్ విజయవంతానికి కృషి చేయాలని వెల్లడించారు.

## నా తొలి ప్రాధాన్యం.. గిరిజనుల అభ్యున్నతి

### ఇంటింటికీ వెళ్లి సమస్యలపై ఆరా - మనుమళ్లతో కలిసి మహిళలకు చీరల పంపిణీ

- సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి




సర్వేపల్లి, చైతన్యరథం: గిరిజన బిడ్డలు కనీసం ఆధార్ కార్డులకు కూడా నోచుకోకపోవడం బాధాకరమని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ముత్తుకూరు మండలం పైనాపురం పంచాయతీ చిన్నసంఘం గిరిజన కాలనీలో పర్యటన సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ కనీసం ఆధార్ కార్డులు ఇప్పించకుండా సచివాలయ ఉద్యోగులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. గిరిజనుల సమస్యలపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టాలన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడినాక తాను గిరిజనుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టానన్నారు. ఒక్క పైనాపురం పంచాయతీలో 70 మందికి జనన ధ్రువీకరణ పత్రాలు జారీ చేయించడంతో పాటు 80 మందికి ఆధార్ కార్డులు నమోదు చేయించి 17 మందికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చామన్నారు. 43 మందికి అర్హత ఉన్నా ఓటు హక్కు లేదన్నారు.. 5గురికి రేషన్ కార్డులు లేవు. 18 మంది పింఛన్ పొందలేకపోతున్నారన్నారు. సమాజంలో ప్రత్యేకంగా గిరిజనులే అన్యాయానికి గురవుతుండటం దురదృష్టకరమన్నారు.

12 మంది ఉద్యోగులతో గ్రామంలోనే సచివాలయం ఉండటంతో పాటు మండల స్థాయిలో అధికారులు ఉన్నా పేదల కనీస అవసరాలు తీర్చలేకపోడం సరికాదన్నారు. గిరిజనుల అవసరాలు తీర్చలేని సచివాలయాలు ఎందుకని ప్రశ్నించారు. జిల్లా స్థాయిలో గిరిజనులకు ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయడంపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మేం ఇటీవలే సర్వేపల్లి నియోజకవర్గ స్థాయిలో గిరిజనుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించామన్నారు. ఆ గ్రీవెన్స్ కార్యక్రమంలోనే వందలాది మందికి ఆధార్ కార్డులు నమోదు చేయించామన్నారు. త్వరలోనే అందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు పక్కా ఇళ్లు కట్టిస్తామన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందజేయడంతో పాటు గిరిజన కాలనీల్లో ప్రత్యేక వసతులు కల్పిస్తామన్నారు.

## నాణ్యతా ప్రమాణాలు పాటించండి

- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

- మధ్యాహ్నభోజనం ఆకస్మిక తనిఖీ
- విద్యార్థినులతో కలసి సహపంక్తి భోజనం

కోవూరు, చైతన్యరథం: ప్రభుత్వ పాఠశాలలో వడ్డించే మధ్యాహ్న భోజనం అమ్మ చేతి వంటను తలపించేలా ఉండాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరులోని జెట్టి బలరామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధంగా వున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థినీ, విద్యార్థులకు స్వహస్తాలతో భోజనం వడ్డించారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేసారు. శుచి, శుభ్రత పాటించాలని ఆమె మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత విషయంలో రాజీ పడితే సహించేది లేదని ఆమె హెచ్చరించారు. గ్రామీణ విద్యార్థులకు ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు



చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ఆమె ధన్యవాదాలు తెలియచేసారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించి విద్యార్థుల నుంచి కానీ వారి తల్లి తండ్రుల నుంచి కానీ ఫిర్యాదుల రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీదేనని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు అప్పుడప్పుడైనా పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పర్యేక్షించాలని కోరారు.

## ఇక వాడవాడలా అభివృద్ధి పనులు

- నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు, (చైతన్యరథం): రూరల్ నియోజకవర్గంలో కోట్ల రూపాయల నిధులతో వాడవాడలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వెల్లడించారు. మంగళవారం ఉదయం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని అయ్యప్పగుడి నుండి కేవీఆర్ పెట్రోల్‌బంక్ వరకు 2కోట్ల 52 లక్షల రూపాయల నిధులతో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను నెల్లూరు ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పార్టీ నాయకులు అభివృద్ధి పేరు చెప్పి టెంకాయలు కొట్టడం తప్ప పనులు ప్రారంభం కాలేదన్నారు. తాను టెంకాయలు కొట్టానంటే పనులు పూర్తి కావాల్సిందేనన్నారు. చేయగలిగిందే ప్రజలకు చెబుతానని చెప్పింది చేసి చూపిస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, కార్పొరేటర్ భీమినేని మురహరి, టీడీపీ నాయకులు చెక్క సాయి సునీల్, బూడిద పురుషోత్తం యాదవ్, బాలకృష్ణ, శివ, పుష్పరాజ్, కుమార్, ఈశ్వరయ్య, వెంకటేశ్వర్లు నాయుడు, సురేష్ రెడ్డి, రాజశేఖర్, రఘురాం, శీను, జనసేన పార్టీ నాయకులు చిత్తలూరు సుందర రామిరెడ్డి, ఉదయ్, బీజేపీ నాయకులు పెంచలయ్య పాల్గొన్నారు.





# మంత్రి సవితను కలిసిన కడప జిల్లా టీడీపీ నేతలు

పులివెందుల (చైతన్యరథం): కడప జిల్లాకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దూరు వెంకటరామిరెడ్డి, సారెడ్డి గంగాధర్‌రెడ్డి మంగళవారం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో కడప జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సవితను కలిశారు. సారెడ్డి గంగాధర్‌రెడ్డి కుమారుడు వ్యవసాయం అనే ఒక లఘుచిత్రం నిర్మించారు. ఆ చిత్రానికి సంబంధించిన పోస్టర్‌ను మంత్రికి చూపించారు. ఈనెల 15వ తేదీన మంత్రి జన్మదినం సందర్భంగా వ్యవసాయానికి సంబంధించి తీసిన యూట్యూబ్ లఘు చిత్రాన్ని ప్రారంభించాలని మంత్రిని కోరగా ప్రారంభిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈనెల 15వ తేదీన పెనుకొండలో ఈ లఘుచిత్రాన్ని మంత్రి ప్రారంభిస్తారని గంగాధర్‌రెడ్డి తెలిపారు. వ్యవసాయానికి సంబంధించి ఒక మంచి ఆల్బమ్ చేయడం చాలా బాగుందని సారెడ్డి గంగాధర్ రెడ్డిని మంత్రి అభినందించారు.



# పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తాం

◆రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత స్పష్టీకరణ

రాప్తాడు (చైతన్యరథం): నియోజకవర్గం పరిధిలోని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడానికి చర్యలు చేపట్టాలని అధికారులను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. విద్యాశాఖ అంశాలపై విద్యాశాఖ అధికారులు, సమగ్రశిక్ష ఏపీసీ, సమగ్రశిక్ష ఇంజనీరింగ్ విభాగం, రాప్తాడు నియోజకవర్గంలోని 6 మండలాల ఎం.ఈ.ఓలతో మంగళవారం అనంతపురం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో నియోజకవర్గంలోని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం, విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని కోరారు. నిర్మాణంలో ఉన్న పాఠశాల భవనాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిచేయాలన్నారు. ఇంకా అవసరమైన పనులను గుర్తించి నివేదికలు ఇవ్వాలని అధికారులను ఎమ్మెల్యే కోరారు.

# ప్రధాన కాలువ పూడికతీత పనులు పూర్తి

◆టీడీపీ యువనేత పరిటాల శ్రీరామ్ చొరవతో

◆వరి నాట్లు ప్రారంభించిన రైతులు

ధర్మవరం (చైతన్యరథం): ధర్మవరం చెరువు ఆయకట్టు కింద ప్రధాన కాలువ పూడికతీత పనులు పూర్తయ్యాయి. దీంతో ధర్మవరం నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ చొరవతో ధర్మవరం చెరువు ఆయకట్టు కింద రైతులు వరినాట్లు ప్రారంభించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లుగా ధర్మవరం చెరువులో నిండుకుండలా నీళ్లున్నా వరిసాగు చేయలేక రైతులు ఇబ్బందులు పడ్డారు. అయితే రైతులు పరిటాల శ్రీరామ్ చొరవతో ధర్మవరం చెరువు ఆయకట్టు కింద ఉన్న ప్రధాన కాలువలను దాదాపు 30 రోజులపాటు జెసిబిలతో పూడికతీత పనులు పూర్తిచేసి ప్రధాన కాలువల గుండా చెరువు నీరు ప్రవహించే విధంగా రైతులకు దోహదపడ్డారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ రైతులపై చూపించిన చొరవకు ధర్మవరం చెరువు ఆయకట్టు రైతులందరూ హర్షం వ్యక్తం చేశారు.



# మరవకొమ్మ వద్ద బస్టాప్ ఏర్పాటుకు చర్యలు

◆ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ స్పష్టీకరణ

శింగనమల (చైతన్యరథం): శింగనమల మండలం, మరవకొమ్మ వద్ద బస్టాప్ ఏర్పాటు చేయాలని 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌ను పలువురు కోరారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ స్వయంగా బస్టాప్ ప్రాంతాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా మంగళవారం మరవకొమ్మ వద్ద బస్టాప్ ఏర్పాటుకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తగా 6 లైన్ల రహదారి ఏర్పాటుతో మరవకొమ్మ వద్ద కాకుండా శ్రీపురం గ్రామం వద్ద బస్సులు నిలుపుతుండడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా మరవకొమ్మ వద్దకు బస్సులు వెళ్లకపోతే దాదాపు 10 గ్రామాలకు ప్రజా రవాణా చాలా ఇబ్బందిగా ఉంటుందని అన్నారు. 2 నెలల నుండి మరవకొమ్మ వద్ద బస్టాప్ కోసం కూటమి నాయకులు అధికారులతో చర్చిస్తున్నారని తెలిపారు. వీలైనంత త్వరగా బస్టాప్ ఏర్పాటు చేసి ప్రజా రవాణా కోసం అనే బోర్డులు ఏర్పాటు చేయాలని హైవే అధికారులను కోరారు.

బస్టాప్ ఏర్పాటుకు సంబంధించిన రోడ్డు మ్యాప్, తదితర అంశాల గురించి ఉన్నతాధికారులతో చర్చించి నివేదిక






సమర్పిస్తామని హైవే అధికారులు తెలిపారు. వీలైనంత త్వరగా బస్టాప్ సమస్యను పరిష్కరిస్తామని ప్రజలకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హామీ ఇచ్చారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఆళ్లగడ్డ (చైతన్యరథం): నియోజకవర్గంలో పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మంగళవారం బాధిత కుటుంబాలకు అందచేశారు. దొర్నిపాడు మండలం చాకరాజు వేముల గ్రామానికి చెందిన గురుప్రసాద్‌కు రూ.1 లక్ష 81వేలు, దొర్నిపాడు మండలం గోవిందిన్నె గ్రామానికి చెందిన గురు ప్రసాద్‌కు 25 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.



# శ్రీశైలం మల్లన్న ఆలయంలో 11 నుంచి సంక్రాంతి బ్రహ్మోత్సవాలు

శ్రీశైలం (చైతన్యరథం): ఆదిదంపతులు కొలువైన శ్రీగిరి క్షేత్రంలో ఈ నెల 11 నుండి సంక్రాంతి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయంలో ఏటా రెండుసార్లు బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. మకర సంక్రమణం సందర్భంగా సంక్రాంతి బ్రహ్మోత్సవాలు జరుగనుండగా.. మహాశివరాత్రి సమయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతుంటాయి. ఈనెల 11వ తేదీ ఉదయం 8.45 గంటలకు స్వామివారి యాగశాల ప్రవేశ కార్యక్రమంలో ఉత్సవాలకు శ్రీకారం చుడతారు. అనంతరం లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకులు బ్రహ్మోత్సవ సంకల్పాన్ని పఠిస్తారు. ఆ తర్వాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు గణపతిపూజ నిర్వహిస్తారు.

అనంతరం వృద్ధి, అభ్యుదయాల కోసం స్వస్తి పుణ్యాహవాచనం జరుగుతుంది. ఆ తర్వాత చండీశ్వరుడికి విశేష పూజలు జరుగుతాయి. ఇక సాయంత్రం 5.30 గంటల నుంచి అంకురారోపణ, అగ్నిప్రతిష్టపాన కార్యక్రమాలు, రాత్రి 7 గంటల నుంచి ధ్వజారోహణం క్రతువులు జరుగుతాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతిరోజు స్వామి అమ్మవార్లకు విశేషపూజలు చేయనున్నారు.



బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన 12 నుండి భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారి వాహనసేవలు జరుగుతాయి. 14వ తేదీ సంక్రాంతి రోజున కల్యాణం, 16న ఉదయం యాగపూర్ణాహుతి, కలశోద్వాసన, త్రిశూలస్నానం, సాయంత్రం సదస్యం, నాగవల్లి, ధ్వజావరోహణ కార్యక్రమాలు జరుగుతాయి. చివరిరోజైన 17న పుష్పోత్సవం, శయనోత్సవం, ఏకాంత సేవలతో ఉత్సవాలు ముగుస్తాయి. ఉత్సవాల సందర్భంగా 11 నుంచి 17 మధ్య ఆర్జిత, ప్రత్యక్ష, పరోక్ష సేవలను రుద్రహోమం, చండీహోమం, మృత్యుంజయహోమం, గణపతి హోం, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం, స్వామిఅమ్మవార్ల కల్యాణం, ఉదయాస్తమానసేవ, ప్రాతఃకాలసేవ, ఏకాంతసేవలను నిలిపివేశారు.

# గ్రామీణ మహిళల్లో క్రీడా నైపుణ్యం వెలికితీయాలి

ప్రొద్దుటూరు (చైతన్యరథం): గ్రామీణ మహిళా క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ గంగయ్య తెలిపారు. మంగళవారం భారత ప్రభుత్వ నెహ్రూ యువ కేంద్ర, వికశిత ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మహిళా కబడ్డీ పోటీలను స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ కబడ్డీ పోటీలు మహిళలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదం చేస్తాయని అన్నారు. విద్యార్థులు చదువులలోనే కాకుండా ఆటల పోటీలలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి మణికంఠ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారుల శక్తి సామర్థ్యాలను వెలికితీసేందుకు జిల్లా వ్యాప్తంగా క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి పోటీలలో గెలుపోటములను సరి సమానంగా స్వీకరించి ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ప్రముఖ వైద్యులు వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలోని క్రీడాకారిణులకు ఇలాంటి వేదికలు చక్కటి అవకాశాన్ని కల్పిస్తాయని అన్నారు. ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హరితరెడ్డి మాట్లాడుతూ మహిళలకు జిల్లాస్థాయిలో ఇలాంటి కార్యక్రమాలు నెహ్రూ యువ కేంద్రం నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. అనంతరం గెలుపొందిన వారికి చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగదు బహుమతులు, ట్రోఫీలు ప్రదానం చేశారు. మొదటి బహుమతి ఆర్ సి పి ఈ టి కాలేజీ గెలుచుకోగా, రెండవ బహుమతి కడప డిస్ట్రిక్ స్పోర్ట్స్ అథారిటీ టీం, మూడవ బహుమతి సి ఎస్ ఎస్ ఆర్ కాలేజ్ గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో వికశిత ఫౌండేషన్ చైర్మన్ శూలం లక్ష్మీదేవి, సుబ్బయ్య, చేతన ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు

◆ఒకే విడతలో పోలింగ్

◆షెడ్యూల్‌ను ప్రకటించిన ఈసీ

న్యూఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను భారత ఎన్నికల కమిషన్ మంగళవారం ప్రకటించింది. 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న ఒకే విడతలో ఎన్నికలను నిర్వహించనున్నట్టు తెలిపింది. ఫలితాలు ఫిబ్రవరి 8న వెలువడుతాయని పేర్కొంది. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ ప్లీనరీ హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ వివరాలను వెల్లడించారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం జనవరి 10న ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుంది. జనవరి 17వ తేదీతో నామినేషన్ల గడువు ముగుస్తుంది. 18న నామినేషన్ల పరిశీలన, 20వ తేదీతో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. ఫిబ్రవరి 5వ తేదీన పోలింగ్ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 8న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు.

ఢిల్లీలో 1.55 కోట్ల ఓటర్లు ఉన్నారని, వీరిలో 83.49 లక్షల పురుష ఓటర్లు, 71.74 లక్షల మహిళా ఓటర్లు ఉన్నారని, ఐదోసారి ఓటింగ్‌లో పాల్గొంటున్న వారు 2.08 లక్షల మంది ఉన్నారని చెప్పారు. 25.89 లక్షల మంది యువ ఓటర్లు (20-29) ఉన్నట్టు తెలిపారు. ఢిల్లీలో 13,033 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

ఇదిలావుండగా ఢిల్లీ ప్రస్తుత అసెంబ్లీ కాలపరిమితి ఫిబ్రవరి 23వ తేదీతో ముగియనుంది. 2020 అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను అప్పట్లో




జనవరి 6న ప్రకటించగా, ఫిబ్రవరి 8న పోలింగ్ జరిగింది. ఫిబ్రవరి 11న ఫలితాలు ప్రకటించారు. ఆ ఎన్నికల్లో 70 అసెంబ్లీ స్థానాల్లో ఆప్ 62 స్థానాలు గెలుచుకుని విజయభేరి మోగించింది. బీజేపీ 8 సీట్లు దక్కించుకుంది. 2013, 2015, 2020లో జరిగిన ఎన్నికల్లో ఆప్ విజయం సాధించి వరుసగా నాలుగోసారి ఢిల్లీలో పాగా వేసేందుకు పావులు కదుపుతోంది. ఒక్కసారి ఛాన్స్ ఇవ్వడంటూ అభివృద్ధి మంత్రంతో ఈసారి ఎన్నికల్లో బీజేపీ ప్రజల ముందుకు వెళ్తోంది. కాంగ్రెస్ పార్టీ సైతం బీజేపీ, ఆప్ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటున్నందున కాంగ్రెస్ ఒక్కటే ప్రత్యామ్నాయమని, ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేస్తోంది.

### ఈవీఎంల్లో అవకతవకలకు తావులేదు: ఈసీ రాజీవ్‌కుమార్

నిర్దిష్ట గ్రూపులను లక్ష్యంగా చేసుకుని ఓటర్ల జాబితాలో వారి పేర్లు తొలగించడం, కొందరి పేర్లు చేర్చడం జరిగిందని కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ తోసిపుచ్చారు. ఈవీఎంల గురించి సమాధానం ఇచ్చిన తర్వాత కూడా కొందరు ఈవీఎంల అవకతవకలపై మాట్లాడుతున్నారని అన్నారు. ఈవీఎంలలో వైరస్, బగ్ కానీ, చెల్లని ఓట్లు కానీ ఉండవని, రిగ్గింగ్‌కు అవకాశం లేదని స్పష్టం చేశారు. ఇండియాలో 99 కోట్ల రిజిస్టర్డ్ ఓటర్లు ఉన్నారని, ఓటింగ్, మహిళా పార్టిసిపేషన్‌లో ఎన్నికల సంఘం కొత్త రికార్డులు సృష్టించిందని, త్వరలో 100 కోట్ల రిజిస్టర్డ్ ఓటర్లతో సరికొత్త రికార్డు నమోదు కానుందని చెప్పారు. మహిళా ఓటర్ల సంఖ్య 48 కోట్లు దాటడం దేశంలో మహిళా సాధికారతను బలంగా చాటుతోందన్నారు. ఎన్నికల జాబితాలో అవకతవకలపై ఇప్పటికీ కథనాలు వస్తున్నాయని, ఈ విషయంలో 70 స్టెప్స్ ఉంటాయని, ఎన్నికల జాబితా, ఎన్నికల ప్రక్రియ, ఈవీఎంలు, పోలింగ్ స్టేషన్లు, ఫార్స్ 17 (సీ), కౌంటింగ్ స్టేషన్లు ఉంటాయన్నారు. పార్టీలు, అభ్యర్థులు అక్కడ తమతో ఉంటారని చెప్పారు. "ఎన్నికల జాబితాలు రూపొందించేటప్పుడు రెగ్యులర్ సమావేశాలు ఉంటాయి. ఫామ్-6 లేకుండా సాధ్యం కాదు. ప్రతి దశలోనూ బీఎల్ఏను నియమించుకునే హక్కు ఉంటుంది. అభ్యంతరాలు తలెత్తితే ప్రతి పార్టీతో షేర్ చేసుకుని దానిని వెబ్‌సైట్‌లో ఉంచుతాం. ఫామ్7 సమర్పించేంత వరకూ పేర్లు తెలగించడం సాధ్యం కాదు" అని రాజీవ్ కుమార్ తెలిపారు.

# భారత్ పోల్ పోర్టల్ ఆవిష్కరణ



న్యూఢిల్లీ: కేసుల సత్వర విచారణ కోసం కేంద్ర ప్రభుత్వం సరికొత్త వ్యవస్థను ఆవిష్కరించింది. భారత్ పోల్ పేరిట తీసుకొచ్చిన పోర్టల్‌ను మంగళవారం కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ప్రారంభించారు. అంతర్జాతీయ కేసుల విషయంలో కొత్త శకం ప్రారంభమైనట్లేనని ఈసందర్భంగా మంత్రి అభివర్ణించారు.

"దర్యాప్తు సంస్థలు సరికొత్త సాంకేతిక పద్ధతులను వినియోగించుకొని పరారీలో ఉన్న నేరగాళ్లను అదుపులోకి తీసుకునేందుకు ఇది ఉపకరించనుంది. ఏజెన్సీలు వేగవంతంగా అంతర్జాతీయ పోలీసుల సహకారం తీసుకునేందుకు సీబీఐ (సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్) సహకారంతో దీనిని అభివృద్ధి చేశారు." "కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన దర్యాప్తు సంస్థలు ఇంటర్‌పోల్‌తో సులువుగా అనుసంధానం అయ్యేందుకు ఇది వీలు కల్పిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఎదుర్కొంటున్న సవాళ్లను గమనించి, మన వ్యవస్థల్లో మార్పులు చేసుకోవాల్సిన, ఆధునిక సాంకేతికతలను ఉపయోగించాల్సిన సమయం ఇది. ఆ దిశగా భారతో పోల్ అనేది ఒక అడుగు" అని అమిత్ షా వెల్లడించారు. ఈ కొత్త వ్యవస్థతో పాటు, మూడు నేర చట్టాల గురించి రాష్ట్రాలకు శిక్షణ ఇచ్చే బాధ్యతను సీబీఐ తీసుకోవాలని ఈసందర్భంగా ఆయన కోరారు.



## భారత్‌లో భారీ భూకంపం.. పరుగులు తీసిన జనం

న్యూఢిల్లీ: నేపాల్-టిబెట్ సరిహద్దులో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7.1గా నమోదైంది. లుబుచేకు 93కి.మీ. దూరంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. భారత్‌లోని పలు ప్రాంతాల్లోనూ భూప్రకంపనలు వచ్చాయి. ఢిల్లీ - ఎన్‌సిఆర్ ప్రాంతంలో తీవ్ర ప్రకంపనలు నమోదయ్యాయి. బీహార్‌లోని పాట్నాతో పాటు పలు జిల్లాల్లో ప్రకంపనలు భయాందోళనకు గురిచేశాయి. భారత్, చైనా, నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్‌లో భూ ప్రకంపనలు వచ్చాయి. చైనాలో భూకంప తీవ్రత 6.9గా నమోదైంది. భూప్రకంపనలతో జనం భయాందోళనకు గురయ్యారు. ఒక్కసారిగా భూకంపం సంభవించడంతో ప్రజలు రోడ్లపైకి పరిగెత్తారు.

# బొగ్గు గనిలో ఉప్పొంగిన నీరు.. ముగ్గురు మృతి

గౌహతి: అస్సాంలోని ఓ బొగ్గు గనిలో ప్రమాదం సంభవించింది. గనిలో నీరు ఉప్పొంగడంతో ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు లోపలే చిక్కుకుపోయారు. వారిని రక్షించేందుకు ప్రభుత్వం విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఈ ఘటన దిమా హసావ్ జిల్లాలో చోటుచేసుకొంది.

జిల్లాలోని బొగ్గు గనిలోకి తొమ్మిది మంది వెళ్లారు. ఈక్రమంలోనే లోపల నీరు ఉప్పొంగింది. నీటి ప్రవాహం పెరగడంతో గని నుంచి వరద బయటకు వచ్చింది. దీంతో అందులో చిక్కుకుపోయిన వారిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు సహాయక బృందాలు అవిశ్రాంతంగా పని చేస్తున్నాయి. అయితే వారిలో ఇప్పటికే ముగ్గురు కార్మికులు చనిపోయినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఇంకా మృతదేహాలను మాత్రం స్వాధీనం చేసుకోలేదని తెలిపారు.

మిగిలిన వారిని రక్షించేందుకు హెలికాప్టర్లు, ఇంజినీర్ల



సహాయంతో చర్యలు చేపట్టారు. "నిన్న రాత్రి గని నుంచి ఒక్కసారిగా వరద వచ్చింది. లోపల చిక్కుకున్న వారిని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నాం. జాతీయ, రాష్ట్ర విపత్తు సహాయక దళాలు, ఆర్మీ నుంచి రెస్క్యూ బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి" అని జిల్లా పోలీసు ఉన్నతాధికారి మయాంక్ కుమార్ తెలిపారు.


# ఢిల్లీ ఎన్నికల్లో విజయం మాదే

◆ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ధీమా

న్యూఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో దేశ రాజధానిలో రాజకీయం మరింత వేడెక్కింది. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్పందిస్తూ.. ఇది అభివృద్ధికి, అధికార దుర్వినియోగానికి మధ్య జరుగుతోన్న పోరు అని పేర్కొన్నారు. పూర్తి సామర్థ్యంతో ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన ఆయన.. తాము చేసిన అభివృద్ధి రాజకీయాల పట్ల ఓటర్లు విశ్వాసం చూపుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

"ఎన్నికల తేదీలు వచ్చేశాయి. కార్యకర్తలందరూ ఉత్సాహంతో, పూర్తి శక్తితో బరిలోకి దిగేందుకు సిద్ధంగా ఉండాలి. మీరే మా బలం. మీ అభిరుచి ముందు వారి వ్యవస్థలన్నీ విఫలమవుతాయి. ఇది అభివృద్ధికి, అధికార దుర్వినియోగానికి మధ్య జరుగుతోన్న పోరు. మేము చేసిన అభివృద్ధి పట్ల ఢిల్లీ ప్రజలు విశ్వాసం చూపుతారు. ఈ ఎన్నికల్లో కచ్చితంగా విజయం సాధిస్తాం" అని కేజీవాల్ ధీమా వ్యక్తం చేశారు.

ఇదిలాఉంటే, ఫిబ్రవరి 5వ తేదీన దిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా.. 8వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఢిల్లీలో మొత్తం 155 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 2.08 లక్షల మంది కొత్త ఓటర్లు ఉన్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. 13,033 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేస్తున్నట్లు, అన్ని కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌ను అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొంది. 85 ఏళ్లు పైబడిన వారికి ఇంటి నుంచే ఓటు వేసే సదుపాయాన్ని కల్పించనున్నట్లు తెలిపింది.



# బీపీఎస్‌సీ పిటిషన్‌పై విచారణకు 'సుప్రీం' నో

న్యూఢిల్లీ: ఇటీవల బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ అభ్యర్థులు భారీఎత్తున నిరసనలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై దాఖలు చేసిన పిటిషన్ విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. దీనిపై పాట్నా హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచించింది.

డిసెంబర్ 13న బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (బీపీఎస్సీ) నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు జరిగాయన్న వార్తలు మరోసారి తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. బీపీఎస్సీ కంబైన్డ్ కాంపిటేటివ్ పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో వేలాదిమంది అభ్యర్థులు పాట్నాలోని గాంధీ మైదాన్ వద్ద నిరసనకు దిగారు. ప్రిలిమినరీ పరీక్షను రద్దు చేసి.. మళ్లీ కొత్తగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కాగా పరీక్షను రద్దు చేసే ప్రసక్తే లేదని అధికారులు తేల్చి చెప్పారు.

ఈ క్రమంలో అభ్యర్థులు ఆందోళనల్ని ఉధృతం చేయగా వారిని చెదరగొట్టేందుకు పోలీసులు జల ఫిరంగులు ప్రయోగించి.. లాఠీఛార్జి చేశారు. జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ విద్యార్థులకు పూర్తి మద్దతును ప్రకటిస్తూ జనవరి 2న ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. పాట్నాలోని గాంధీ మైదాన్‌లో గత నాలుగు రోజులుగా ప్రశాంత్ కిశోర్ చేస్తున్న నిరవధిక నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేశారు.

# నేపాల్-టిబెట్ సరిహద్దుల్లో భారీ భూకంపం

## కుప్పకూలిన భవనాలు.. 100మంది మృతి - మృతులు మరింత పెరిగే అవకాశం



హిమాలయ దేశాలు నేపాల్- టిబెట్ సరిహద్దులను భారీ భూకంపం వణికించింది. మంగళవారం ఉదయం ఇక్కడ 6.8 తీవ్రతతో సంభవించిన భూకంపంలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఈ విపత్తు కారణంగా టిబెట్‌లో ఇప్పటివరకు కనీసం 100మంది మరణించినట్టు తెలుస్తోంది. ఈమేరకు చైనా అధికారిక మీడియా వెల్లడించింది. మరో 130మంది గాయపడినట్లు తెలిపింది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.

నేపాల్- టిబెట్ సరిహద్దుకు 93 కిలోమీటర్ల దూరంలో ఉన్న లబుచె ప్రాంతంలో మంగళవారం ఉదయం 6.35 గంటలకు ఈ భూకంపం చోటుచేసుకుంది. టిబెట్‌లోని షిజాంగ్‌లో 10కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు నేపాల్ అధికారులు వెల్లడించారు. కొన్ని క్షణాలపాటు తీవ్రస్థాయిలో ప్రకంపనలు రావడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ భూకంపం తర్వాత టిబెట్ రీజియన్‌లో మరో రెండుసార్లు ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. వీటి తీవ్రత 4.7, 4.9గా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. భూకంప కేంద్రం ఉన్న టిబెట్ ప్రాంతంలో పలు భవనాలు నేలమట్టమయ్యాయి. శిథిలాల కింద పలువురు చిక్కుకున్నట్టు సమాచారం.

### భారత్‌లోనూ ప్రకంపనలు..

ఈ ప్రకంపనల ప్రభావం భారత్‌లోని ఉత్తరాది రాష్ట్రాలపైనా కనిపించింది. ఢిల్లీ- ఎన్సీఆర్, పశ్చిమ బెంగాల్, బీహార్ సహా పలు ప్రాంతాల్లో భూమి కంపించినట్టు సమాచారం. అటు చైనా, భూటాన్, బంగ్లాదేశ్‌లోని పలు ప్రాంతాల్లోనూ ప్రకంపనలు సంభవించాయి.

### టిబెట్‌లో భూమి ఎందుకు కంపిస్తుంది?

టిబెట్‌ను భారీ భూకంపం వణికించింది. మంగళవారం దాదాపు 6.8 తీవ్రతతో చోటు చేసుకున్న భూకంపం కారణంగా దాదాపు 100మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. పలు భవనాలు నేలమట్టమయ్యాయి. ఈ భూకంపం అటు నేపాల్, ఇటు భారత్‌పైనా స్వల్ప ప్రభావం చూపించింది. ఈ నేపథ్యంలో తరచూ హిమాలయ ప్రాంతంలో భూకంపాలు ఎందుకు సంభవిస్తున్నాయి? భవిష్యత్‌లోనూ ఎదుర్కోవాల్సిందేనా?

### ఎవరెస్టు శిఖరానికి 80 కి.మీ దూరం

ఇవాళ సంభవించిన భూకంప కేంద్రం నేపాల్- భూటాన్ సరిహద్దులో ప్రఖ్యాత ఎవరెస్టు శిఖరానికి కేవలం 80 కిలోమీటర్ల దూరంలో, భూఉపరితలం నుంచి 10 కి.మీ. లోతులో ఉంది. ఈ ప్రాంతాన్ని లాసా రీజియన్‌గా పిలుస్తారు. ఇది భౌగోళికంగా అత్యంత కీలకమైనది. ఉత్తరాన బ్యాంగాంగ్- నుజియాంగ్ జోన్, దక్షిణాన ఇండస్ -యార్లంగ్ జాంగ్ బో సరిహద్దులుగా ఉంది. భూఫలకాల్లో మార్పులు సంభవించినప్పుడల్లా దాని ప్రభావం ఈ రీజియన్‌పై పడుతుంది. అందుకే తరచూ ఇక్కడ భూకంపాలు ఏర్పడుతుంటాయి. గత రికార్డులు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. ఇండియన్, యూరేషియన్ ఫలకాల మధ్య నిత్యం జరుగుతున్న ఘర్షణలు ఈ భూకంపాలకు తావుతీస్తున్నాయి. భవిష్యత్‌లోనూ ఈ ప్రమాదాలు పొంచి ఉన్నాయి.

### హిమాలయాలు ఏర్పడిందే అలా..

కొన్ని కోట్ల సంవత్సరాల క్రితం భూమిమీద ఖండాలు ఇప్పటిలా ఉండేవి



కాదు. అన్నీ కలిసి దగ్గర దగ్గరగా ఉండేవి. దానినే 'పాంజియా' అని పిలిచేవారు. ఈ ఖండాలు క్రమంగా ఒకదానికొకటి దూరంగా జరుగుతూ.. సుమారు 15 కోట్ల సంవత్సరాల క్రితం రెండు మహా ఖండాలుగా విడిపోయాయి. అవే గోండ్వానాలాండ్, లారేసియా. ఇప్పటి మన భారత భూభాగం గోండ్వానాలాండ్‌లో ఓ చిన్న భూ ఫలకంగా ఉండేది. అది లక్షలాది సంవత్సరాలపాటు అలా నెమ్మదిగా జరుగుతూ ఇప్పటి ఆసియాలో మరో భూ ఫలకాన్ని గట్టిగా ఢీ కొట్టడంతో హిమాలయాలు ఏర్పడ్డాయి. ఆ స్థానంలో గతంలో తెథిస్ సముద్రం ఉండేది.

అయితే, ఈ భూఫలకాల ఘర్షణ ఇప్పటికీ నిరంతరాయంగా కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలోనే భూగర్భంలో మార్పులు చోటు చేసుకొని భూకంపాలకు కారణమవుతున్నాయి. భారత భూఫలకం ఉత్తరదిశగా ఏడాదికి 67 మిల్లీమీటర్లు కదులుతున్నట్లుగా శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అందుకనే హిమాలయాల ఎత్తు ఇప్పటికీ క్రమంగా పెరుగుతోందట. సాధారణ భూకంపాలతో పోలిస్తే.. హిమాలయాల్లో ఏర్పడే భూకంపాల తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఇవాళ్టి ప్రకంపనలు భూకంప కేంద్రం నుంచి సుమారు 400కి. మీ వరకు విస్తరించినట్లు తెలుస్తోంది.

# అమెరికాకు ఇజ్రాయెల్ ఝలక్

### భారీ బాంబుల తయారీ మొదలెట్టిన వైనం



ఆయుధాల కోసం అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకొనేలా ఇజ్రాయెల్ కీలక నిర్ణయం తీసుకొంది. ఎల్బిట్ సిస్టమ్స్‌తో కలిసి స్థానికంగానే భారీ బాంబులను తయారు చేసేలా రెండు ఒప్పందాలను చేసుకొంది. దీనిలో భాగంగా సరికొత్త ప్లాంటును కూడా ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ఆ దేశ రక్షణశాఖ రెండు ఒప్పందాలపై సంతకాలు చేసింది. ఐడీఎఫ్ కార్యకలాపాలను బలోపేతం చేయడానికి ఈ నిర్ణయం చాలా కీలకమైందని ఆ దేశ రక్షణశాఖ పేర్కొంది. ఇక తొలి ఒప్పందంలో భాగంగా.. ఎల్బిట్స్ సంస్థ ఇజ్రాయెల్ వాయుసేనకు వేలకొద్దీ భారీ బాంబులను సరఫరా చేస్తుంది. అమెరికా నుంచి ఆయుధ సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులు తొలగించుకోవడానికి ఈ నిర్ణయం తీసుకొంది. ఇటీవల ఒక షిప్‌మెంట్‌ను ఇజ్రాయెల్‌కు పంపకుండా నిలిపివేయాలని బైడెన్ సర్కారు నిర్ణయించడం టెల్‌అవీవ్‌ను ఆలోచనలో పడేసింది.

ఇక రెండో ఒప్పందం కింద జాతీయస్థాయిలో వినియోగానికి వీలుగా ముడిపదార్థాల ప్లాంటును కూడా ఎల్బిట్ ఏర్పాటు చేయనుంది. ఇప్పటి వరకు వాటిని విదేశాల నుంచి ఇజ్రాయెల్ దిగుమతి చేసుకొంటోంది. ఈ ఏడాది మేలో ఇజ్రాయెల్‌కు సరఫరా చేయాల్సిన ఆయుధాలను అమెరికా తాత్కాలికంగా నిలిపివేసింది. ఇందులో 2000 పౌండ్ల బరువైన 1800, 500 పౌండ్ల బరువైన 1700 బాంబులు ఉన్నాయి. ఆత్మరక్షణకు అవసరమైన ఆయుధాలను ఇజ్రాయెల్‌కు సరఫరా చేస్తామని.. అయితే రఫాలో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో గతవారం ఈ నిర్ణయం తీసుకున్నామని అప్పట్లో అమెరికా రక్షణ మంత్రి ఆస్టిన్ వివరణ ఇచ్చారు.

## కస్క్‌లో 38వేలమంది శత్రుసైన్యాన్ని హతమార్చాం: జెలెన్ స్కీ



రష్యా భూభాగమైన కస్క్ ప్రాంతంలో కొనసాగిస్తోన్న ఎదురుదాడిలో తాము గణనీయమైన పురోగతి సాధిస్తున్నామని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ తెలిపారు. రష్యా భూభాగంపై బఫర్ జోన్‌ను సృష్టించి, ఆ దేశానికి చెందిన మిలిటరీ ఆస్తులను ధ్వంసం చేశామని ప్రకటించారు. శత్రు సైన్యంలో 38వేల మంది చనిపోయారని వెల్లడించారు. వారిలో 15 వేలమంది రష్యా సైనికులు ఉన్నట్లు తెలిపారు.

రష్యా సైన్యానికి మద్దతుగా పోరాడుతున్న ఉత్తరకొరియా సైనికులు కూడా భారీగా చనిపోయినట్టు ఇప్పటికే జెలెన్ స్కీ ప్రకటించారు. పోక్రోస్క్ ప్రాంతంలో ప్రస్తుతం పోరు తీవ్రంగా సాగుతోందని వెల్లడించారు. ఖర్కివ్, సుమీ ప్రాంతాల్లోని గ్రామాలపై గైడెడ్ బాంబులను రష్యా ప్రయోగిస్తోందని ఆరోపించారు. గగనతల రక్షణ వ్యవస్థల్ని పెంచాల్సిందిగా తమ మిత్రపక్షాలను కోరనున్నామని తెలిపారు. మరోపక్క, కస్క్ ప్రాంతంలో గత 24 గంటల్లో 540మంది ఉక్రెయిన్ సైనికులను హతమార్చామని ఇదివరకే రష్యా రక్షణశాఖ ప్రకటించింది. ఉక్రెయిన్ ప్రయోగించిన 8 అమెరికా క్షిపణులు, 72 డ్రోన్లను తమ గగనతల వ్యవస్థ కూల్చేసినట్లు పేర్కొంది.

### ఏడాదిలో 900మందికి ఉరి

# కలవరపరుస్తున్న ఇరాన్ కఠిన శిక్షలు

ఒక్క ఏడాది కాలంలోనే (2024) 901మందికి ఇరాన్ మరణశిక్ష విధించింది. డిసెంబర్‌లో ఒక్కవారంలో 40మందికి ఈ శిక్ష విధించిందని ఐరాస వెల్లడించింది. మృతుల్లో 31మంది మహిళలు కూడా ఉన్నారని చెప్పింది. ఈ కఠిన శిక్షకు గురయ్యేవారి సంఖ్య పెరుగుతుండటం కలవరపరుస్తోందని ఆందోళన వ్యక్తంచేసింది. ఏటికేటికీ సంఖ్యలో మరోసారి పెరుగుదల కనిపిస్తోందని తెలిపింది. హత్య, మాదకద్రవ్యాల అక్రమరవాణా, అత్యాచారం, లైంగిక దాడివంటి నేరాలకు ఇరాన్‌లో మరణ దండన అమలు చేస్తుంటారు. చైనా వినా ఒక ఏడాదికాలంలో ఈ తరహా శిక్ష ఎక్కువగా అమలు చేసే దేశం ఇరానే. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ సహా పలు మానవ హక్కుల గ్రూపుల గణాంకాల ప్రకారం.. చైనా విషయంలో పూర్తి వివరాలు అందుబాటులో లేవు.

ప్రజల్లో భయాన్ని నింపేందుకు ఇరాన్ ప్రభుత్వం ఈ శిక్షను ఒక ఆయుధంగా వాడుతోందని పలువురు హక్కుల కార్యకర్తలు విమర్శలు వ్యక్తంచేస్తున్నారు. సుమారు రెండేళ్ల క్రితం దేశవ్యాప్తంగా పెల్లుబికిన నిరసనల నేపథ్యంలో ఈ దండనను బూచిగా చూపించి, భయపెట్టడం ఎక్కువైందని ఆరోపిస్తున్నారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన కేసుల్లోనే గతేడాది ఈ శిక్ష ఎక్కువగా అమలైనప్పటికీ... 2022 నిరసనలతో సంబంధం ఉన్నవారిని కూడా ఉరితీసినట్లు ఐరాస పేర్కొంది. ఈ మరణశిక్షను పూర్తిగా రద్దుచేసే దిశగా చర్యలు తీసుకోవాలని ఇరాన్ ప్రభుత్వాన్ని కోరింది. 2022లో ఇరాన్‌లో పోలీసు కస్టడీలో ఓ యువతి మృతిచెందడం తీవ్ర నిరసనలకు దారితీసింది. హిజాబ్‌ను సరిగ్గా ధరించలేదన్న ఆరోపణలతో మాసా అమిని అనే యువతిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. అక్కడే ఆమె అనారోగ్యానికి గురై, చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయింది. పోలీసులు ఆమెను తీవ్రంగా హింసించడం వల్లే మృతి చెందిందని ఆరోపిస్తూ.. అక్కడి మహిళలు రోడ్డెక్కి ఆందోళన చేపట్టారు. వాటిని ఇరాన్ ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేసిందనే ఆరోపణలు ఉన్నాయి.

### జాగ్రత్త.. అది హైపర్ సోనిక్ క్షిపణి

# యూఎస్‌కు కిమ్ హెచ్చరిక

తమ దేశం నిన్న హైపర్ సోనిక్ క్షిపణిని పరీక్షించిందని.. ఇది పసిఫిక్ సముద్రంలోని తమ శత్రువుల పని పట్టగలదని ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ ప్రకటించారు. అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకన్ దక్షిణ కొరియా, జపాన్లో పర్యటిస్తున్న సమయంలో ఈ ప్రయోగం జరిగింది. "ఆ మిసైల్ పసిఫిక్ సముద్రం వైపు ఉన్న ఏ శత్రువునైనా నమ్మకంగా ఎదుర్కోగలదు. ఇది కచ్చితంగా మా భద్రతను పెంచుతుంది" అని పేర్కొన్నారు. ఈ ప్రయోగాన్ని కిమ్ స్వయంగా తిలకించారని ది కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ (కేసీఎన్ఏ) పేర్కొంది.

ఈ క్షిపణి.. శబ్ధంకంటే 12 రెట్ల వేగంతో 1,500 కిలోమీటర్లు ప్రయాణించి సముద్రంలో పడిందని కిమ్ పేర్కొన్నారు. దక్షిణ కొరియా మాత్రం ఇది కేవలం 1,100ల కిలోమీటర్లు మాత్రమే ప్రయాణించినట్లు వెల్లడించారు. గతేడాది నవంబర్ నుంచి ఇది తొలి మిసైల్ టెస్ట్. "ఈ క్షిపణి కేవలం ఆత్మరక్షణ ప్రణాళికలో భాగంగా సిద్ధం చేసింది. ఇది దాడి చేయడానికి ఉద్దేశించింది కాదు. ఈ మిసైల్‌ను ప్రపంచం విస్మరించలేదు. ఎంతటి రక్షణ వ్యవస్థలనైనా ఛేదించుకొని వెళ్లి ప్రత్యర్థిపై దాడి చేయగలదు. మా దేశ రక్షణ సామర్థ్యాలను పెంచుకొనే పనిని భవిష్యత్తులో మరింత వేగవంతం చేస్తాం" అని కిమ్ వ్యాఖ్యానించారు. ఈసందర్భంగా ఆయన తన కుమార్తె జుఏతో కలిసి మిసైల్ పరీక్షను వీక్షిస్తున్న ఫొటోలను ఉ.కొరియా విడుదల చేసింది.

ఖండించిన అమెరికా, ద.కొరియా

ఉత్తర కొరియా చర్యలను అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్, దక్షిణ కొరియా మంత్రి చో తయ్ యూల్ ఖండించారు. జపాన్‌తో కలిసి మూడు దేశాల భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకోవాలని బ్లింకెన్ చెప్పారు. స్పేస్ టెక్నాలజీలో ఉత్తరకొరియా, రష్యాల మధ్య పెరుగుతున్న భాగస్వామ్యంపై ఆయన ఆందోళన వ్యక్తంచేశారు.

# 9 ఏళ్లలో ఫస్ట్ టైమ్!

**- టెస్టు ర్యాంకింగ్స్‌లో మూడో ప్లేస్‌కు టీమిండియా ధమాల్!**




ఇటీవలే జరిగిన బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో ఆతిథ్య ఆస్ట్రేలియా చేతిలో 1-3 తేడాతో ఓటమి పాలైన టీమ్ ఇండియా ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో 3వ స్థానానికి దిగజారింది. ఈ క్రమంలో 9 ఏళ్ల తర్వాత ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో టాప్-2 నుంచి భారత్ నిష్క్రమించి మూడో స్థానానికి పరిమితమైంది. అయితే ఆడిన చివరి 8 టెస్టు మ్యాచ్‌ల్లో భారత్ ఏకంగా ఆరింటిలో ఓటమి పాలవ్వడం వల్ల డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరుకోలేకపోయింది.

**సెకండ్ ప్లేస్‌లో సౌతాఫ్రికా**

ఇదిలా ఉండగా, సౌతాఫ్రికా జట్టు వరుసగా ఏడు టెస్టు మ్యాచ్ విజయాలు సాధించడం వల్ల ఆ జట్టు ర్యాంక్ మెరుగుపడడానికి దోహదపడింది. తాజాగా పాకిస్థాన్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో దక్షిణాఫ్రికా 2-0తో గెలవడం వల్ల ఆ జట్టు రెండో స్థానానికి చేరుకుంది. 112 రేటింగ్ పాయింట్లతో సౌతాఫ్రికా ఇప్పుడు భారత్‌ను వెనక్కి నెట్టి రెండో స్థానానికి చేరుకుంది.

**తొలి స్థానంలో ఎవరంటే?ఎ**

126 రేటింగ్ పాయింట్లతో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో నిలిచింది. 112 రేటింగ్ పాయింట్లతో సౌతాఫ్రికా రెండో స్థానంలో ఉంది. 2016 తర్వాత తొలిసారిగా 109 రేటింగ్ పాయింట్లతో టెస్టు టీమ్ ర్యాంకింగ్స్‌లో భారత్ మూడో స్థానానికి దిగజారింది. 106 పాయింట్లతో ఇంగ్లాండ్ నాలుగో స్థానంలో, 96 పాయింట్లతో న్యూజిలాండ్ ఐదో స్థానంలో కొనసాగుతున్నాయి. 87 పాయింట్లతో శ్రీలంక ఆరో స్థానంలో ఉంది. పాకిస్థాన్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, ఐర్లాండ్ ఆ తర్వాతి వరుస స్థానాల్లో నిలిచాయి.

**డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో టాప్‌లో ఆసీస్**

పాకిస్థాన్‌తో జరిగిన కేప్‌టౌన్ టెస్టులో అద్భుత విజయం సాధించింది సఫారీ జట్టు. దీంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో దక్షిణాఫ్రికా దూసుకొచ్చింది. డబ్ల్యూటీసీ 2023-25 సైకిల్‌లో దక్షిణాఫ్రికా 69.44 శాతం పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. ఆసీస్-శ్రీలంక మధ్య జరగనున్న టెస్టు సిరీస్ ఫలితం తర్వాత డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంపై క్లారిటీ వస్తుంది.

# బుమ్రాతో గొడవ.. నా తప్పే: సామ్ కొన్‌స్టాస్

టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాతో గొడవపై ఆస్ట్రేలియా యువ ఓపెనర్ సామ్ కొన్‌స్టాస్ స్పందించాడు. ఈ గొడవలో తనదే తప్పని, అనుకోకుండా జరిగిపోయిందని తెలిపాడు. జస్‌ప్రీత్ బుమ్రా అసాధారణ బౌలర్ అని కొనియాడాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా మెల్‌బోర్న్ వేదికగా జరిగిన నాలుగో టెస్ట్‌తో సామ్ కొన్‌స్టాస్ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు.

అరంగేట్ర మ్యాచ్‌లోనే బుమ్రాపై భారీ సిక్స్‌లతో ఎదురుదాడికి దిగాడు. కొన్‌స్టాస్ ధాటికి బుమ్రా మూడేళ్ల తర్వాత టెస్ట్‌ల్లో సిక్సర్ సమర్పించుకున్నాడు. ఈ క్రమంలో కొన్‌స్టాస్‌తో కోహ్లీ గొడవకు దిగాడు. అతన్ని భుజంతో ఢీకొట్టాడు. ఈ ఘటనలో కోహ్లీపై ఐసీసీ కఠిన చర్యలు తీసుకుంది. సిడ్నీ టెస్ట్ ఆఖరి టెస్ట్‌లో కొనస్టాస్ బుమ్రాతో గొడవకు దిగాడు. సమయాన్ని వృథా చేయాలనే ఉద్దేశంతో బుమ్రాతో వాగ్వాదానికి దిగాడు.

కొన్‌స్టాస్‌పై కోపంతో బుమ్రా ఉస్మాన్ ఖవాజాను ఔట్ చేశాడు. ఆ తర్వాత కొన్‌స్టాస్ వైపు చూస్తూ బుమ్రాతో పాటు భారత ఆటగాళ్లు సంబరాలు చేసుకున్నారు. ఈ ఘటన తీవ్ర చర్చనీయాంశమైంది. తాజాగా ఈ ఘటనపై స్పందించిన కొన్‌స్టాస్.. ఈ గొడవలో తనేద తప్పని అంగీకరించాడు. "దురదృష్టవశాత్తు, ఉస్మాన్ ఖవాజా ఔట్ అయ్యాడు. అతను ఇంకాసేపు ఆడేందుకు ప్రయత్నించాడు. బహుశా ఇది నా తప్పే. అయితే క్రికెట్ అన్నాక ఇలాంటివి జరుగుతుంటాయి." అని చెప్పుకొచ్చాడు.

అలానే వివాదం జరిగిన తర్వాత ఖవాజా వికెట్ ను బుమ్రా తీయడాన్ని ప్రశంసించాడు కొన్ స్టాస్. "బుమ్రాకే క్రెడిట్ దక్కుతుంది. అతడు వికెట్ సాధించాడు. కానీ జట్టు కూడా గొప్ప ప్రదర్శన చేసింది. ఇకపోతే వాస్తవానికి నేను చాలా కామ్. నా అరంగేట్రం మంచిగా జరిగింది. రెండు విజయాలు సాధించడం పట్ల నేను ఎంతో సంతోషంగా ఉన్నాను." అని పేర్కొన్నాడు.




త్వరలోనే శ్రీలంకలో ఆస్ట్రేలియా రెండు మ్యాచుల టెస్ట్ సిరీస్ ఆడనుంది. జనవరి 29 నుంచి ఇది ప్రారంభం కానుంది. అయితే ఈ సిరీస్ కోసం తనను ఎంపిక చేస్తారో లేదో తెలీదని అన్నాడు కొన్ స్టాస్. " నేను సెలెక్ట్ అవుతానో లేదో పక్కాగా తెలీదు. మరికొన్ని రోజుల్లో ఈ విషయంపై క్లారిటీ వస్తుంది. కానీ నేను భిన్న పిచ్ లను అడాప్ట్ చేసుకుంటున్నాను. కాలమే సమాధానం చెబుతుంది." అని చెప్పుకొచ్చాడు.

గొడవ ఏంటంటే..?

సిడ్నీ టెస్ట్ ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో మూడో ఓవర్ సమయంలో బుమ్రా ఐదో బంతి వేసేందుకు సిద్ధమవ్వగా.. స్ట్రైకింగ్ ఎండ్ లో ఉన్న ఉస్మాన్ ఖవాజా పక్కకు జరిగాడు. దీంతో ఏమైంది అంటూ బుమ్రా కాస్త కోపడ్డాడు. అప్పుడు నాన్‌స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న కొన్‌స్టాస్ బదులివ్వడంతో వాగ్వాదం జరిగింది.ఇద్దరూ ఒకరిపైకి ఒకరు దూసుకెళ్లారు. అప్పుడు అంపైర్, ఖవాజా జోక్యం చేసుకుని వారికి సర్ది చెప్పారు. దీంతో వివాదం ముగిసింది. ఆ తర్వాత అదే ఓవర్‌లో చివరి బంతికి ఖవాజా స్లిప్‌లో క్యాచ్ ఇచ్చాడు. దీంతో భారత ఆటగాళ్లు సంబరాలు చేసుకుంటూ కొన్‌స్టాస్ వైపు వచ్చారు.

# గంభీర్.. వారిని జట్టు నుంచి తప్పించు: బసిత్ అలీ

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు పాకిస్థాన్ మాజీ క్రికెటర్ బసిత్ అలీ కీలక సలహా ఇచ్చాడు. జట్టులో స్టార్ కల్చర్‌కు తెరదించాలని సూచించాడు. క్రికెట్‌ను గౌరవించని ఆటగాళ్లకు వీడ్కోలు పలకాలని, ఈ విషయంలో పాకిస్థాన్ హెడ్ కోచ్ అకీబ్ జావెద్‌ను అనుసరించాలని బసిత్ అలీ సలహా ఇచ్చాడు.

టెస్ట్ క్రికెట్‌లో టీమిండియా దారుణ ప్రదర్శన నేపథ్యంలో తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జట్టును ప్రక్షాళన చేయాలని, సీనియర్లకు వీడ్కోలు పలికి యువ ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వాలనే డిమాండ్ వినిపిస్తోంది. పాకిస్థాన్ జట్టు కూడా ఆ మధ్య వరుస ఓటములతో తీవ్రంగా ఇబ్బంది పడింది. అయితే గతేడాది ఇంగ్లాండ్ లో జరిగిన హోమ్ టెస్ట్ సిరీస్‌లో పాకిస్థాన్ తిరిగి పంజుకుంది. ఆ సిరీస్‌ను 2-1 తేడాతో గెలుచుకుని బౌన్స్ బ్యాక్ ఇచ్చింది.

అయితే ఈ సిరీస్‌లో మొదటగా ఓపెనింగ్ మ్యాచ్ లో పరాజయాన్ని అందుకుంది పాకిస్థాన్. ఆ సమయంలో పాకిస్థాన్ హెడ్ కోచ్ అకీబ్ జావెద్ మిగతా మ్యాచ్‌ల కోసం జట్టు ప్రక్షాళన చేశాడు. ముఖ్యంగా జట్టులోని బాబర్ అజామ్ లాంటి స్టార్ ప్లేయర్స్‌ను పక్కన పెట్టాడు. అందుకే ఈ సిరీస్ లో పాకిస్థాన్ విజయం సాధించిందని బసిత్ అలీ తన యూట్యూబ్ ఛానల్‌లో పేర్కొన్నాడు.

'అకీబ్ జావెద్ ఫిలాసఫీని అడాప్ట్ చేసుకోవడానికి గౌతమ్ గంభీర్ కు ఇదే సరైన సమయం. క్రికెట్ ను గౌరవించండి. ఎవరైతే క్రికెట్ ను గౌరవించరో, వాళ్లను జట్టు నుంచి తొలగించండి. టాటా బైబై. ఇదే నా సందేశం. అకీబ్ పాకిస్థాన్ జట్టులో సూపర్ స్టార్ కల్చర్ కు ముగింపు పలికాడు. 'జట్టులో నేనే ముఖ్యమైనవాడిని, కీలకమైన ఆటగాడిని' అని అనుకునేవారికి అకీబ్ ఒకటే మాట చెప్పాడు. 'అది నీ భ్రమ. ఇక్కడ అందరూ ఒక్కటే' అని వాళ్లతో అన్నాడు." గంభీర్ కూడా ఆటగాళ్ల పట్ల ఇలానే కఠినంగా వ్యవహరించాలి'అని బసిత్ అలీ గంభీర్‌కు అడ్వైస్ ఇచ్చాడు.

అంతకుముందు ఆస్ట్రేలియాపై టెస్ట్ సిరీస్ ఓడిన తర్వాత గంభీర్ మాట్లాడుతూ.. "నేను ప్రతి ఒక్క ఆటగాడిని సమానంగా చూస్తాను. డ్రెస్సింగ్ రూమ్‌ను సంతోషంగా ఉంచడానికి నేను ప్రతి ఒక్కరితో నిజాయితీగా ఉంటాను. అరంగేట్రం చేసిన ఆటగాడైనా, 100 టెస్టులు ఆడిన ప్లేయర్‌నైనా నేను సమానంగా చూస్తాను.' అని



చెప్పుకొచ్చాడు.

కాగా, ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల బోర్డర్ - గావస్కర్ ట్రోఫీని భారత్ కోల్పోయిన సంగతి తెలిసిందే. 10 ఏళ్ల తర్వాత ఆసీస్ 3-1 తేడాతో సిరీస్‌ను దక్కించుకుంది. సీనియర్ క్రికెటర్స్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ నిలకడలేని ఆట తీరుతో తీవ్రంగా నిరాశపరిచారు. దీంతో గౌతమ్ గంభీర్ కోచింగ్‌లో భారీ టెస్టు సిరీస్‌ను కోల్పోవడమే కాకుండా, ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకోవడంలోనూ టీమ్ ఇండియా విఫలమైంది.

# కోహ్లీ, రోహిత్‌ను విమర్శించడం అన్యాయం: యువరాజ్ సింగ్

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీలకు మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ అండగా నిలిచాడు. టీమిండియా ఓటమికి వారిని నిందిస్తూ విమర్శించడం సరికాదని, గతంలో వారు అద్భుత విజయాలు అందించారని తెలిపాడు. ఆస్ట్రేలియా చేతిలో ఎదురైన పరాజయం కంటే న్యూజిలాండ్ చేతిలో క్లీన్ స్వీప్ అవ్వడం తనను బాధించిందని తెలిపాడు.

ఇక సొంతగడ్డపై ఊహించని రీతిలో 0-3తో న్యూజిలాండ్ చేతిలో వైట్‌వాష్ అయిన టీమిండియా.. ఆస్ట్రేలియాలో బోర్డర్- గావస్కర్ ట్రోఫిని 1-3తో కోల్పోయింది. ఈ వరుస పరాజయాల నేపథ్యంలో కోహ్లీ, రోహిత్‌లపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జట్టు నుంచి తప్పించాలనే డిమాండ్ వినిపిస్తోంది. ఈ క్రమంలోనే యువరాజ్ సింగ్ ఈ ఇద్దరు స్టార్ ఆటగాళ్లకు మద్దతుగా నిలిచాడు.

'గత ఐదారేళ్లలో టీమిండియా ఏం సాధించిందో చూశాం. ఆస్ట్రేలియాలో బ్యాక్ టు బ్యాక్ వరుసగా విజయాలు సాధించారు. ఏ జట్టు కూడా ఇలాంటి విజయాల్ని సాధించినట్టు నాకు గుర్తులేదు. చాలా మంది రోహిత్, కోహ్లీని విమర్శిస్తున్నారు. గతంలో వారు ఎలాంటి విజయాలు సాధించారో ప్రజలు మర్చిపోయారు. ప్రస్తుత క్రికెట్‌లో వారిద్దరు గొప్ప క్రికెటర్లు. మనకంటే కూడా వాళ్లే ఈ ఓటమికి ఎక్కువగా బాధపడతారు.

టీమిండియా కచ్చితంగా పుంజుకుంటుందని నేను నమ్ముతున్నాను. కోచ్ గా గౌతమ్ గంభీర్, సెలక్టర్ గా అజిత్ అగార్కర్, ఇంకా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, బుమ్రా ప్రస్తుత క్రికెట్ లో అద్భుతమైన వాళ్లు. బెస్ట్ మైండ్ సెట్ ఉన్నవాళ్లు. భారత భవిష్యత్ క్రికెట్ ఏంటనేది వాళ్లే నిర్ణయం తీసుకోవాలి. నాకు తెలిసి వారు కచ్చితంగా ఈ విషయమై బీసీసీఐతో, జైషాతో చర్చించే ఉంటారు. భారత జట్టు ముందుకు సాగడానికి ఉత్తమమైన మార్గం ఏమిటో ఇప్పటికే వారు పరిగణనలోకి తీసుకుంటారని నేను కచ్చితంగా అనుకుంటున్నాను." అని అన్నాడు.

సిడ్నీ టెస్ట్‌లో రోహిత్ శర్మ తుది జట్టు నుంచి స్వతహాగా తప్పుకోవడంపై కూడా యువరాజ్ సింగ్ మాట్లాడాడు. "ఇది చాలా పెద్ద విషయం. గతంలో ఏ కెప్టెన్ ను కూడా ఇలా చూడలేదు. అది రోహిత్ శర్మ



గొప్పతనం. ఓడినా, గెలిచినా అతడు ఎప్పటికీ గొప్ప సారథి. అతడి కెప్టెన్సీలో వన్డే వరల్డ్ కప్ ఫైనల్ ఆడాం. టీ20 వరల్డ్ కప్ గెలిచాం. మేం చాలా సాధించాం. అయితే ఆస్ట్రేలియాపై ఓటమి కన్నా న్యూజిలాండ్‌పై పరాజయం మమ్మల్ని బాగా బాధించింది. ఎందుకంటే సొంత గడ్డపై 0-3 తేడాతో ఓడిపోయాం. దాన్ని జీర్ణించుకోలేను. రెండు సార్లు విజయం సాధించిన తర్వాత ఆస్ట్రేలియాపై ఓడటం ఓకే. ఎందుకంటే చాలా ఏళ్లుగా ఆసీస్ గొప్పగా ఆడుతోంది." అని పేర్కొన్నాడు.

ఈ సిరీస్ లో రోహిత్ శర్మ 3 టెస్ట్ మ్యాచులు ఆడి 31 పరుగులు చేశాడు. ఆఖరి టెస్ట్ నుంచి తనంత తానే వైదొలిగాడు. ఈ నేపథ్యంలో 'డ్రెస్సింగ్ రూమ్ లో ఎలాంటి మార్పులు చూడాలని మీరు అనుకుంటున్నారు' అని ప్రశ్నించగా... "మొదటగా నేను ఈ విషయం గురించి మాట్లాడే స్థాయిలో లేను. నేను ఆటలో స్టూడెంట్ మాత్రమే. ఇప్పటికీ విద్యార్థినే.

నా కన్నా గంభీర్, రోహిత్, విరాట్ ఎక్కువ కాలం క్రికెట్ ఆడారు. ఇంకా ఆడుతున్నారు. నేను కేవలం నా అభిప్రాయాన్ని మాత్రమే వ్యక్తం చేయగలను. అది కూడా వారు సరిగ్గా ప్రదర్శన చేయనప్పుడు. వాళ్లను విమర్శించడం చాలా సులభం. కానీ వాళ్లకు సపోర్ట్ గా నిలవడం చాలా కష్టం. వాళ్లను విమర్శించే పని మీడియా వాళ్లది. నా పని నా ఫ్రెండ్స్‌ను, బ్రదర్స్‌ను సపోర్ట్ చేయడం. నాకు వాళ్లు కుటుంబంతో సమానం." అని చెప్పుకొచ్చాడు.




# ఆటోఫజీ.. ఏ పూరీ స్టోరీ!



చన్నీటి స్నానం, వ్యాయామం, ఉపవాసం.. వెరసి ఆరోగ్యం. ఇది ఎవరైనా చెప్పేదే. కాని దర్శకుడు పూరి జగన్నాథ్ అలా ఎందుకు చెబుతాడు. అలా చెబితే పూరి ఎందకవుతాడు. అందుకే –తాజాగా 'ఆటోఫజీ' అర్థం వివరిస్తూ.. వెనుకవున్న కథను చెప్తున్నాడు.

"ఆటోఫజీ" గ్రీకు పదం. ఆటో అంటే సెల్ఫ్.. ఫజీ అంటే తినడం. దీన్నే సెల్ఫ్ ఈటింగ్ అంటారు. ఇది శరీరంలో జరిగే సహజ ప్రక్రియ. సెల్యులర్ మెకానిజం మన శరీరాన్ని కాపాడుతూ ఎక్కువ రోజులు బతికేలా చేస్తుంది. మన శరీరంలో ఉన్న పనికిరాని, దెబ్బతిన్న కణాలను మన శరీరమే తింటుంది. అవసరంలేని కణాలను, సరిగా పనిచేయని కణాలను కూడా తినేస్తుంది. ఆటోఫజీ అనేది శరీరంలో జరిగే రీసైక్లింగ్ ప్రక్రియ. మన ఆరోగ్యానికి హానికలిగించే ఏ పదార్థమున్నా, దాన్ని కూడా బయటకు పంపుతుంది. అలాగే, దెబ్బతిన్న ప్రోటీన్లను తీసేస్తుంది. ఈ ఆటోఫజీ వల్ల మన మెటబాలిజం పెరిగి, మరింత శక్తి చేకూరుతుంది. వృద్ధాప్య ఛాయలు కనపడకుండా చేస్తుంది. ముఖ్యంగా క్యాన్సర్లాంటి రోగాలు రాకుండా చేస్తుంది"

"ఈ ఆటోఫజీ అనేది ఎప్పుడు జరుగుతుందంటే, మనం ఉపవాసం ఉన్నప్పుడు.. వ్యాయామం చేసినప్పుడు.. శరీరం పునరుత్తేజం అవుతుంది. హీట్ అండ్ కోల్డ్ థెరపీలోనూ బాగా పనిచేస్తుంది. దీనివల్ల మన జీవనకాలం పెరుగుతుంది. మన ఆరోగ్యమూ మెరుగుపడుతుంది. అందుకే పెద్దలు ఉపవాసం అలవాటు చేశారు. మీరు కూడా ఏదోక దేవుడి పేరు చెప్పి, అప్పుడప్పుడు ఉపవాసాలు చేస్తే మంచిది. మీ వ్యాధి నిరోధకశక్తి, మెదడు పనితీరు పెరుగుతుంది. రోజూ వ్యాయామం, ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ మంచిది. మన టిష్యూలు రిపేర్ అయి, శరీరంలో హీలింగ్ ప్రక్రియ వేగమవుతుంది. జపాన్‌కు చెందిన యష్నోరి అనే బయాలజిస్ట్ ఈ ఆటోఫజీ గురించి మొదట కనుక్కొన్నాడు. అతడికి నోబెల్ ప్రైజ్ కూడా ఇచ్చారు. ఉపవాసాలు, వ్యాయామాలు, చన్నీటి స్నానాలవల్ల ఆటో ఫజీ యాక్టివేటై, ఆరోగ్యంగా ఉంటారు. దీని గురించి ఇంకా తెలుసుకోవాలంటే, వైద్యుడిని అడగండి" అంటున్నాడు తన మ్యూజింగ్స్‌లో పూరి జగన్నాథ్.

# అసంబద్ధ ప్రశ్నలొద్దు



అసంబద్ధమైన ప్రశ్నలు అడగవద్దని రిపోర్టర్‌పై రజనీకాంత్ అసహనం వ్యక్తంచేశారు. తన అప్ కమింగ్ సినిమా 'కూలీ' షూటింగ్ కోసం థాయిలాండ్ వెళ్తున్న ఆయన ఎయిర్‌పోర్టులో మీడియాతో మాట్లాడారు. కూలీ చిత్రం అప్‌డేట్స్‌ను మీడియాతో పంచుకున్నారు. అదే సమయంలో ఓ విలేకరి సమాజంలో మహిళల భద్రత గురించి ప్రశ్నించగా.. అసంబద్ధమైన ప్రశ్నలు వేయొద్దన్నారు. రాజకీయాలకు సంబంధించిన ప్రశ్నలు తనను అడగవద్దని ఘాటుగా చెప్పారు. ఇటీవల చెన్నైలోని అన్నా యూనివర్సిటీలో 19 ఏళ్ల విద్యార్థినిపై లైంగిక వేధింపుల ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో విలేకరి మహిళల భద్రతపై ప్రశ్నించగా.. రజనీకాంత్ తనని రాజకీయ ప్రశ్నలు అడగవద్దని అసహనం వ్యక్తంచేశారు. ఇక తన 'కూలీ' చిత్రం షూటింగ్ 70 శాతం పూర్తయిందన్నారు. జనవరి 13 నుంచి 28 వరకు మరో షెడ్యూల్ జరగనుందన్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు పంచుకుంటామని చెప్పారు. రజనీకాంత్ 171వ చిత్రంగా 'కూలీ' రూపుదిద్దుకుంటోంది.'లియో'తర్వాత లోకేశ్ కనగరాజ్ తెరకెక్కిస్తోన్న చిత్రమిది. బంగారం స్మగ్లింగ్ నేపథ్యంతో సాగే యాక్షన్ థ్రిల్లర్‌గా ఇది సిద్ధమవుతోంది. నాగార్జున, ఉపేంద్ర, సౌబిన్ షాహిర్, శ్రుతి హాసన్,సత్యరాజ్ ఈ ప్రాజెక్టులో భాగమయ్యారు. కూలీ నెంబర్ 1421గా రజనీ కాంత్ దేవా రోల్ ప్లే చేస్తుండగా..సైమన్‌గా నాగార్జున కనిపించనున్నారు.ఇటీవల ఈచిత్రంలో'చికిటు వైబ్...'పేరుతో పాట బీటిని విడుదల చేయగా ఆదరణ లభించింది. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మిస్తున్న చిత్రానికి అనిరుధ్ స్వరాలు సమకూరుస్తున్నారు.

# 'గేమ్ ఛేంజర్'లో అకీరా.. అలా!

పవన్‌కళ్యాణ్, రేణు దేశాయ్‌ల తనయుడు అకీరా నందన్ పేరు మరోసారి వెండితెరపై మెరవనుందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ 'గేమ్ ఛేంజర్'. సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ క్రమంలో బాలకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న 'అన్‌స్టాపబుల్ సీజన్–4'కు రామ్‌చరణ్



విచ్చేసి సందడి చేశారు. ఈ సందర్భంగా పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. అకీరా గురించి చర్చ జరగ్గా, 'గేమ్ ఛేంజర్' కోసం అతడు పనిచేసినట్లు తెలిపారు. అయితే, తెరపై కనిపిస్తారా? తెర వెనక పనిచేశారా? అన్నది తెలియాల్సి ఉంది. అకీరాకు సంగీతమంటే ఇష్టమన్న సంగతి తెలిసిందే. ఈ మూవీ కోసం సంగీత దర్శకుడు తమన్ టీంలో పనిచేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే వివిధ వేదికలపై అకీరా తన ప్రతిభను ప్రదర్శించారు. మరి 'గేమ్‌ఛేంజర్'లో అకీరా పాత్ర ఏంటనేది తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

ఈ సందర్భంగా ఉత్తమ నటిగా సమంత.. అలియా భట్.. కియారా అద్వానీలలో ఎవరిని ఎంచుకుంటావు? అని రామ్‌చరణ్‌ను బాలకృష్ణ అడగ్గా, సమంత పేరు చెప్పారు. ఇద్దరూ కలిసి 'రంగస్థలం' కోసం పనిచేసిన సంగతి తెలిసిందే. రామ్‌చరణ్ ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎపిసోడ్ జనవరి 8నుంచి ఆహాలో స్ట్రీమింగ్ కానుంది. ఎపిసోడ్ కోసం మెగా అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక 'గేమ్ ఛేంజర్' విషయానికొస్తే భారీ బడ్జెట్‌తో దిల్‌రాజు నిర్మిస్తున్నారు. శంకర్ మార్కు టేకింగ్, రామ్‌చరణ్ ద్విపాత్రాభినయం సినిమాపై అంచనాలను పెంచాయి. ఇప్పటివరకూ విడుదల చేసిన పాటలు, ప్రచార చిత్రాలు చూస్తే సినిమాను గ్రాండ్‌గా తీర్చిదిద్దినట్లు అర్థమవుతోంది. సూర్య ప్రతినాయకుడిగా నటించిన చిత్రంలో శ్రీకాంత్, అంజలి, సునీల్, జయరామ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.

# చంద్రముఖికి.. అడ్డుచెప్పలేదు!

కథానాయిక నయనతారకు తాము ఎలాంటి నోటీసులు పంపలేదని 'చంద్రముఖి' సినిమా నిర్మాతలు స్పష్టంచేశారు. తాము రూ.5 కోట్లు డిమాండ్ చేస్తున్నట్లు వస్తోన్న వార్తల్లో నిజం లేదన్నారు. అగ్ర కథానాయిక నయనతార జీవితంపై 'నయనతార. బియాండ్ ది ఫెయిరీ టేల్ అనే డాక్యుమెంటరీ విడుదలైన విషయం తెలిసిందే. నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఇది అందుబాటులోకి వచ్చింది. ఇది రిలీజైన దగ్గరి నుంచి నిత్యం వార్తల్లో నిలుస్తోంది. ఇందులో 'చంద్రముఖి' లోని కొన్ని సన్నివేశాలు ఉపయోగించడంపై నిర్మాతలు అభ్యంతరం వ్యక్తంచేసినట్లు వార్తలు వస్తున్నాయి. తాజాగా వీటిపై సినిమా నిర్మాతలు స్పందించారు.

నయనతార తన డాక్యుమెంటరీ కోసం ముందే నో అబ్జక్షన్ సర్టిఫికెట్ తీసుకున్నట్లు తెలిపారు. ఎక్స్ వేదికగా ఆ సర్టిఫికెట్‌ను షేర్ చేశారు. "నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్ తెరకెక్కించే ముందే 'రౌడీ పిక్చర్స్' సంస్థ మా వద్ద నో అబ్జక్షన్ సర్టిఫికెట్ తీసుకుంది. డాక్యుమెంటరీలో 'చంద్రముఖి' లోని సన్నివేశాలను ఉపయోగించడంపై మేము ఎలాంటి నోటీసులు పంపలేదు. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు' అని 'చంద్రముఖి' నిర్మాణసంస్థ శివాజీ ప్రొడక్షన్స్ పేర్కొంది. అలాగే రూ.5 కోట్లు డిమాండ్ చేస్తున్నట్లు వస్తోన్న వార్తలను ఆ సంస్థ తోసిపుచ్చింది.ఇక 'నయనతార బియాండ్ దిఫెయిరీ టేల్'లో తన పర్మిషన్ తీసుకోకుండా 'నానుమ్ రౌడీ దాన్'ఫుటేజీను ఉపయోగించారని ఆరోపిస్తూ చిత్ర నిర్మాత, నటుడు



ధనుష్ నయనతారకు లీగల్ నోటీసులు పంపించిన విషయం తెలిసిందే. మూడు సెకన్ల క్లిప్‌నకు రూ.10 కోట్లు ధనుష్ డిమాండ్ చేశారు. జనవరి 8లోపు సమాధానం ఇవ్వాలని నయన్ దంపతులతో పాటు నెట్‌ఫ్లిక్స్ బృందాన్ని కోర్టు ఆదేశించింది.

## గూఢచారి -2
# బోర్డులో గబ్బి!

మన టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోస్‌లో తన సినిమాలతో ప్రామిసింగ్ ఎంటర్టైన్మెంట్ అందిస్తున్న హీరో అడివి శేష్ ఒకరు. మరి శేష్ హీరోగా ఇపుడు గ్యాప్ తీసుకొని వస్తున్న రెండు సినిమాలు ప్రస్తుతం తెరకెక్కిస్తుండగా.. ఆ చిత్రాల్లో తన అవైటెడ్ సీక్వెల్ చిత్రం "గూఢచారి 2" కూడా ఒకటి. పార్ట్ 1 సాలిడ్ హిట్ కాగా తెలుగు ఆడియెన్స్ పార్ట్ 2 కోసం ఎదురు చూస్తుండగా ఇపుడు ఈ సినిమాపై మేకర్స్ ఇంట్రెస్టింగ్ అప్డేట్‌ని అందించారు.



ఇక ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ వామికా గబ్బి యాడ్ అయ్యినట్టుగా తనపై ఓ ఇంట్రెస్టింగ్ పోస్టర్‌ని రిలీజ్ చేసి వదిలారు. మరి రీసెంట్‌గానే బేబీ జాన్ సినిమాలో ఈమె ఫైన్ అయ్యిన సంగతి తెలిసిందే. ఇపుడు ఈ సినిమాలో ఐ మిషన్ కోసం చేరిందని చెప్పాలి. ఇక ఈ సీక్వెల్ తాలూకా గ్లింప్స్‌ని జనవరి ఎండింగ్‌లోనే ఇస్తున్నట్టుగా కూడా మేకర్స్ కన్ఫర్మ్ చేశారు.